

ANDHRA PATRIKA

Regd. H/VJ NO. 49

+ + +

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ సోమవారం 28-12-87 సంపుటం : 74 సంచిక : 267 పుటలు : 8 వెల : 90 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
అత్యంత ఆకర్షణీయ రచయిత
మల్లాది వెంకట కృష్ణమూర్తి
అత్యాధునిక నవలతో
వినాయకరావు పెళ్ళి
అనే శీర్షికతో ప్రారంభం !

32965

శ్యామలానగర్‌లో పెద్ద దోపిడీ

గుంటూరు, డిసెంబరు 27 గుంటూరులో ఇటీవల కాలంలో ఎన్నడూ జరుగనివిధంగా శ్యామలానగర్ ఏరియాలో అదిబాలిక తెల్లవారి తొమ్మిదిన వదిమంది దుండగులు ఒక ఇంటిని లూటీ చేసి సుమారు రెండులక్షల అస్తిని దోచుకొని పోయిన సంఘటననగరంలో సంచలనం కలిగించింది

కుటుంబయజమాని, వారికుమారులు గాయపడ్డారు

కాగా ఇంట్లో దోపిడీ జరుగుతున్నది బాలోయ్ అని మూడుసార్లు ఫోన్ చేసినమా కంట్రోలురూమ్ పోలీసులు కడంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై అక్కడివారు పోలీసు ఉన్నతాధికారులకు, హోమ్‌మంత్రికి విన్నవించారు

వారితులు కథనంప్రకారం ఐ ఎల్ టి డి కంపెనీలో పేనేజరు ఎం వి రామారావు భవనంలోకి తెల్లవారుజామున 1.30కి నిక్కర్లు బనియన్లు ధరించిన వదిమంది దుండగులు వచ్చారు

తలుపుకొట్టి తలుపు ఎగంకొడుతున్న శబ్దం విని యజమాని ఒయటికి రావడంతో కర్రలు తుపాకీ, కొడవళ్ళు, కత్తులు ధరించిన దుండగులు మర్యాదగా తలుపులు తీయండి అరిచారా అందర్నీ కాల్చివేస్తాం అని భయంకరంగా అరచారు.

తర్వాత దుండగులు ఇంటివెనుక తలుపులు వగులకొట్టి ఇంట్లోకి ప్రవేశించారు

అడ్డువచ్చిన యజమాని రామారావు తలపై బలంగా మోదారు. అతని కుమారులు ఇద్దర్నీ గాయపరచి ముగ్గుర్నీ సోఫాలో కూర్చోబెట్టారు.

మరో వ్యక్తి టైలిఫోన్ తీగకట్ చేశారు.

యజమాని భార్య సీతాదేవి మెడలోని బంగారం గొలుసు, నగలు, 4 తులల గొలుసు, దుద్దులు అన్నీ దోపిడీచేసిఆమె చేత బీరువా తలుపులు తీయించారు.

బీరువాలోని బంగారు నగలు,వాలీలు నగలు కొంతడబ్బు ఆమెకుహాత్తె కాపర మెడలోని బంగారు గొలుసు దోపిడీ చేశారు.

మొత్తం 50నవర్ల బంగారం దోపిడీ చేశారు.

ఈ సందర్భంలో ఇంటి సమీపంలో వున్న నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్. మూర్తి ఐదుగంటలప్పుడు తన ఇంట్లోని ఫోనుద్వారా పోలీసుకంట్రోలు రూమ్‌కి ఫోనుచేశారు.

వారి కుటుంబసభ్యులు దొంగలు అని కేకలు వేస్తున్నారు. అయితే ఎవరూ బైటికి రాలేదు.

మూడుసార్లు కంట్రోలు రూమ్‌కు ఫోను చేయగా కంట్రోల్ రూమ్ పోలీసులు ప్రతి ఫోను సీరియస్‌గా తీసుకొని వెళ్లాలంటే మేం ఉద్యోగాలు చేయలేము. ఇపుడు రాలేం అని నిర్లక్ష్యంగా చెప్పారు.

డి.ఐ.జి నాకు తెలుసు కావాలంటే మా ఇంటికి ఫోను చేయండి త్వరగా రండి అని అభ్యర్థించినప్పటికీ పోలీసులు లెక్కచేయలేదు.

తర్వాత పట్టాభిపురం పోలీసులకు విర్యాదు చేయగా పట్టాభిపురం పోలీసు ఎస.ఐ. ఇమ్మానియేల్, లా అండ్ ఆర్డర్ ఎస్.ఐ.ఇద్దరూ 2-5 గంటలకువచ్చారు.

ఆ ఇద్దరు పోలీసు ఆదికాడ్లసెంటర్ వున్న కైత్రం పోలీసుస్టేషన్‌కు ఫోను చేసిననూ ఫోను ఎత్తిన నాధుడులేడు.

ఇంతలో పోలీసులు హడావిడి గమనించి దుండగులు పరారైనారు.

మొత్తం 20నిముషాల్లో దోపిడీ జరిగింది.

తెలుగుసినిమాలో లాగా పోలీసు వ్యాన్‌లు తర్వాత వచ్చాయి.

ఎస్.పి అర్వింధర్‌సింగ్ అడిషనల్. ఎస్.పి. అనురాగ్‌శర్మ, పి.ఐ. రహ్మాన్, ఆప్రాంతాన్ని నేడు తెల్లవారుజామున పరిశీలించారు.

పోలీసు జాగిలాలు చేరుకుంటున్నాయి.

ఆవార్డు కౌన్సిలర్ పి. కృష్ణారెడ్డి, ఎం.ఎల్.ఎ. చదలవాడ ఆయారాంబాబు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు బిద్రోలు హనుమయ్య ఆప్రాంతాన్ని పరిశీలించారు.

పోలీసులు విఫలమైనారని ఎం. కృష్ణారెడ్డి ఎస్.పి.కి వినతిపత్రం సమర్పించారు. (పి)

ఆర్. టి. సి. బస్ దోపిడీ

అన్నవరం, డిశంబరు 27 రాజమండ్రి నుండి శనివారం రాత్రి బయలుదేరిన రాష్ట్రరోడ్ రవాణాసంస్థ ఎక్స్‌ప్రెస్ బస్ శ్రీకాకుళం వెళ్తూ వందుర్తి జంక్షన్ వద్ద దోపిడికి గురైంది

రాత్రి ఎదిగారలు సమయంలో ఆదే బస్‌లో ప్రయాణిస్తున్న నలుగురువ్యక్తులు తుపాకులు, మారణాయుధాలు చూపించి డ్రైవరుకు బస్ ఆపుచేయమన్నారు

బస్‌లోని ప్రయాణీకుల్ని భయపెట్టి వారివద్దనుండి వెండిన నలుగురు శ్రీం మండి 30 తులాల బంగారము, మరొక లోనే ఈడొంగలుకూడా వారివద్దనున్న బంగారం, పగడు తీసుకొన్నారని మిగిలిన ఎవ్వరికీ చెప్పలేదని చెప్పారు.

మొత్తం బస్‌లో రెండు లక్షల రూపాయల సొమ్ము దోపిడీ చేశారు.

ఈ దొంగలు పంకీపోపి, ఎర్రకోటు, నల్లకోటు ధరించి వున్నారని అంతా 30-40 సంవత్సరాల లోపు యువకులని ప్రయాణీకులు చెప్పారు.

మొదట ఈదైశ్యకుటుంబం రాజమండ్రిలో ఒక లాడ్జిలో దిగారని, ఆలాడ్జి శ్రీ పుల్లేశ్వరరావు ఈవిషయం అన్నవరం పోలీసులకు తెలియజేయగా రాజమండ్రినుండి ప్రత్యేక పోలీసు బృందాలు రప్పించి వింధితులకోసం గాలిస్తున్నారు.

అన్నవరంలో ఎ.ఎస్.పి., డి.ఎస్.పి. సి. బ.లుమకాంపేసి కేసు విచిత్రపడ చేసుకొని పర్యాప్తు చేస్తున్నారు.

ఇంతవరకూ ఎవరిని పట్టుకోలేదు.

దొంగలు మాకు ఉద్యోగాలు కల్పించండి అంటూ నినాదాలుచేశారు. (నవా)

కాంగ్రెస్ దుష్ప్రచారం : ఉపేంద్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 27: కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు తనపైచేసిన ఆరోపణలను తెలుగు దేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు

శ్రీ పి. ఉపేంద్ర తీవ్రంగా ఖండిస్తూ ఇదంతా తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారంలో భాగమన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు, ఆయన అల్లుడు చంద్రబాబుకు సాధారాంట్రాక్టర్ లంచం ఇచ్చారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు శ్రీ జలగం వెంగళరావుకు శ్రీ దాగారెడ్డికు చెప్పినట్లు శ్రీ వెంగళరావు తిరుపతిలో చెప్పడాన్ని శ్రీ ఉపేంద్ర ఖండిస్తూ ఇది శుద్ధ అబద్ధం అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రతిరోజూ ఇచ్చే ఆదేశాల మేరకే పార్లమెంటులో తాను కేంద్ర ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించవలసి వస్తుందనితాను చెప్పినట్లు శ్రీ వెంగళరావు చేసిన ప్రకటనను ఆయన ఖండించాడు.

శ్రీ ఎన్.టి.ఆర్. పట్ల శ్రీ ఉపేంద్ర విధేయత అనుమానాస్పదమని శ్రీ రావు చేసిన ప్రకటనను శ్రీ ఉపేంద్ర ఖండిస్తూ పార్టీనాయకులపట్ల మాపవలసిన వినయ విధేయతల గూర్చి తాను శ్రీ వెంగళరావు వద్ద పాఠాలు నేర్చుకోవలసిన అవసరం లేదని అన్నారు.

పూర్వప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పదవిలోవున్నప్పుడు శ్రీ వెంగళరావు ఎలాంటి విధేయత చూపారో అందరికి తెలుసునని శ్రీ ఉపేంద్ర ఆదివారం ఇక్కడ పత్రికల వారితో అన్నారు.

కేంద్రమంత్రి పదవి రానప్పుడు శ్రీ వెంగళరావు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి పార్లమెంటు సెంట్రల్‌హాలులో ఎంతచుంకనిగా వ్యాఖ్యానించేవారో అందరికి తెలుసునని ఆయన ఇటువంటి ప్రవర్తనాన్ని మానుకోకపోతే అసలు ప్రధానిని గూర్చి చేసిన వ్యాఖ్యలు అసలు పెదతాయని శ్రీ ఉపేంద్ర అన్నారు.

తన మంత్రిపదవికి త్వరలో ముప్పు రాబోతుందని భయపడి శ్రీ వెంగళరావు తమ పార్టీ నాయకులను సంతోష పెట్టడానికి ఇలాంటి తప్పుడు విధానాలను అవలంబిస్తున్నారని ఆయన విమర్శించాడు.

శ్రీ వెంగళరావు నోరు విప్పితే కాంగ్రెస్‌కు వచ్చే ఓట్లు తగ్గిపోతాయని ఆ పార్టీ అధిష్టాన వర్గం భయపడి ఆయన నోటికి తాళం వేసిందని ఆయనచెప్పారు.

ముఖ్యమైనశాఖను నిర్వహిస్తూ కేంద్ర మంత్రిగా శ్రీవెంగళరావుఏపిక్కడపనిప్రదుపైనా రాష్ట్రానికి తెప్పించారా? లేదా తన రాష్ట్రం నుండి తరలిపోయే పరిశ్రమలను నిరోధించగలిగారా? అని శ్రీ ఉపేంద్ర ప్రశ్నించారు.

కాంగ్రెస్ సవాళ్లకు తెలుగుదేశం సిద్ధం

తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ ఎన్. టి. ఆర్.కు పార్టీ సభ్యులంతా ఐక్యంగా అండగా వున్నారని శ్రీ ఉపేంద్ర చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చే సవాళ్లను, దుష్ప్రచారం ఎదుర్కోవడానికి తెలుగుదేశం సిద్ధంగా వున్నదన్నారు.

ప్రధాని సలహాదారు శ్రీమతి సోనియా గాంధీ హైదరాబాద్ విమానాశ్రయంలో తనతో ఏమి అన్నారో ఆపై వివరణ ఇవ్వగలదన్న ఆశాభావాన్ని శ్రీ ఉపేంద్ర వ్యక్తం చేశారు. అమెను వివాదాలలోకి లాగాలన్న తలంపు తనకు ఎంతమాత్రం లేదన్నారు.

మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి ఏపార్టీలో వుంటే అక్కడ వారిని భ్రష్టుపట్టిస్తూ చేస్తూ వుంటారని శ్రీ ఉపేంద్ర అంటూ శ్రీ రెడ్డికి ఇటీవం మతి భ్రమించిందని ఆయనకు చికిత్స అవసరమని అన్నారు.

గతంలో రాష్ట్రపతిభవన్‌కు కానుకలేకుండా వెళ్లి వ్యాఖ్యానించి గవర్నరును దుర్భాషలాడిన శ్రీ శ్రీనివాసులురెడ్డి రోజు ఆదే రాష్ట్రపతిభవన్‌కు వెళ్ళి, ముఖ్యమంత్రిపై ఆరోపణలతో గవర్నరును సహాయపడ్డ సమర్పిస్తున్నారని ఆయన విమర్శించాడు.

శ్రీ రెడ్డి నమ్మదగ్గ వ్యక్తి కాదని కాంగ్రెస్ అధిష్టాన వర్గ సభ్యులు ఒకరు తనతో అన్నారని శ్రీ ఉపేంద్ర చెప్పారు.

భారత అటార్నీ జనరల్‌కు తెలుగుదేశం పార్టీ వారి నుండి బెదిరింపులు వచ్చాయని ఆధారాలు చూపకుండా శ్రీ శ్రీనివాసులురెడ్డి చేసిన ఆరోపణను పట్టైనా రాజకీయంగా ఎంత దిగజారిపోయారో అర్థమవుతుందనిఅన్నారు.

రాష్ట్రప్రభుత్వంపైన ముఖ్యమంత్రిపైన హైకోర్టులోచేసిన కేసుపై అటార్నీ జనరల్ వారాంతరబడి హైదరాబాద్‌లో వుండి పిటిషనర్ కోరికలకు మించి వ్యాఖ్యలు చేయడంవల్ల శ్రీ ఉపేంద్ర అభ్యంతరం చెప్పారు.

కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రిపై వచ్చేకేసులోగూడ అటార్నీ జనరల్ ఇంతశ్రద్ధాశక్తులు చూపుతారా అనిఆయన అడిగారు.

లక్షద్వీప్‌లో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి పర్యటన సందర్భంగా భద్రత తదితర ఏర్పాట్లకు జరిగిన భారీఎత్తు వ్యయం వట్ల ఆయన ఆక్షేపణ తెలిపారు.

ప్రధానమంత్రికి. ఆయన కుటుంబ సభ్యులకు "క్లీన్ సర్టిఫికేట్" ఇచ్చేందుకు తనకు లంచం ఇవ్వజూపారని శ్రీ హెర్షుమన్ చేసినఆరోపణపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని శ్రీ ఉపేంద్ర డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో ఔచిత్యంగం శ్రీ సిద్ధికి పర్యంతై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 27 : ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావుపై ఆవినీతి ఆరోపణ గురించి తెలుగుదేశం పార్టీ అనేవాడు అని శ్రీ వెంగళరావు తెలిపాడు. ఉపేంద్ర రెండునాలికల మనిషని ఎన్. టి. ఆర్. పదుగున ఇవన్నీ విషయాలు చెబుతూ, కేంద్రమంత్రుల దగ్గర పనులు చేయించుకొంటూరని అన్నారు. అతని గురించి శ్రీఉపేంద్ర దేశమంతటా చెబుతున్న సంగతి శ్రీ ఎన్టీఆర్‌కు తెలుసునని, ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

సోనియాపై ప్రచారం సంగతి ఏమిటి ?

తాను చెబుతున్నది దుష్ప్రచారం కిందకు వస్తే, శ్రీమతి సోనియాగాంధీపై శ్రీ ఉపేంద్ర చేస్తున్న ప్రచారం సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించాడు. నిజంగా శ్రీమతి సోనియా ఆ విధంగా అనివుంటే

మరెవరు చెప్పారు ? జలగం

పార్లమెంటరీపార్టీనాయకుడు శ్రీ ఉపేంద్ర చెప్పకపోతే,రమంచరికి మరెవరు చెప్పారని, వి.సి.సి అధ్యక్షుడు. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

పారా కాంట్రాక్టర్ పురుషోత్తం నుంచి రెండున్నరకోట్ల రూపాయలు లంచం తీసుకున్నట్లు తాను శ్రీ వెంగళరావులో చెప్పలేదని, అదంతా రాష్ట్రదుష్ప్రచారమని శ్రీ ఉపేంద్ర చెప్పడంపై అయన వ్యాఖ్యానిస్తూ నా ఎదుటగా మాట్లాడమని చెప్పండి, అని శ్రీ వెంగళరావు చెప్పారు.

అదొక్కటే కాదు శ్రీ ఉపేంద్ర ఇంకా చాలాచెప్పారు. మేము కనపడి నప్పుడల్లా మాపై అల్లుళ్లు చంపుతున్నారు. పార్లమెంటులో గొడవచేయండి కేవలం రెండు గజాల దూరంలో వున్న ప్రధానికి అయన ఎందుకు విర్యాదుచేయలేదని శ్రీ వెంగళరావు అన్నాడు.

ఆ విధంగా చేయకుండా అంతా వెళ్ళిపోయారు. పత్రికావిలేఖరులను పిలిచి చెప్పడంలో అంతరార్థం ఏమిటనియన అన్నారు. పార్లమెంటులో ప్రధాని ఎదుగా నిలబడే ప్రతిపక్షనాయకుడు,సంఘటన జరిగినప్పుడు అక్కడే వున్నరాజీవ్‌గాంధీకి చెప్పి తేల్చుకోకుండాతనవిదంగా చేస్తే అయనమీ ప్రతిపక్ష నాయకుడని విమర్శించాడు.

పురుషోత్తం వద్ద డబ్బు తీసుకున్నట్లు శ్రీ ఉపేంద్ర చెప్పిన సంగతిని శ్రీవెంగళరావు ఇప్పుడే ఎందుకు ప్రస్తావిస్తున్నా

(మిగతా 4 వ కాలంలో)

గిరిప్రసాద్‌పై విరుచుకుపడ్డ ఎన్.టి.ఆర్.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 27 : అవినీతి ఆరోపణం కారణంగా పదవికి రాజీనామా చేయాలని కోరినందుకు రాష్ట్ర సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ గిరిప్రసాద్‌పై ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు విరుచుకుపడ్డారు.

ఆదివారంనాడు తన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ, తమను రాజీనామా చేయాలని అడగడానికి గిరిప్రసాద్ ఎవరని ఆయన ప్రశ్నించాడు. ఆయన తెలుగుదేశం పార్టీ సభ్యుడా, దిగి పొమ్మని చెప్పడానికి ఆయనకు ఏమి హక్కున్నది అని ముఖ్యమంత్రి అన్నారు.

రాజకీయ దురుద్దేశ్యంతో తమపార్టీలో చీలికలు తేవాలని ఆయన ఈ విధంగా మాట్లాడుతున్నారని, అయితే తమ పార్టీ వారు విశ్వసనీయులని, పూర్తిఐకమత్య, అవగాహనతో, వేదాలు లేకుండా వున్నారని వివరించారు. ఉంటానేది, పోవాలనేది పూర్తిగా పార్టీ విశ్వాసానికి సంబంధించినది, ఒకరెవరో చెబితే చేసేదికాదని ఆయన అన్నారు. తమ దీపితకాంలో పార్టీ ఎన్నడూ విచ్ఛిన్నంకాదని, తమ తమ్ములపై తమకు విశ్వాసం వుందని ఆయన చెప్పారు.

"వెంగళరావు అప్పుడే ఎందుకు చెప్పలేదు ?"

మద్రాసుకు వెళ్లిన సాధారాంట్రాక్టరు నుంచి రెండున్నర కోట్లరూపాయల లంచం తీసుకున్నట్లు తెలుగుదేశం పార్లమెంటరీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర తమతో చెప్పారనిశ్రీవెంగళరావు తెలిపిన విషయం గుర్తించి ప్రస్తావించగా, అదుపు ఇప్పుడెందుకు ఆ విషయం చెబుతున్నారని ప్రశ్నించాడు. శ్రీ ఉపేంద్ర ఆ విషయం చెప్పినవెంటనే ఆ విధంగా చెప్పడం తప్పని శ్రీ వెంగళరావు అయనతో అన్నట్లుగా తెలిపారు. అయితే మీరే ఆపనిచేయండి అని అన్నట్లుగా ఆయన చెప్పారు.

తమకు అనువైన సమయాన్ని ఎన్నుకొని ఆయన ఈ విధంగా చెప్పడం దౌర్జన్యకాదనిఅంటూ తెలుగుదేశంపార్టీకి వ్యతిరేకంగా ఒక పథకం ప్రకారం ప్రచారం జరుగుతున్నందుకు తమకు విచారంగా వుందని చెప్పారు.

శ్రీ తంగిరాలబాబునాయుడు పార్టీప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేయమని చెబుతున్నారని అన్నప్పుడు అయనకు సంబంధించిన విషయంపై తమకు ఆసక్తిలేదని అయితే ఎవరుపుంటారు. వర్గు అనే విషయం నిర్ణయించేది పార్టీ సర్వసభ్య సమావేశం మాత్రమేనని చెప్పారు.

పరాశరన్‌కు రక్షణ

ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా హైకోర్టులోజరుగుతున్నకేసుసమాచారంలో వాదిస్తున్న అటార్నీ జనరల్ శ్రీ పరాశరన్‌ను హత్యచేస్తామని బెదిరించినట్లు వచ్చిన ఆరోపణ గురించి అడిగగా వ్యాఖ్యానించడానికి అయన నిరాకరించాడు.

అయితే "ఆ మేరకు ప్రభుత్వానికి విర్యాదు ఏమైనాఅందిందా" అని ప్రశ్నించగా అటువంటివిర్యాదు ఏదీ అందలేదని విలేఖరుల సమావేశంలో పాల్గొన్న డి.జి.పి. శ్రీ రాంమోహనరావు తెలిపారు.

పోలీసుశాఖ నిబంధనం ప్రకారం శ్రీ పరాశరన్‌కు ప్రభుత్వపరంగా రక్షణ కల్పిస్తామని అయన చెప్పారు.

చెప్పేది వింటాను

"ఆయా సమస్యం విషయంలో మీరెవరు సూచనలు చేసినా వినను" అనే ఒక విమర్శవుంది అని అనగా "ఎందుకు వినను: పార్టీవారు చెబితే వింటాను" అని అయన అన్నాడు.

మీ మిత్రపక్షమైన సి.పి.ఎం వారు కూడా కొన్ని పాలసీల విషయంగా మీపై ఇటువంటి విర్యాదు చేస్తున్నారని అనగా వారు చెబుతుంటారు. మేము వింటున్నాం. మా విధానాలు తెలుగుదేశంపార్టీ విధానాలు కదా అని అయన చెప్పారు.

రాయ్‌అధ్యయనపీఠాలు

(ఆంధ్ర పత్రికప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 27 : రాష్ట్రంలోని వివిధవిశ్వవిద్యాలయాలలో ఎం.ఎన్ రాయ్ అధ్యయనపీఠాలు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామని విద్యామంత్రి శ్రీ వి.ఇంద్రారెడ్డి తెలియజేసాడు.

అదివారం ఇక్కడజరిగిన రాయ్ శత జయంతి ముగింపు ఉత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ, గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిల్లో రాయ్ అలోచనలను పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టారని, ఇంకా యువత దాగా అధ్యయనం చేసుకొనేందుకు పరిశోధనా కేంద్రంకూడా ఏర్పాటుచేసే యోచన ఉన్నదని అయన చెప్పారు.

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ముగింపు ఉపన్యాసం ఇస్తూ, నలుగురున్న దళారాలం స్వతంత్ర భారత దేశంలో ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని అన్నారు.చైనాఅన్నిసమస్యలను పరిష్కరించుకొనినంతోపాటు ఎంతో అభివృద్ధిని సాధించి గరిగించని అంటు, రాయ్ అలోచనలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉన్నదని అయన అన్నారు.

సరకు హాజరుకావలసిన కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ సందేశం మాత్రం పంపించాడు.

డా. పై. లక్ష్మీప్రసాద్ స్వాగతం పలికారు.

డా. ఇన్నయ్య ప్రసంగిస్తూ, గత ఏడాదిగా రాష్ట్రంలో జరిగిన రాయ్ శత జయంత్యుత్సవ కమిటీ కార్యకలాపాలను సమీక్షించారు.

రాయ్ సిద్ధాంతాంశధారాలను యువతకు అధ్యయనం చేసి, తద్వారా రాష్ట్రీయ దృష్టిని అంచనాకోవాలని అందుకు తగిన అవకాశాలను కల్పించాలని అయన కోరారు.

పార్లమెంటు సభ్యుడు డా.సి. లక్ష్మణ్ ప్రసంగిస్తూ, దోసిడీ, అవినీతులకుంచి ప్రపంచ సమాజానికి విముక్తి కలగాలంటే రాయ్ కోరుకొన్నారని అన్నారు. రాయ్ అలోచనలన్నీ ఇప్పటి స్థితిగతులకు వర్తిస్తాయని భావించాల్సిన పని లేదని, అవసరమైన వాటినే స్వీకరించవచ్చునని అయన అన్నారు.

ప్రభుత్వ వికేంద్రీకరణ ప్రాధాన్యతను రాయ్ గుర్తించారని, చైనాలో అమలు జరిగిన సత్ఫలితాలు ఇస్తాయని అయన అన్నారు. చైనా, రష్యాలో వస్తున్న మార్పులు రాయ్ భావాలకు అనుగుణమైనవేనని అయన పేర్కొన్నాడు.

శ్రీ ఆర్. వెంకటాద్రి ప్రసంగిస్తూ, ప్రపంచ చరిత్రలో రాయ్‌కో పోల్చదగిన వ్యక్తిత్వం తరవాత మరొకడులేడని అన్నారు. ప్రపంచ భవిష్యత్తును రాయ్ చూసినంతగా మరొకరు చూడలేదని, ప్రపంచదేశాలు తెలుగుగా దీని పరస్పర ద్వేషాన్ని పెంచుకొంటుండటంతో, కొత్త హ్యూమనిస్టువాదాన్ని ప్రతిపాదించాలని అయన అన్నారు. శ్రీ గోపాలరావు వందన సమర్పణ చేశారు.

మరో 9 మిరేజ్ విమానాలు

న్యూఢిల్లీ, డిశంబరు 27 : ఫ్రాన్సు నుంచి మరోరెండ్రుని మిరేజ్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలుచేసింది. ఈ విమానాలకు అత్యాధునికమైన జెట్ ఇంజన్లు అమర్చబడివున్నవి. దీనితో భారత్‌కు మొత్తం 49 మిరేజ్ యుద్ధ విమానాలు సమకూడి నట్లయింది.

ఈ విమానాలకు సూపర్ మే ఫ్రా మేజిక్ రాకెట్లను అమర్చారాట. మరో రెండ్రుని మిరేజ్‌లు అవసరమని భారత వైమానిక దళం అధికారులు చెప్పారు. కాని కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తూనేవుంది.

ఈమిరేజ్ విమానాలను భారతీయ పైలట్లు ఫ్రాన్సునుంచి తీసుకువచ్చారు.

భారత్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కార్మాగారంలో మిరేజ్ విమానాలను తయారుచేయాలని పైలెన్సు ఇవ్వడం సిందిగా ఫ్రాన్సు కోరింది. కాని భారత ప్రభుత్వం దానికి అంగీకరించలేదు. అయితే మిరేజ్ విమానాలు భవిష్యత్తులో కూడా కొనడానికి మాత్రం భారత్ సుముఖంగా వున్నట్లు పేర్కొనబడింది.

ఈ మిరేజ్ విమానాలలో రెండు డెఫా ఫిరంగులు, లేజర్ గైడెడ్ అయుధాలు, నౌకా విధ్వంసక రాకెట్లు కూడా వుంటాయి. రాడార్‌కూడా అమర్చబడి వుంటుంది.

భారత్ సంపాదించిన మిరేజ్ విమానాలను గ్వాలియర్‌లోని వైమానికదళానికి "మైగన్" అనే పేరుగల మరో దళానికి అందజేశారు.

మసీదుపైనుంచి పడి కార్మికుని దుర్మరణం

విజయవాడ, డిశంబరు 27: ఇక్కడ పాతబస్తీలో మసీదుపైన విదో పెయింటింగ్ పనులు చూస్తూ 40ఏళ్ళ వ్యక్తి క్రిందపడిపోయి గాయపడగా అతను పత్రికి రిసుకొనివచ్చాక ప్రాణాలు వదిలారు. ఇతనిపేరు, వివరాలు తెలియరాలేదు. దర్యాప్తు జరుగుతోంది.

రైలుప్రమాదంపై విచారణకు ఆదేశం

విశాఖపట్నం, డిశంబరు 27 : బుధవారంనాడు బరిస్సారోని మునిగూడా వద్ద రాయ్‌పూర్-విశాఖపట్నం ప్యాసింజర్ రైలు, ట్రక్కుని డీకొని తరువాత పట్టాలు తప్పింది. ఈ ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను విచారణ చేయవలసిందిగా ఆగ్నేయరైల్వే ఆదేశాలు జారీచేసింది.

ఈ ప్రమాదంలో ప్రస్తుతం ప్రయాణిస్తున్న 14 మంది వ్యక్తులు మరణించారు. అనేకమంది గాయపడారు.

(8 వ కాలం తరువాయి)

రని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలగురించి అడగగా ఈ సమయంలో అవసరమొచ్చినంత కాబట్టి తాను చెప్పమని కేంద్ర మంత్రి తెలిపాడు.

హిమాయత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో చోడిపోయినా, ఎన్టీఆర్ ప్రేమతో రాజ్యసభస్థానం సంపాదించుకున్న శ్రీ ఉపేంద్ర, శ్రీమతి సోనియాగాంధీపై దుష్ప్రచారంచేసి, శ్రీ రామారావు అనుగ్రహంతో రెండవసారి రాజ్యసభ సీటుకోసం తంటాలు పడుతున్నారని అయన అన్నాడు. కాళహస్తి, వాయల్పాడు ఉపఎన్నికల ప్రచారంలో మరో రెండు విదతలకింద రాము ప్రచారం చేస్తామని, ఈ రెండు స్థానాలలో రాము తప్పక గెలుస్తామని అయన తెలిపాడు. కాళహస్తి మాజీ ఎమ్మెల్యే శ్రీ దళరథ రామిరెడ్డి, చిత్తూరు డెప్.పి. మాజీ అధ్యక్షుడు శ్రీ రాజశేఖర్ మరో అందరు సర్పంచులు కాంగ్రెస్‌లో చేరానని అయన చెప్పాడు.





'విశిష్టవ్యక్తి గోర్బచేవ్'

న్యూయార్క్, డిశంబరు 27 : "టైమ్"పత్రిక 1987 సంవత్సరంలో "విశిష్ట వ్యక్తి"గా సోవియట్ యూనియన్ అధినేత మైకేల్ గోర్బచేవ్ నిర్ణయించింది.

ఇటీవం వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్‌రీగన్, సోవియట్ అధినేత గోర్బచేవ్‌లు సంధ్రాగ్ర సమావేశం జరిపారు. మధ్యతరం అణు క్షిపణుల తొలగింపుపై ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని పరిణామంగా ఆ రెండు మహారాజ్యాలమధ్య ఉద్రిక్తత సడలిపోయే అవకాశాలు కలవని ప్రపంచదేశాలు ఆశాభావంలో వున్నాయి.

"టైమ్" పత్రిక ప్రతి జనవరిలోను "మాన్ ఆఫ్ ది ఇయర్"నుంచి కను విషయం చేస్తుంది. ఎనిమిది ఈ గౌరవం గోర్బచేవ్‌కు దక్కింది. 1957లో ప్రథమంగా నికిటాక్రుశ్చెవ్‌కు ఈ గౌరవం లభించింది.

1939 లోను, 1945 లోను జోసెఫ్ స్టాలిన్‌ను "టైమ్" పత్రిక విశిష్టవ్యక్తిగా ఎంపిక చేసింది.

'ఎం. జి. ఆర్. ను చూడనివ్వ లేదు'

మద్రాసు, డిశంబరు 27 : ప్రభుత్వం పుండవసిందిగా తమిళనాడు అధికార ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. పార్టీ ప్రచార కార్యదర్శి కుమారి జయలలిత పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

శనివారంనాడిక్కడి ఆమె ఒక ప్రకటనచేస్తూ కొంతమంది పార్టీ కార్యకర్తలు పన్నినకుట్రకు బలికావద్దని కూడా ఆమె కోరారు.

తమ నాయకుని దృష్టిలో ఉన్నత స్థానాన్ని సంపాదించుకున్న పార్టీలోని వివిధ వదపులో ఫున్నవారిని ఇబ్బందుల పాలు చేయాలని కుట్రదారులు రాజాజీహాలు వద్ద, అంత్యక్రియలు జరిగేంపుసందర్భంగాను 'అమర్యాదగా చూడటం జరిగిందని ఆమె గదకటనలో పేర్కొన్నారు.

శుక్రవారంనాటి సంఘటనను వివరిస్తూ,శ్రీ రాదుచంద్రన్ పాలికకాయంపై పుష్పగుచ్ఛంవుంచేందుకు సైనికకవటం మీదకు సైనికసిబ్బందిసాయంతో ఎక్కామని, వారి అనుమతితో వ్యాతదే హాన్ని కొద్దిగా జరిపే సమయంలో సటురు దీపక్ ఆశకటంపైకి ఎక్కి తనను నుడుచిమీద కొట్టి నెట్టివేశారని, తిరిగి సాయుధదళాలసిబ్బంది తనకు సాయపడే సమయంలో తిరిగి తననుకొట్టి, నెట్టివేసి అసభ్యపదజాలంతో మాట్లాడారని అతని ప్రవర్తన పట్ల ఏవగింపులో తనకు యిష్టత లేకపోయినా అంత్యక్రియలను హేళనకారాదని నిర్ణయించుకొని, మూడు సార్లు సైనిక శకటం చుట్టూ ప్రదక్షిణ చేసి ప్రయత్నం నాయకునికి వందనం చేశానని కుమారి జయలలిత పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పత్రికల్లో వచ్చిన వార్తలను ఖండిస్తూ, ఆ అంత్యక్రియల ఉరేగింపు సాఫీగా సాగిపోయేందుకు వీలుగా యింత జరిగినా ఆ సమయంలో ఏమీ మాట్లాడకుండా నిశ్శబ్దంగా వెళ్ళిపోయానని ఆమె తెలిపారు.

శ్రీ ఎం. జి. ఆర్. మరణ వార్తవుని యింటికి వదుగుతీయగా ఆయన మృతదేహాన్ని చూసేందుకు తనకు అనుమతివ్వలేదని ఆమె అన్నారు.

స్వర్గీయ సి. ఎన్. అన్నాదురై ఆదర్శాలను నమ్మిన శ్రీ ఎం. జి. ఆర్. అడుగుజాడలను అనుసరించవలసిందిగా ఆమె పార్టీ కార్యకర్తలకు విలుపునిచ్చారు.

అతిథి సత్కారానికి పెట్టింది పేరు ఎమ్. జి. ఆర్.

మద్రాసు, డిశంబరు 27 : ఎమ్.జి.ఆర్. హృదయపూర్వకమైన ఆతిథ్యంద్వారా జనరంజకుడు ప్రతికవుల అభిమానానికి పాత్రుంయేవారు.

దృష్టాన్తు ప్రియుడైన ఎమ్. జి. ఆర్. తనను చూడవచ్చేవారికిమంచి భోజనం పెట్టినారు వంపించేవాడు కాదు. ముఖ్యంగా ఇం. కాంగ్రెస్‌కు చెందినవారిని రామవరంలోని తన నివాసానికి ఆహ్వానించి ఆతిథ్యమర్యాదద్వారా వారిని పంపి చేసుకునే వారు. ఆయనను విమర్శించే వారు కూడా ఎమ్.జి.ఆర్ ఉదారుడై నగ్గట్టు అతిథేయుసత్కారం అందించి అతిథులకు విందు అరగించవలియటం ఆయనకు ఎంతోయిష్టం అనేవిషయం తప్పక అంగీకరించేవారు.

తన వద్దకువచ్చే ఎ.ఐ.డి.ఎమ్.కె. వారినికూడా వారికి తినేందుకు ఏదో మంచివదార్థం అందించే వరకూ, వారిరో సంభాషించేవాడుకాదు.

పార్టీ సమావేశాలు జరిగే సందర్భాలలో సత్య స్టూడియోలో జర్నలిస్టులకు స్వేచ్ఛగా ప్రవేశించే అనుమతి వుండేదికాదు. వారికి ఐయట ప్రవేశ ద్వారంవద్ద వేరే విశ్రాంతి ప్రదేశంలో వేచివుండే ఏర్పాటువుండేది. అయితే సమావేశం అయినతరువాత మాత్రం పత్రికావిలేఖర్లు విందునువుండిపోవాలని ఆయన పట్టుబట్టేవారు.

చివరిదశలో ఎమ్.జి. ఆర్. మనస్సును బాధించిన అంశాలలో ఒకటి, 1980లో తీవ్రమైన అస్వస్థతకు లోనయిన తర్వాత ఆయన అహోరాత్రాలు వైద్యుల నిర్దేశించిన ఆంక్షలు.

ఈలంటైగర్లకు అర్గురు భారత సైనికులు బలి

న్యూఢిల్లీ, డిశంబరు 27 : ట్రింకోమలికి ఉత్తరంగా వున్న భారత శాంతి పరిరక్షణ దళం స్థావరంపై తమిళ ఈలం విముక్తిచేతన్ టైగర్లు మోర్టార్ దాడులు ప్రారంభించారు. మరో 8 మంది గాయపడ్డారు.

గత 24 గంటలలో భారత శాంతిపరిరక్షణ దళం జరిపిన దాడులలో ఒక తమిళ ఈలం టైగర్ మరణించారు. మరో 27 మంది టైగర్లు పట్టుబడటమో, లొంగిపోవడమో జరిగింది.

జాఫ్నా ప్రాంతంలో భారతసైన్యం జరిపిన సోదాలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండుసామాగ్రి పట్టుబడింది.

వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

చిన్నగంజాం, డిశంబరు 27 : ఇక్కడి శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో రేపటి నుండి నాలుగు రోజులు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతవని. 30వ తేదీన దాం బాలికలు అగ్నిగుండ ప్రవేశం చేస్తారు.

వ్యక్తి ఆరాధన జాడ్యం సోకింది

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, డిశంబరు 27 : కాంగ్రెస్(ఐ)కిగల ఆదరణకారైన కుటుంబ పాలన, వ్యక్తి ఆరాధనను అనుసరించినందు వల్లనే తెలుగుదేశంపార్టీ ప్రస్తుతం అవస్థను ఎదుర్కొంటున్నదని పార్లమెంటు సభ్యుడు, జనతాపార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. జయపాలరెడ్డి శనివారంనాడు పేర్కొన్నారు.

కాంగ్రెస్(ఐ) అనుసరించే ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులను దురదృష్టవశాత్తు తెలుగుదేశంపార్టీ అనుసరిస్తున్నదని, ఆయన విలేకరులతో అన్నారు. కాంగ్రెస్(ఐ)కి చెందిన కుటుంబపాలన, వ్యక్తి ఆరాధన తత్వం వ్యాధి, తెలుగుదేశం పార్టీలో శరవేగంగాను, బలంగాను వాకిపోయి రెండు పార్టీల రాజకీయ సంస్కృతుల మధ్య అంతరాన్ని తుడిచి వేసాయని ఆయన చెప్పారు.

ఇటువంటి ప్రమాదం గురించి, 1984 ఆగస్టు సంక్షోభానికి ముందే తెలుగుదేశం పార్టీకి హెచ్చరించామని చెప్పారు. రాజకీయ క్రమం నేర్పిన గుణపాఠాలను ఆ పార్టీ నేర్చుకోగలదని తాము ఆశించామని, అయితే తెలుగుదేశం పార్టీ ఏమీ నేర్చుకోకపోగా ఏ.మీ మరిచిపోలేదని కూడా ఆయన అన్నారు.

1983 ఎన్నికల తర్వాత ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులేమైనా వంటబట్టి వుంటే 1985ఎన్నికలతర్వాతనైనా వాటిని వదిలించుకోవలసి వుంటుందని. అయితే ఆ తర్వాత ఆయన (ముఖ్యమంత్రి)కుటుంబసభ్యులు గతంలోకంటే గింద్రని ఆయన చెప్పారు.

ముఖ్యమైన పాత్రను నిర్వహించడం ప్రారంభించారని ఆయన చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును 58 నుంచి 55కి తగ్గించ కూడదని నవ్వచెప్పడానికి ప్రయత్నించి, ఉద్యోగులకు ప్రభుత్వానికి ఏర్పడిన అంతరాన్ని తగ్గించడానికి కృషిచేశామని, అయితే ఎన్టీఆర్‌తో మళ్ళీ పోరాటానికి దిగడానికి ప్రభుత్వానికి ఎంతోకాలం పట్టలేదని అన్నారు.

ఎన్నా, నాసా వంటి కార్మిక వ్యతిరేక చర్యలకు కూడా ప్రభుత్వం తలపడిందని, ఆయన విమర్శించారు. ఈ పరిస్థితులలో కాంగ్రెసేతర ప్రతిపక్ష పార్టీలకు మధ్య సహజంగా దూరం పెరిగిందని ఆయన చెప్పారు.

గుంటూరులో బలంతగ్గలేదు:ఎన్.టి.ఆర్.

గుంటూరు, డిశంబరు 27 గుంటూరు జిల్లాలో పార్టీ పునర్నిర్మాణం ఎందుకు : ఓటమిచెందినా అటుచూడండి ఆశేష జనవాహిని, వారిప్రేమ,ఆప్యాయత అంటూ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విలేఖరులను ప్రశ్నలపైపు చూపుతూ అన్నారు.

బహిరంగసభ అనంతరంబయలుదేరుతున్నప్పుడు కొందరు విలేఖరులు ముఖ్యమంత్రిని కల్సుకోగా కాదు. అనుకొని నిలబడి ఉత్సాహంతో సమాధానాలు చెప్పారు.

శ్రీ వెంకయ్యనాయుడు ఇటీవల తె. దే. పార్టీ, మిత్రపక్షం పట్ల చూపుతున్న వైఖరిని విమర్శించారని ఒక విలేఖరి ప్రస్తావించగా "గత ఎన్నికల్లో మిత్రపక్షంతో సామరస్యంగా వ్యవహరించాం, నేటికీ వారి పట్ల పోవర భావం వుందన్నాడు".

సి.పి.ఐ.నాయకులు గిరిప్రసాద్,ఇతర నాయకులు తె. దే. పార్టీపైన చేసిన విమర్శలను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ "ఆయన మాపార్టీకాదుకదా. మాకూ ఒక సిద్ధాంతం, క్రమశిక్షణ వుంది. పార్టీ విషయంలో ఎవరూ ఉద్బోధన చేయాల్సిన పనిలేదు. ఎవరి పార్టీ వ్యవహారాల్లో కూడా మేము జోక్యంచేసుకోటం లేదని" అన్నారు.

శ్రీ చంద్రబాబుపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ "తె. దే. ప్రగతి సహించనివాడు కన్నుకుట్టి కాదుకూడదు అందువల్ల ఈ పార్టీలు రాజకీయపరంగా దాడాకరమైన మీ హింసను ఎదుర్కొంటున్నాయని, ఆయనచెప్పారు. రాష్ట్రంలో మూడవ ప్రత్యామ్నాయ పార్టీ ఏర్పాటు కావాలన్న ఆపార్టీల ఆశ ఒక సుదూరకలగా మిగిలిందని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య ప్రాతిపదిక పైనే ఐక్యత

రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రతిపక్ష పార్టీలన్నీ ఐక్యం కావాలన్న తెలుగుదేశంపార్టీ విజ్ఞప్తికి సంబంధించి ప్రస్తావిస్తూ తెలుగుదేశం పార్టీలోనుప్రభుత్వంలోనూ పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతులను అనుసరిస్తామనే మరుతుపైనే ఈ ఐక్యత సాధ్యమని పేర్కొన్నారు

ఎన్జీవోలతో సహా ఇతర అన్ని వర్గాలకు కలిగిన పనస్తాపాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రులు,శాసన సభ్యులు తమ న్యాయమైన పాత్రను నిర్వర్తించడానికి అనుమతించాలని ఆయన కోరారు.

అయితే ఈ విషయాలపైన కేవలం వాగ్దానాలతోనే తెలుగుదేశం పార్టీ తమ మాజీ మంత్రులలో విశ్వాసాన్ని సంపాదించుకోలేదని, అచ్చంగా అమలుచేసి చూపడం ఒక్కటే ఐక్యతకు తగిన మార్గమని అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా కాంగ్రెస్ (ఐ) రాష్ట్రంలో తిరిగి బలాన్ని ఇచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అనుసరించే దుర్విధానాల వల్లనేతప్ప, కాంగ్రెసేతర పార్టీల విశ్లేషణాత్మకమైన విమర్శంవల్ల కాదని ఆయన తెలిపారు.

మరొక ప్రశ్నకు బదులుగా పేర్కొంటూ, ఇబ్బందులు తెలుగుదేశం పార్టీలో ప్రజాస్వామ్య పద్ధతులు లేకపోవడంవల్లనే ఏర్పడ్డాయనేది తమ అభిప్రాయమని ఆయన చెప్పారు.

అయితే ఆయన చేసిన ఆరోపణలపై విచారణకు నియమించిన ఆగర్వాల్ కమిషన్‌కు ప్రభుత్వం నిర్ణయించిన పరిశీలనాంశాలు సముచితంగాలేవనిఅన్నారు. 1956నుంచి వున్న ఆరోపణలపై ఈ విచారణ చేయాలనడం అసంబద్ధమని, శ్రీ జయపాల్‌రెడ్డి అన్నారు.

ఆయన ముఖ్యమంత్రిపై చేసిన ఆరోపణల్లో నిజాలుగురించి తాను దర్యాప్తు చేయనందువల్ల వ్యాఖ్యానించలేనని, ఆ ఆరోపణలన్నీ కోర్టు పరిశీలనలో వున్నాయని ఆయన అన్నారు.

కాగితం పరిశ్రమలో సంక్షోభం

(ఆంధ్రపత్రిక విలేకరి)

విజయవాడ, డిశంబరు 27 : కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలను సవరించడం ద్వారా కాగితంపరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని ఇక్కడ జరిగిన కాగిత వ్యాపారసంస్థల జాతీయ సమాఖ్య ప్రభుత్వం కోరింది.

సమాఖ్య నిర్వాహక సంఘ మూడవ సమావేశం శనివారం ఇక్కడ జరిగింది.

రాయలసీమ పేపర్ మిల్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి. జి. వసంత్‌గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొంటూ, గత ఐదు సంవత్సరాల్లో ముడిసరుకు ధరలు 300 శాతం పెరగగా, కాగితం ధరలు 170 శాతం మాత్రమే పెరిగాయని అన్నారు. దీంట్లో ఆనారోగ్యకరమైన పోటీకి దిగకుండా పెరిగేందుకు కృషి చేయాలని, మిల్లులు ఎవ్వరూ సహకరిస్తాయని ఆయన అన్నారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సర్యపాల్ గుప్తా మాట్లాడుతూ, దేశంలో 27.5 లక్షల టన్నుల కాగితం తయారుచేసే సామర్థ్యం ఉండగా, నేటి 16.8 లక్షల టన్నుల కాగితం మాత్రం తయారవుతున్నదని చెప్పారు. 3.25 లక్షల టన్నుల శక్తిగల ఏడు పెద్ద మిల్లులు, 2.75 లక్షల టన్నుల శక్తిగల 85 చిన్న, మధ్యతరహా మిల్లులు ప్రస్తుతం మూతపడి ఉన్నాయని ఆయన అన్నారు.

వార్తాపత్రికలు న్యూస్‌ప్రింట్ బదులు క్రీమ్‌పేపరు వాడేలా మిల్లులు ప్రయత్నిస్తున్నాయని, ఈ రంగానికి 2.5 లక్షల టన్నులు మళ్ళింపబడగలదని అంచనా వేస్తున్నారని ఆయన అన్నారు.

అమ్మకంపన్ను, అక్ట్రాయి నుంచి రద్దుచేయాలన్నకోరిక కేంద్రప్రభుత్వం వద్ద ఇంకా ఆపరిష్కృతంగా ఉన్నదని, స్థానికసంస్థల వ్యతిరేకతవలన కేంద్రం ముందుకు రాలేకపోతున్నదని అంటూ, కేంద్రం పైవాటి రద్దుకు తగిన చర్యతీసుకొని రావాలని ఆయన కోరారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. వెంకటరావు స్వాగతోపన్యాసం చేస్తూ, కొన్ని కాగితం మిల్లులు తమ మార్కెటింగ్ విధానాన్ని మార్చుకొని వినియోగదారులకే నేరుగా ఉత్పత్తిని అందించడం. నోట్‌బుక్‌లు తయారీని కూడా మిల్లులే చేపట్టడంవంటి చర్యల వల్ల ఆందోళన వ్యక్తం చేశారు.

మార్కెట్‌లో మాంద్యం ఏర్పడటం మార్జిన్ తగ్గిపోవడంవల్ల కూడా ఆయన ఆందోళన వ్యక్తంచేస్తూ, వీటిని మెరుగు పరచే చర్యలు అవిచారణ కోరాడు.

విజయవాడ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. శ్రీహరిరావు. కార్యదర్శి ఎల్.వి. శివానందశాస్త్రి ప్రభృతులు పాల్గొన్నారు.

సోనియా బెదరింపులు పార్లమెంటు హక్కులకు భంగకరం

ఖుడ్, డిశంబరు 27 : తె.దే నాయకుడు శ్రీ వి. ఉపేంద్రను, ప్రధాన మంత్రి సతీమణి శ్రీమతి సోనియాగాంధీ బెదిరించడం విచారకరమని గుజరాత్ బి.జె.పి. నాయకుడు శ్రీ సురేష్ మెహతా ఒకప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీమతి సోనియాగాంధీ దర్యప్రవర్తనను ఉల్లంఘించడమే అవుతుందని, పార్లమెంటు సభ్యుడు పార్లమెంటులో చేసిన ప్రకటనలో అనవసరంగా జోక్యం చేసుకోవడమే అవుతుందని, అందువల్ల ఈవిషయాన్ని హక్కుల కమిటీకి నివేదించాలని ఆయన కోరాడు.

గుంటూరులో ఎన్.టి.ఆర్. దిష్టిబొమ్మ దగ్ధం: లాఠీఛార్జి

గుంటూరు, డిశంబరు 27 : గుంటూరులో ముఖ్యమంత్రి రాక సందర్భంగా యూత్‌కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని, నల్లబెందాలతో ప్రదర్శన జరపాలని పూనుకోవడంతో గుంటూరులో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

పోలీసులు అడ్డుకొంటున్న సమయంలోనే కార్యకర్తలు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధంచేసి రోడ్‌పై విసిరివేశారు.

కాంగ్రెస్ కార్యకర్తల కదనం ప్రకారం "అవినీతి చక్రవర్తి".."దొంగ సన్యాసి," పేర్లతో ఈరోజు దాదాపు పది దిష్టి బొమ్మలు దగ్ధంచేయాలని సంకల్పించినట్లు తెలిసింది.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సుమారు 200మంది కార్యకర్తలు దిష్టి బొమ్మలు తయారు చేస్తున్న సమయంలో పోలీసులు కార్యాలయంలోకి చొరబడి లాఠీఛార్జీ ప్రారంభించారని కార్యకర్తలు ఆరోపించారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సీతారామయ్య, కార్యాలయ ఇన్‌చార్జి కార్యదర్శులు రామారావు, కె వెంకటేశ్వరరావుపై లాఠీఛార్జి చేయగా తీవ్రమైన దెబ్బలు తగిలాయి.

ఈ సందర్భంగానే కార్యకర్తలు ఆగ్రహం చెంది దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.

సీతారామయ్యను, వెంకటేశ్వరరావును అరెస్టుచేసి తీసికొని వెళ్ళగా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి షేక్ సత్తార్ నాయకత్వంలో సుమారు 200మంది నల్లబెందాలతో పోలీస్‌స్టేషన్‌కు ప్రదర్శనగా వెళ్ళారు.

జానసన్యుడు జయరాంబాబు, నగర కాంగ్రెస్‌అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, కౌన్సిలర్ శ్రీ సి. రామమోహన్ రావు జోక్యం చేసుకోవడంతో అరెస్టు చేసినవారిని విడుదల చేశారు. (వి)

2 లక్షల రూపాయల ధాన్యం పట్టివేత

అన్నవరం, డిశంబరు 27 కాకినాడ మండలంలోని ఒక రైస్‌మిల్‌పై విజిలెన్స్‌సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శుక్రవారం దాడిచేసి అందులో అక్రమంగా నిల్వ వుంచిన రెండు లక్షల రూపాయలు విలువచేసే ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని మిల్ యజమాని శీతారామయ్యను పోలీసు రిమాండ్‌కు పంపించారు.

కేసు దర్యాప్తు జరుగుతోంది (నవా)

ఎస్.ఎం. బెనర్జీ మృతి

న్యూఢిల్లీ డిశంబరు 27 : ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ నేటిఉదయం ఇక్కడ వెల్లింగ్టన్ ఆసుపత్రిలో మరణించారు. వీరివయస్సు 67సంవత్సరాలు

గుండెపోటువలన శ్రీ బెనర్జీని ఆసుపత్రిలో చేర్చారు శ్రీ బెనర్జీ వివిధ ట్రేడ్ యూనియన్ సంస్థలకు అధ్యక్షుడుగా పనిచేశారు

ఎమ్.జి.ఆర్. మృతిపట్ల అమెరికా సంతాపం

వాషింగ్టన్, డిశంబరు 27 : తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ జి రామచంద్రన్ మృతిపట్ల అమెరికా ప్రగాఢ సంతాపం తెలియచేసింది. ఈమేరకు ఇక్కడి విదేశాంగమంత్రిత్వశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

తమిళనాడులో 7గురి ఆత్మహత్య

మద్రాసు, డిశంబరు 27 : తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.జి. రామచంద్రన్ మరణించిన్నట్లు వార్తతెలియగానే, ఈనెల 24,25 తేదీలలో ఇద్దరు యువకులు, అయిదుగురు యువతులు ఆత్మహుతి చేసుకుని, విషంతాగి, ఉరిపోసుకుని మరణించారు. వీరంతా కాంగ్రెస్‌కార్యకర్తలేకాక ఈ అమాయిత్యాలకు పాల్పడ్డారు.

వీరిలో ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇద్దరు యువతులు ఉరిపోసుకుని మరణించారు.

ఇవిగాక 16మంది ఆత్మహత్యాయత్నం చేశారు. కొట్లాటలలో నలుగురు మరణించారు.

ఎన్.టి.ఆర్. వ్యాఖ్యలలో విచక్షణ లోపాలు

న్యూఢిల్లీ, డిశంబరు 27 : జాతీయ వ్యతిరేకమైన రాష్ట్రప్రభుత్వాలను బర్తరఫ్‌చేస్తామని ప్రధానమంత్రి ఒక సాధారణ హెచ్చరిక చేయటానికి తోడుగా ఎన్నికల ప్రచారం నిమిత్తం ఇటీవల నాగాలాండ్, త్రిపుర పర్యటనల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు చేసిన కొన్ని వ్యాఖ్యలు దేశీయాంగమంత్రిత్వం చాలా తీవ్రంగా పరిగణించిందని "ఆర్గనైజర్" అంగ్లపత్రికలో పడిన ఒకవార్త వెల్లడిస్తున్నది. ఎన్.టిఆర్ చేసిన ప్రసంగాలు చెప్పరికాడ్డులను విశింతగా పరిశీలిస్తున్నాడు.

ఆ ప్రసంగాలలో కేంద్రపరి అధికారాలను గురిష్టస్థాయికి తగ్గించాలని ఎన్.టి. ఆర్ వాదించారని, అంటున్నారు అవిధంగా ఎన్. టి. ఆర్. తన ప్రసంగాలలో అనంతపూర్ సాహెబ్ తీర్మానాన్ని అక్షరాలా, భావంలోనూ, ప్రతిధ్వనించాడు. అయితే అనంతపూర్‌సాహెబ్ తీర్మానం విషయంలో శ్రీరాజీవ్‌గాంధీ సంబ్‌లోంగ్ వార్‌తో కుదుర్చుకొనిన ఒప్పందానికి కట్టుబడివున్నారు. అదేగాక, మరి ప్రాంతీయ పరిస్థితులు నాగాలాండ్, మిజోరమ్‌లకు, దాదాపుగా కాశ్మీర్ అంతటి ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వబడింది.

అయితే,బహుశాతనపై ఇం.కాంగ్రెస్ నిరంతరం తెస్తున్న ఒత్తిడిచే కాబోలు ఎన్.టి.ఆర్. రాజకీయ అవుచిత్యపు పరిమితులను అతిక్రమించి కేంద్రంపై అతిగా దూషణలు గావించారని పేర్కొంటున్నాడు.

1983లో శ్రీనగర్‌లో డాక్టర్ ఫరూక్‌అబ్దుల్లా ఏర్పాటుచేసిన ప్రతిపక్షాల సదస్సులో, కేంద్రాన్ని "మిడ్య" అని ఆయన అభివర్ణించారు. శ్రీమతి గాంధీ ఆ రోజులో దీనిని తగాదా విషయం చేయడం, తర్వాత ఫరూక్ ప్రభుత్వం బర్తరఫ్ చేయబడటం జరిగింది.

ఆంధ్రప్రదేశ్, త్రిపుర ప్రభుత్వాలు "బర్తరఫ్" కావటానికి తగిన "అర్హత" సంపాదించామని అధికారపార్టీ వర్గాల భోగట్టా అయితే,అజాగ్రత్తగా ఎన్‌టిఆర్ వ్యతిరేకచర్య తీసుకొనేవరకూ "పెరిక్కా..వేసిన విపరీత ఆంధ్ర అభిమానం" మళ్ళీ ముంచుకొని రావచ్చని కూడా ఇం.కాంగ్రెస్ వారు భావిస్తున్నారు.

పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

వెంకటగిరి, డిశంబరు 27 : పాత గరిమెనపెంట గ్రామానికి చెందిన శ్రీ వి. వెంకటేశ్వర్లుకు మేనకోడలు కూతురు శుశీలతో సుమారు 5 సంవత్సరాల క్రితం వివాహమయింది. పద్మ (4). వైదేహి (2) అనే చిన్నారులు జన్మించారు.

తరచు కుటుంబ కలహాల వల్ల విసిగిపోయిన శుశీల తన ఇద్దరు కుమార్తెలను ఒక దిగుడుబావిలో పడవేసిన తరువాత ఆమె కూడా దూకి ప్రాణత్యాగానికి పాల్పడినట్లు తెలిసింది. తల్లి, పిల్లలు కనిపించకపోవడం బంధువులు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా, పోలీసులు తల్లి పిల్లలను బావి నుండి వెలువరికి తీయించి దర్యాప్తు చేస్తున్నారు. (వి)

నిజస్వరూపం బట్టబయలయినవేళ

వెస్ట్‌హోల్‌పోర్టు, డిశంబరు 27 : మూడుకనెక్టికట్ రాష్ట్రపు(ఇది అమెరికా సం. రాలో ఒక రాష్ట్రం) బ్యాంకులను 80వేం డాలర్లకుపైగా దగాచేసిన నేరారోపణవున్న ఒక వ్యక్తిని ఫ్లారిడా అధికార్లు బట్టలూడదీసి కోధించగా వాడు నివ్వెరపోయే నిజాన్ని కనుగొన్నారు. అప్పటివరకు మగవానిగా చెలామణీ అవుతున్న ఆ వ్యక్తి శ్రీ, పుడుపుడు కాదు రివర్స్ వోంగ్ అనీ, లేక మంగ్‌లాన్ వోంగ్‌అనీ విదువ బడుతున్నఆవ్యక్తి మగవానిలాగా కనిపించటం,మగవాని లాగానే మాట్లాడటం తాను వివిధ వస్త్రాలలో మగవానినే ఉదహరించటం మగవానివలె వ్యవహారం జరగటమేగాక, ఆ వ్యక్తికి ఒక భార్య కూడా వుంది! అని ఫ్లారిడా అధికార్లు స్థానిక పోలీసువాడు చెబుతున్నాడు. ఆవ్యక్తి ఎప్పుడూ సూటే ధరించే వాడు. కళ్ళద్దాలు వుండేవి. వినయంగా "జంటిల్‌మన్" లాగా కనపడేవాడు, అని, వెస్ట్ హార్ట్ పోర్టు పోలీస్ లెఫ్టినెంట్ ఆంథోనీ దపీ చెప్పాడు. వోంగ్ అరెస్టుకు ఆయన ఒక అపిడవిట్ తయారుచేశాడు.

గత వేసవిలో పారిపోయిన ఆ వ్యక్తిని డిసెంబరు 18 న ఫ్లారిడా లోని, కోరల్ స్ప్రింగ్స్‌లో అరెస్టు చేశారు. ఆ వ్యక్తిని త్వరలో కనెక్టికట్‌కు పంపిస్తున్నట్లు హార్ట్ పోర్టు అటార్నీ, జాన్ బెయిలీ చెప్పారు.

"మా దగ్గర వున్న వ్యక్తి, రిచర్డ్ వోంగ్ గానికు తెలిసిన మనిషి" ఈ వ్యక్తి మగవానిలా అభినయించే శ్రీ" అని పోలీస్ డిటెక్టివ్ రాబర్ట్ వెర్నాన్ చెప్పారు.

ఈ వ్యక్తి అదా మగా ఏమిటి : అనే విషయం తమకు అనుమానం కలిగిందని. కాని తాను పుడుపుడనే అనిఆమె సృష్టికరించిందని, కవుంటీ డిటెనేషన్ సెంటర్‌కు తీసుకొని వెళ్ళినమీదటనే అవ్యక్తి శ్రీ అనే విషయం బట్టబయలయిందని వెర్నాన్ చెప్పాడు.

'పరిణతి లేని రాజీవ్'

పూనే, డిశంబరు 27: సమస్యలపట్ల ఒక దృక్పథంలేనివి, రాజకీయ పరిణతిగానీ, శూన్యమైన పరిణతిలేని వ్యక్తి శ్రీ రాజీవ్‌గాంధీ అని ఆర్, ఎస్. ఎస్. నాయకుడు శ్రీ బాలాసాహెబ్ దేవరస్ అభివర్ణించాడు.

శనివారం వాడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ దేవరస్ మాట్లాడుతూ, శ్రీరాజీవ్‌గాంధీ తన సంహాధారుల సూచనల ప్రకారంగా వ్యవహరిస్తున్నారని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నాడు.

శ్రీరాజీవ్‌తో తనకు వ్యక్తిగత పరిచయం లేదన్నాడు.

శ్రీ రాజీవ్‌గాంధీని స్వయంగా కలుసుకుంటారా అని ప్రశ్నించగా, శ్రీరాజీవ్‌ను కలుసుకోవడం తనకిష్టమేనని, అయితే ఆర్.ఎస్.ఎస్,తో అధికారపార్టీకి గల సంబంధాల కారణంగా శ్రీ రాజీవ్ తమను కలుసుకుంటారో లేదో చెప్పడం కష్టమని శ్రీ దేవరస్ పేర్కొన్నాడు.

సమావేశం సుదరదని అనిపించుకోవడం తనకిష్టం లేదన్నాడు.

భారతగూడచారి వ్యవస్థ ఇంటా బయటా చాలదుష్టంగా వుందని ఆయన అన్నాడు.

గూఢచారి వ్యవస్థ వైఫల్యంవల్లనే భారతప్రభుత్వం తమిళ ఈలంవిముక్తిచేతన్ టైగర్లపరం తెలుసుకోకుండా శ్రీలంకతో ఒప్పందంచేసుకొని ఇరకాటంలో పడిందన్నారు.

రామ జన్మ భూమి విషయంలో ప్రభుత్వ వైఖరి హిందువులకు వ్యతిరేకంగా వుందన్నాడు.

ఎన్.టి.ఆర్. ఎన్నికల ప్రచారం

హైదరాబాద్, డిశంబరు 27 : ఆంధ్రపత్రిక విలేకరి నివేదించిన ప్రకారం ఎన్.టి.ఆర్. ఈనెల 28 నుండి 31 వరకు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారం నిమిత్తం పర్యటిస్తారు. ఆయన వెంట ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కె. రోశయ్య, సమాచార శాఖ మంత్రి శ్రీ కె. ఎర్రన్నాయుడు, ఇతర నాయకులు వెళ్ళనున్నారు.

ఈలంటైగర్లకు అర్గురు భారత సైనికులు బలి

న్యూఢిల్లీ, డిశంబరు 27 : ట్రింకోమలికి ఉత్తరంగా వున్న భారత శాంతి పరిరక్షణ దళం స్థావరంపై తమిళ ఈలం విముక్తిచేతన్ టైగర్లు మోర్టార్ దాడులు ప్రారంభించారు. మరో 8 మంది గాయపడ్డారు.

గత 24 గంటలలో భారత శాంతిపరిరక్షణ దళం జరిపిన దాడులలో ఒక తమిళ ఈలం టైగర్ మరణించారు. మరో 27 మంది టైగర్లు పట్టుబడటమో, లొంగిపోవడమో జరింది.

జాఫ్నా ప్రాంతంలో భారతసైన్యం జరిపిన సోదాలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండుసామాగ్రి పట్టుబడింది.

జ్యోతిష్యము

5సం.లలోమీఆరోగ్యం,వృత్తి,వ్యాపారం ఉద్యోగం,స్త్రీసుఖం మొ॥ప్రానిదు.9లకు వి.ఏ.చేయబడును. పంచుపేడు, మీపేరు వయసు వ్రాసేమైము,వ్రాయుటేది.పండిట్ భాస్కోజ్యోతిషాలయం,బెజ్లాంపేట,తెనాలి 1

గ్రామపంచాయితీకార్యాలయం నాతవరం

ఆర్. టి. సి. నెం. 2/87
తేది: 23-12-1987

షార్టు టెండరు నోటీసు

విశాఖపట్నం జిల్లా, నాతవరం మండలంలోని నాతవరం గ్రామపంచాయితీకి 1987-88 సంవత్సరానికి ఎంట్రీకలు సామాన్లు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు తే 31-12-87 ది మధ్యాహ్నం 12 గం

అధికార వ్యామోహం లేదు

గుంటూరు, డిశంబరు 27 : తెలుగు దేశం పార్టీకి అధికార వ్యామోహం ఏనాడూలేదని, పేదవారి సంక్షేమానికి, నిర్దాక్షిణ్యమైన తెలుగువారిశక్తియుక్తులను వెలికితీయడానికి ఉద్భవించిందని ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు అన్నారు.

శనివారం పొద్దుపోయాక గుంటూరులో రు.55 లక్షలతో నిర్మించిన తెలుగుదాలల మహిళా ప్రగతి ప్రాంగణం భవనం, ఉద్యోగినుల హాస్టల్ భవనం ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగసభలో ముఖ్య మంత్రి ప్రసంగించారు. ఈ సభలో ఊహించినదానికంటే ప్రజలు అతి తక్కువగా సుమారు 7 వేల మంది హాజరైనారు.

వెల్లువలా ప్రవహిస్తూన్న మిన్నంటి సముద్రకెరటంలా ఉత్సాహంతో స్వాగతం పలుకుతున్న సోదరులకు అంటూ ఎప్పటిలా పేరుపేరునా పలుకరించారు.

తె.దే పార్టీ చేపట్టిన అభివృద్ధికార్యక్రమాలు, సిద్ధాంతాలను ప్రజలకు మరోసారి పునశ్చంకితం చేస్తున్నామన్నారు.

ఏ అర్హతలు లేకుండా వచ్చినా, దురాలోచనతో రాజకీయకుట్రలుపన్నుతున్నా ప్రజల అభిమానం చెదరనంతవరకు ముందుకు పోగలమన్నారు.

35 ఏళ్ళ కాంగ్రెస్‌వారి దగాకోడి విధానాలకు చిట్టితంత్రులుఅందకారంలో ఇంకా కొట్టుకులాడుతున్నారని, బలహీన వర్గాలవారు పైకి లేవలేక పోయారని ముఖ్యమంత్రి అన్నారు.

అనాథ, వితంతు,చిక్కులేనితెలుగింటి ఆడవారుచుట్టు తమకాళ్ళపైతామునిలబడి స్వేచ్ఛగా జీవించాలనీ, అందుకై ప్రతి జిల్లాలో మహిళా ప్రాంగణాలు ఏర్పాటుచేసి వివిధ వృత్తులలో శిక్షణ ఇస్తున్నామని, మహిళలకు 35 శాతం ఉద్యోగాలు ఇచ్చి రిజర్వేషన్లు ఇస్తామని అన్నారు.

కడుపు, నడవలు వచ్చినా 2 రూపాయల కిలో బియ్యం అందిస్తున్నామని, మహిళా సంక్షేమ కార్యక్రమాలు,విద్యుద్ అభివృద్ధి కార్యక్రమాలు. ఎక్కడా జరుగని కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు రాజకీయమంచే ఏమిటో తమ పార్టీ చూపిందన్నారు.

కాంగ్రెస్‌నేతలు, కొన్ని రాజకీయ పార్టీలు కాలావధిపోయిన రాజకీయాలతో, అసత్యాంశాలతో కూడిన ఆరోపణలతో ముందుకు వస్తున్నారని ఆరోపించారు.

35ఏళ్ళ పాలనలో తాతని అమ్మారు, దేశప్రగతిని తాకట్టు పెట్టారు. అయితే తెలుగుదేశానికి జాతి, రీతి, నీతి ఒక్కటే నన్నారు.

"సొంతలాభం కొంత మానుకో
దేశమంటె మట్టి కాదోయ్..." అని ముగించారు.

వేదికపై మహిళా సంక్షేమశాఖ డైరక్టర్ ఆర్. జానకికొండపి, కలెక్టర్ శ్రీ జన్నత్‌హుస్సేన్, మంత్రులు శ్రీ కోడెల శివప్రసాదరావు, శ్రీ కె.ఆర్. పుష్పరాజు వున్నారు.

తొలుత ముఖ్యమంత్రి పావలావడ్డీ పథకం జిల్లాఅధికారిణి శ్రీమతి బ్రహ్మావతి, ప్రాంగణం అధికారి శ్రీమతి ప్రమోదినీ రాణి స్వాగతం పలుకాడు.

భవనాలనముదాయాలను ఆయన పరిశీలించారు. ఒక చెట్టునునాటి నీడపోశారు. తర్వాత 17ఎకరాలతో విద్యాభవన్ నిర్మించిన ఉద్యోగినుల హాస్టల్ భవనాన్ని ప్రారంభించగా, మంత్రి శ్రీ పుష్పరాజు జ్యోతి వెలిగించారు.

పార్లమెంటుసభ్యులు శ్రీ నిళ్ళంకరరావు వెంకటకృష్ణం, శ్రీ పడ్డి శోభనాద్రీశ్వరరావు, తెలుగుదైనందినాయకులు డాక్టర్ యలమంచిలి శివాజీ, శ్రీ జంపని వెంకటాయుడు, శాసనసభ్యులు మాజీమంత్రి శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణ, శ్రీ ఎం.ఎస్.కోటేశ్వరరావు, డాక్టర్ కొడాలి వీరయ్య, సంగంజైరి చైర్మన్ శ్రీ కొల్లా వీరయ్యచౌదరి, శ్రీమతి అడపా పద్మ, వల్లూరి సుబ్బారావు, ఉగ్గిరాల దానారావు, కౌన్సిలర్ హరిశ్చంద్రరావు, శ్రీమతి వెంకటమహాలక్ష్మి, సుందరరంజాబు తదితరులు పాల్గొన్నారు.

పూర్ణకుంభంతో స్వాగతం

ప్రాంగణం వద్ద ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం లభించింది. మహిళా సంక్షేమ శాఖ జిల్లాఅధికారిణి శ్రీమతి బ్రహ్మావతి, ప్రాంగణం అధికారి శ్రీమతి ప్రమోదినీ రాణి స్వాగతం పలుకాడు.

భవనాలనముదాయాలను ఆయన పరిశీలించారు. ఒక చెట్టునునాటి నీడపోశారు. తర్వాత 17ఎకరాలతో విద్యాభవన్ నిర్మించిన ఉద్యోగినుల హాస్టల్ భవనాన్ని ప్రారంభించగా, మంత్రి శ్రీ పుష్పరాజు జ్యోతి వెలిగించారు.

పార్లమెంటుసభ్యులు శ్రీ నిళ్ళంకరరావు వెంకటకృష్ణం, శ్రీ పడ్డి శోభనాద్రీశ్వరరావు, తెలుగుదైనందినాయకులు డాక్టర్ యలమంచిలి శివాజీ, శ్రీ జంపని వెంకటాయుడు, శాసనసభ్యులు మాజీమంత్రి శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణ, శ్రీ ఎం.ఎస్.కోటేశ్వరరావు, డాక్టర్ కొడాలి వీరయ్య, సంగంజైరి చైర్మన్ శ్రీ కొల్లా వీరయ్యచౌదరి, శ్రీమతి అడపా పద్మ, వల్లూరి సుబ్బారావు, ఉగ్గిరాల దానారావు, కౌన్సిలర్ హరిశ్చంద్రరావు, శ్రీమతి వెంకటమహాలక్ష్మి, సుందరరంజాబు తదితరులు పాల్గొన్నారు.

తె.దే. హుకుం ఖాతరు చేయని అధికారుల సస్పెన్షన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ డిశంబరు 27 : తెలుగు దేశం పార్టీ ముఖ్యులు చెప్పినట్లు వినక పోతే, రాష్ట్రంలో ఐ.ఎ.ఎస్. అధికార్లను సస్పెండ్ చేస్తున్నారనీ, శ్రీఎన్. కె శారయ్య సస్పెన్షన్ ఇందుకుచక్కని నిదర్శనమని మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

శారయ్య నిజాయితీగలవారనీ, మృదుస్వభావంగల అధికారుడంటే ఒకరనీ, గతంలో ఆగ్రో ఇండస్ట్రీస్ ఎమ్.డి.గా ఆయన వున్నప్పుడు అక్రమాలు జరిగాయనే పేరుతో సంజాయిషీ కూడా అడగకుండా ఆయనను సస్పెండ్ చేశారని శ్రీ శ్రీనివాసులురెడ్డి విలేకరులకు చెప్పారు.

రు. 20 లక్షల నష్టం రావడానికి ఆయన దాధ్యుడని ఆరోపించారనీ, వాస్తవానికి అటువంటి నష్టం లేకపోయినా సస్పెండ్‌చేసి 4 నెలలపాటు మానసిక చిత్రవధకు గురిచేశారని, ఆయన చెప్పారు. ఆ తర్వాత హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తిని విచారణకు నియమించి ఆరోపణకిడుజాపులేదనీ,ఆయనను సస్పెండ్ చేయడానికి కారణం నష్టం కాక మరొకటి వుందని ఆయనతెలిపారు.

శ్రీ శారయ్య రాష్ట్ర లాటరీలు, చిన్న మొత్తాల పొదుపు కమిషనర్‌గా వున్నప్పుడు, ప్రైవేటు లాటరీలకు లైసెన్స్ ఇవ్వాలని హత్తిడితేగా, ఆయన అంగీకరించలేదనీ, దానితో ప్రైవేటుసంస్థలకు, పారిశ్రామికవేత్తలకు లైసెన్సు ఇచ్చేందుకు రాష్ట్ర లాటరీలను రద్దుచేశారని ఆయన అన్నారు.

అయితే ఈ నిర్ణయానికి గౌరవం కల్పించేందుకు, ప్రజాడబ్బును జూదం నుంచి రక్షించేందుకు లాటరీలను రద్దు చేసామని ముఖ్యమంత్రి ప్రకటించారని అయితే లైసెన్స్‌కోసం డబ్బు ఇచ్చిన వాడు అయావపై వత్తిడితేగా అందుకనువుగా మంత్రివర్గ తీర్మానాన్ని మార్పు చేయించారని ఆయన తెలిపారు.

మండల, జిల్లాప్రజాపరిషత్ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రికి ప్రచారం చేసేందుకు, సమాచారశాఖ కమిషనర్ ముఖ్యమంత్రి కంటే పోటాలో ఆడ లక్షల రంగుల పోస్టర్లను ముద్రించారని, అందుకైన వ్యయాన్ని చెల్లించాలని సమాచారశాఖకమిషనర్ శ్రీ సౌరయ్యను కోరగా, ముద్రించమని తమశాఖ కోరలేదు కాబట్టి చెల్లించమని ఆయన తెలిపారని అన్నారు.

శ్రీ రామారావు ప్రచారం కోసం ఉపయోగించడానికి సమాచారశాఖ కమిషనర్, తెలుగు సమాచార ప్రత్యేక అధికారైన శ్రీ సైదులు రు 25లక్షల అడ్వాన్స్ ఇవ్వాలని కోరినప్పుడు కూడా శ్రీ సౌరయ్య నిరాకరించారనీ, దీనితో ఆగ్రహించి సంజాయిషీ మెమో కూడా ఇవ్వకుండా ఆయనను సస్పెండ్ చేశారని తెలిపారు.

శారయ్యపైగల ఆరోపణల విచారణకు నియమించిన రిటైర్డ్‌న్యాయమూర్తి శ్రీ కృష్ణారావు ఆరోపణ నిరాధారమైనదని తేల్చడమేకాక కనీసం ఒక కానిస్టేబుల్‌కోసూడా చేయకూడని విధంగా 25 ఏళ్ళనిబద్ధతల, సర్వీసుగల ఒక ఐ.ఎ.ఎస్. అధికారిని సస్పెండ్ చేశారని వ్యాఖ్యానించారని తెలిపారు.

ఐ.ఎ.ఎస్. అధికారులు నిజాయితీగా, స్వేచ్ఛగా పనిచేయాలని కేంద్ర ప్రభుత్వం అభిలషిస్తుంటే శారయ్య కేసును సమగ్రంగా విచారణ చేసి దోషులను శిక్షించాలని శ్రీ శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు.

ఎం.ఆర్.ఓ లలో అవినీతి పెరిగింది

పాలకొల్లు, డిశంబరు 27 : ప్రతి నష్యుడూ అతి జాగ్రత్తగా శ్రద్ధ తీసుకొని అవినీతి నిర్మూలనకు కృషి చేయాలనీ, మండల రెవిన్యూ అధికారులు అవినీతి పెచ్చు పెరిగిపోయినందున వెంటనే పై అధికారులు అవినీతి నిర్మూలనకు తమకు ప్రత్యేకరించాలని ఇక్కడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సమావేశానికి పాలకొల్లు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శ్రీ వేగేశ్న దుర్గరాజు అధ్యక్షత వహించారు.

మాజీ రెవిన్యూమంత్రి శ్రీనివాసులు రెడ్డి ఎస్.టి.ఆర్ మీద అరాంధాలు వేస్తున్నారనీ, అది సరియైనది వద్దతి కాదని సమావేశంలో తీర్మానించారు. మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు.

పాలకొల్లు మండలం తెలుగుదేశంపార్టీ కార్యదర్శి శ్రీ రెడ్డి సత్యనారాయణమూర్తి, పదవుడు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. (నవా)

పోడూరు మండలంలో కొబ్బరి మొక్కలపంపిణీ

పాలకొల్లు, డిశంబరు 27 : ఈనెల 20వ తేదీన పోడూరు మండల ప్రజాపరిషత్ ఏరియాలోని 1987-88 సంవత్సరమునకు షెడ్యూల్డు కులముల కార్యాచరణ పథకము క్రింద 2442కొబ్బరి మొక్కలు 176లబ్ధిదారులకు పోడూరు మండలాధ్యక్షుడు శ్రీ కొల్లా రామారావు పంపిణీ చేశారు.

వీటిలో గుమ్మలూరు గ్రామమునకు 978 కొబ్బరిమొక్కలు 58 మందికి, పెనుమదంగ్రామమునకు 582మొక్కలు 55మందికి,పోడూరునకు686మొక్కలు 59మందికి, కవిటంపకు 196మొక్కలు 13మందికి పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి శ్రీ యం. నాగేశ్వరరావు పాల్గొన్నారు. (నవా)

భాగవత ప్రాశస్త్యం

కోవెలకుంట్ల సాహితీ, సాంస్కృతిక సంస్థ "కళాకుసుమ్పతి" ఆధ్వర్యాన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కవినుధారక శ్రీ రాజన్న కవినాదు భాగవత ప్రాశస్త్యమును గురించి ఉపన్యసించారు.

సంస్థ అధ్యక్షులు డా॥ రామిరెడ్డి, సహజ పండితులు పోతనామాత్యుడు నిమిత్తమాత్రుడుగా భాగవత కథాసుధను గురించిందరని వివరించారు.

శ్రీ వి. శ్రీరాములుగారు ముఖ్య అతిథిని సత్కరించడం చేశారు.

సంస్థ తరపున శ్రీ వి. అంకిరెడ్డిగారు కవిని దుళ్ళాలువతో సన్మానించారు.

శ్రీ వి. రామశేషయ్య వందన సమర్పణ చేశారు.

31న ఎం.జి.ఆర్. వారసుని ఎన్నిక

మద్రాసు, డిశంబరు 27 : స్వర్గీయ ఎం.జి. రామచంద్రన్ స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకునేందుకు అధికారపక్ష అన్నాడిఎంకె మున్నేత్ర కడగం (ఎ.ఐ.ఎ.డి.ఎం.కె.)లెజిస్లేచర్ పార్టీ ఈ 31న యిక్కడ సమావేశమవుతుంది.

నాయకుని ఎన్నికపై పార్టీలోని వివిధ వర్గాలు తీవ్ర సమాలోచనలు చేస్తున్నాయి. శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్ సీనియర్ మంత్రి కనుక యిప్పుడున్న పరిస్థితుల్లో ఏర్పాటే కొనసాగగలదని కొంతమంది భావిస్తున్నారు.

స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆర్.ఎం. వీరప్పన్ వైపు కొంతమంది శాసనసభ్యులు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది.

మూడవ వర్గం కుమారి జయలలిత పట్ల సుముఖత వ్యక్తంచేస్తున్నది.

గిరిప్రసాద్‌పై ముఖ్యమంత్రి విరుచుకుపడడం సబబేనా

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 27 : శ్రీ ఎన్.టి.ఆర్. రాష్ట్రాన్ని పాలించేనైతిక హక్కు కోల్పోయినందున ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని వి.ప్రి.ఐ. నాయకుడు శ్రీ గిరిప్రసాద్ చేసిన డిమాండు కు ముఖ్యమంత్రి అసహనం పై విరుచుకుపడడం గౌరవప్రదంగా, సబబుగా లేదని కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. రోశయ్య అన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలకో విసుగెత్తిన ప్రజలుగాని, రాజకీయ పార్టీలుగాని ప్రభుత్వ విధానాలను విమర్శించి, రాజీనామా చేయమని కోరే హక్కు వున్నదనే విషయం శ్రీ ఎన్.టి.ఆర్.కు తెలియక పోవడం విచారకరమని శ్రీ రోశయ్య అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఆయన పార్టీ కేంద్రంలోగల రాజీవ్‌గాంధి ప్రభుత్వాన్ని రాజీనామా చేయమని ఎన్నిసార్లు కోరలేదు ? అలా కోరేహక్కు ఒక్క తెలుగుదేశంపార్టీకి, దక్షత మాత్రమే వుందని కోరడం శ్రీరామారావుకు వున్న అహంకారాన్ని మరోసారి రుజువు చేస్తుందని శ్రీ రోశయ్య విమర్శించారు.

'ప్రజల ఆస్తికి ధర్మకర్తలం'

నర్సరావుపేట, డిశంబరు 27 : పుట్టుపట్టిన, చేపట్టిన, దగాచేసిన రాజకీయవాదులు చేయు నిరాధారమయిన ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని, తాము ప్రజాసేవకే అంకితమైనామని నర్సరావుపేటలో మోటారు రవాణా వ్యవస్థ నూతన ప్రాంగణానికి ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్.టి.రామారావు ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

గతంలో 7 జిల్లాలలో ఆర్. టి. సి. వారు జాతీయంచేసిన 6,500 బస్సులు నడవగా ఈ మూడు సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం వారు మిగిలిన అరు జిల్లాలలో కలిపి 10,800 బస్సులను నడుపుతూ ఇవ్వడం అభివృద్ధి చేశామని, ప్రజల ఆస్తికి మేము ధర్మకర్తలం మాత్రమే పని, మేము సేవచేసి, అభివృద్ధి పరచడానికి స్వతైన ప్రతినిధులుగా ఉండి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని, దగా చేయమని శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు.

తొలుత క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్.టి.సి చైర్మన్ శ్రీ ఆరేటి కోటయ్య ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంచి 1987వ సంవత్సరం ఆర్.టి.సి.కి స్వర్ణయుగమని పేర్కొంటూ 14 కోట్ల ఖర్చుతో నూతన డిపోఇను నిర్మాణంచేస్తున్నామని ఆయన వివరాలు తెలిపారు.

ముందుగా మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. విజయరామారావు మంత్రి వర్యులకు ఇతరులకు ఆదరంగా స్వాగతంపలికారు. నర్సరావుపేట పార్లమెంటరీ సభ్యుడు శ్రీ మాదాల నారాయణస్వామి, హోంశాఖ మంత్రి డా. కె. శివప్రసాదరావు, క్రీడలమంత్రి శ్రీ పువ్వరాజ్, నర్సరావుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగారావు ప్రభృతులు వేదికపై ఆసీనులయ్యారు.

ఆర్.టి.సి. చీఫ్ ఇంజనీరు శ్రీ వి. యస్. శివరామయ్య, రీజనల్ మేనేజర్ శ్రీ ఎ. జగదీష్‌ప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్రీ జన్నత్ హుస్సేన్, డి. యస్. పి. శ్రీ బలవీందర్‌సింగ్, కొందరు శాసన సభ్యులు, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు జిల్లాలోని ముఖ్యఅధికారులు, రాజకీయ నాయకులు టి.వి.సి శ్రీ ఆనంద్‌కుమార్‌తో పాటు అనేకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నర్సరావుపేటలో ఈ డిపో సంవత్సరం క్రిందటే అన్ని హంగులతో సిద్ధమై ఉన్నప్పటికి, నేడు ప్రారంభోత్సవానికి నోచుకున్నది.

తొలుత మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. విజయ రామారావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సరావుపేట డిపోనుంచి విలకలూరిపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, విసుకొండ రోడ్లు రద్దీగా ఉన్నాయని అదనపు బస్సులు వేయుటకు చీరాల ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటుచేయుటకు అంగీకరించారు. (వి)

ఎన్.టి.ఆర్.పై రాళ్లు

గుంటూరు, డిశంబరు 27 : ముఖ్యమంత్రి శ్రీ రామారావు శనివారంనాడు గుంటూరు పర్యటనలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనకు ఎదుర్కొనవలసి వచ్చింది. టాపులేని జీపులో మంత్రులు శ్రీ కోడెల శివప్రసాదరావు, శ్రీ పువ్వరాజుంతో ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఆర్. టి. సి. బస్టాండ్ నుండి వస్తున్న సమయంలో జిన్నాటవర్ వద్ద ముఖ్యమంత్రిపై రాళ్ళు పడ్డాయి.

ఈ సందర్భంగా పలుచోట్ల ఎన్.టి.ఆర్. రిప్టిబొమ్మలు దగ్ధంఅయినాయి. కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ళువేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

ఉదయం 12 గంటలకు జరగవలసిన బహిరంగసభ సాయంత్రం 4-30 కు ప్రారంభమైంది. 12గంటల సమయంలో కేవలం వెయ్యిమంది గూడ ప్రజలురాకపోవడంతో అధికారులు ఆందోళన చెందారు.

ఆటోనగర్‌వద్దవినతిపత్రం

ముఖ్యమంత్రి వస్తున్న సమయంలో ఆటోనగర్‌వద్ద ముఖ్యమంత్రిని ఆపి ఒక వినతిపత్రం సమర్పించారు.

ఆటోనగర్ కార్యదర్శి శ్రీ పి.సూర్యనారాయణ, లారీఓనర్స్ కార్యదర్శి శ్రీ ఉగ్గిరాల దానారావు సమర్పించిన వినతి పత్రంలో ఆటోనగర్ అభివృద్ధిచేయాలని, వసతులు కల్పించాలనికోరారు. (వి)

కాంగ్రెసు ఉపఎన్నికలు: మహేశ్వర్ జోస్యం

హాంకొల్లు, డిశంబరు 27 : అసెంబ్లీకి జనవరి 20న శ్రీకాళహస్తి, వాయల్పాడు నియోజకవర్గంనుండి జరుగనున్న ఉపఎన్నికలలో కాంగ్రెస్(ఐ) అభ్యర్థులు గెలవడం ఖాయమని ప్రఖ్యాత జోతిష్కులు ప్రొ॥ సచ్చిదానంద మహేశ్వర్ తెలియజేస్తున్నారు.

వీరు గుంటూరు జి.ప్రజాపరిషత్ అధ్యక్షుని ఎన్నిక పరిశీలిస్తూ, తాడేపల్లిగూడెం,అసెంబ్లీ ఉపఎన్నిక పరిశీలిస్తూ గురించి ముందుగా బచ్చితంగా జోస్యం చెప్పి వున్నారు.

పొమ్మనటం పాడికాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 27 : తనను రాజీనామా చేయమని అడగడం అప్రజాస్వామికమని ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు పేర్కొన్నారు.

గుంటూరుజిల్లాలో ఒకరోజు పర్యటనకు వెడుతూ, ఇక్కడ గన్నవరం విమానాశ్రయంలో తనను కలసిన పత్రికల వారితో కొద్దిసేపు మాట్లాడారు.

శ్రీ రామారావు రాజీనామాచేసి, పార్టీ నాయకుడిగా వేరొకరిని తెలుగుదేశం శాసనసభపక్షం ఎన్నుకోవాలని వి.ప.ఐ. రాష్ట్రకార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాద్ ప్రకటనను పత్రికలవాడు ప్రస్తావించగా తనను రాజీనామాచేయమని అడగడానికి ఆయనెవరు, ఆయనకు ఏమి హక్కు వుంది అని శ్రీ రామారావు ప్రశ్నించారు.

ఆయన (గిరిప్రసాద్) వి.ప.ఐ.కి చెందినవాడు. వాళ్లవ్యవహారాల్లో తగు జోక్యం చేసుకోవలసిలేదు, రాజీనామా చేయమని అడిగే హక్కు ఆయనకెక్కడిది అని శ్రీ రామారావు అన్నారు.

లోగడి మిత్రపక్షాలలో తిరిగి సయోధ్యకు ప్రయత్నిస్తున్నారు. కదా అని ప్రశ్నించగా తాము శత్రువులంకాదని, మిత్రులమేనని ఆయన అన్నారు.

వి.జె.పి. కలుసుకోవట్లు లేదుకదా అనగా, రాష్ట్రస్థాయిలో మిత్రపక్షాలమేనని, గతంలో అన్నిసీట్లు పొత్తువల్ల గెలిచినవేనని, మిత్రపక్షాలకలసి గెలుచుకొన్నాయనీ శ్రీ రామారావు అన్నారు.

శ్రీమతి సోనియా శ్రీ ఉపేంద్రను హెచ్చరించడాన్ని గూర్చి ప్రస్తావించగా, తాను ఆ విషయంపై వ్యాఖ్యానించదలచుకోలేదని, తాను ఆ సమయాన ఆక్షణంలో అక్కడ లేనని ఆయన అన్నారు. ఏం చేస్తారో వాళ్ళకే వదిలేద్దాం అనిలని శ్రీ రామారావు అన్నారు.

ఫిబ్రవరి2న త్రిపుర,మేఘాలయఎన్నికలు

న్యూఢిల్లీ, డిశంబరు 27 : త్రిపుర, మేఘాలయ రాష్ట్ర అసెంబ్లీలకు 1988 ఫిబ్రవరి 2న ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల సంఘం శనివారంనాడు ప్రకటించింది.

ఈ ఎన్నికల ద్వారా ఓటర్లు ఆ రెండు రాష్ట్రాలకు కొత్త అసెంబ్లీలను ఎన్నుకుంటారు.

ఈ ఎన్నికల తేదీని ప్రకటిస్తూ, ప్రధాన ఎన్నికల కమీషనర్ శ్రీ ఆర్. వి.ఎస్. పేరిశాస్త్రి, రెండు రాష్ట్రాలలోను ఒకరోజు మాత్రమే పోలింగ్ జరుగుతుందని తెలియజేశారు.

త్రిపుర అసెంబ్లీ పదవీకాలం 1988 ఫిబ్రవరి 8 రోజు, మేఘాలయ అసెంబ్లీ పదవీకాలం 1988 మార్చి 7 న ముగిస్తున్నందున ఈ ఎన్నికలు నిర్వహించబడుతున్నాయి.

ఈ ఎన్నికలు సంబంధించిన నోటిఫికేషన్ల స్వీకరణ జనవరి 2 న ప్రారంభమవుతుంది. నామినేషన్ల దాఖలుకు జనవరి 9 ఆఖరు తేదీగాను, పరిశీలన 11వ తేదీగాను, నామినేషన్ల ఉపసంహరణ జనవరి 13 గాను నిర్ణయించారు.

ఈ ఎన్నికల తతంగమంతా ఫిబ్రవరినాటికి పూర్తవుతుంది.

పార్లమెంటు ఉపఎన్నికలు అసాధ్యం

వచ్చే ఏడాదిమార్చిలోగా అలహాబాద్ సహా ఎనిమిదిపార్లమెంటరీనియోజకవర్గాల ఉపఎన్నికలు సాధ్యంకాదని కమీషనర్ శ్రీ శాస్త్రి శనివారం విలేఖరులకు తెలియజేశారు.

దుర్భిక్షంవల్ల నెలకొన్నపరిస్థితితోపాటు శాంతిభద్రతల పరిస్థితి దృష్ట్యాఅలహాబాద్ పరి నియోజకవర్గాల ఉపఎన్నికలు జరిపించటం యిప్పుడు సాధ్యంకాదని ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలు ఎన్నికల సంఘానికి తెలియజేశాయని ఆయన వివరించారు.

శ్రీ ఎం.జి. రామచంద్రన్ మృతివల్ల ఏర్పడిన ఖాళీ సహా వివిధ రాష్ట్రాలలో 13 అసెంబ్లీ నియోజకవర్గాల స్థానాలను కూడా భర్తీ చేయవలసివుందని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

వి. పి. సింగ్-హెగ్డే మధ్య గూడుపుఠాణి

[illegible]

నవత

రోడ్ ట్రాన్స్‌పోర్టు
రెగ్యులర్ పార్శిల్ సర్వీస్

పోస్టు బాక్స్ నం. 912
పాత చెక్ పోస్టు జంక్షన్: బందరురోడ్
విజయవాడ-520007
ఫోన్: 52125, 52663

ఇప్పటికి 234 కేంద్రములలో నిర్వహించబడుచున్న మా రెగ్యులర్ పార్శిల్ సర్వీసు త్వరలో రం॥ దిగువ కేంద్రములలో కూడా ప్రారంభించబడుచున్నది.

విశాఖపట్నం జిల్లా
పెందుర్తి
కృష్ణాజిల్లా
బంటుమిల్లి
గుడ్లవల్లేరు
కంచికచర్ల
గుంటూరు జిల్లా
మాచర్ల
దాచేపల్లి
గురజాల
ఫిరంగిపురం
పెదనందిపాడు
భాజిపాలెం
కర్లపాలెం
నెల్లూరు జిల్లా
తడ
పొదలకూరు

చిత్తూరు జిల్లా
పలమనేరు
బి.కొత్తకోట
ములకల చెరువు
కలికిరి
వాయల్పాడు
కలకడ
కడప జిల్లా
గాలివీడు
కొండాపురం
సింహాద్రిపురం
కమలాపురం
మహబూబ్‌నగర్ జిల్లా
అచ్చంపేట
కల్వకుర్తి
పెబ్బేరు

అనంతపురం జిల్లా
పెనుకొండ
తనకల్లు
గుత్తి
పామిడి
కనేకల్
కర్నూలు జిల్లా
పత్తికొండ
నల్గొండ జిల్లా
దేవరకొండ
నరంగల్ జిల్లా
మరిపెడ
ఖమ్మం జిల్లా
డోర్నకల్
మెదక్ జిల్లా
సంగారెడ్డి
తూప్రాన్

వ్యాపారాభివృద్ధియందు ఆసక్తిగలిగి తగిన ధరావత్తు కట్టగలిగిన వారివద్ద నుండి కమీషన్ పద్ధతిపై ఏజంట్లుగా పనిచేయుటకు 10-1-1988 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి

చెక్‌పోస్టు సర్వీస్ నడుపుచున్న ఏకైకసంస్థ

భూసేకరణ ప్రకటన

జిల్లా కలెక్టరువారి కార్యాలయం, శ్రీకాకుళం

లేఖా. సంఖ్య 626/87, సా. సం.5/తేది 12.12.1987

1923 సంవత్సరపు38వ చట్టము మరియు 1984 సంవత్సరపు 68వ చట్టములచే సవరించబడిన 1894 వ సం.పు భూసేకరణ చట్టము నెమను 4 క్రింద, 1976వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 22వ చట్టము ననుసరించి ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన శ్రీకాకుళంజిల్లా, నీరంపేట మండలం,మర్రిపాడు గ్రామములోవున్న భూమి నిమిత్తంప్రజాహితకార్యమంటు అంటే బలహీనవర్గములవారికి యిండ్లస్థలములు కల్పించునిమిత్తంఅవసరం అయినట్లు శ్రీకాకుళం జిల్లాకలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ) చట్టము 1923వ సంవత్సరపు 38వ చట్టము ద్వారా సవరించిన విధంగా ఉంటే 1894వ సంవత్సరపు భూసేకరణ చట్టము 4వ విభాగము (1)ఉపవిభాగంలోని నిబంధనలమేరకు అవసరం గురించి అందుకు సంబంధించిన వారందరికి ఎరుకనిమిత్తం యిందు మూలముగా నోటీసు యివ్వడమయినది. శ్రీకాకుళం జిల్లాకలెక్టరువారు చట్టములోని 4వవిభాగపు (2)వ ఉపవిభాగముద్వారా లభ్యమైనఅధికారాలను వినియోగించేందుకు నీరంపేట మండల రెవిన్యూఅధికారివారికి,ఆయన నిబ్బందికి, పనివారికి యిందుమూలముగా అధికారము యిస్తున్నారు.

ఈ భూములు అత్యవసరముగా ప్రజా ప్రయోజనమునకై కావలసియున్నందున పై 17 (4) నెనుసరించి నెక్షను 5 (ఎ) నిబంధనలు సదరు భూములు అధిగ్రహణకు వర్తించవని శ్రీకాకుళంజిల్లా కలెక్టరువారు ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం మండలం : నీరంపేట గ్రామము : మర్రిపాడు

పర్వేనెం. మరియు భూమియొక్క సబ్‌డివిజన్.వర్గీకరణ నెంబరు	అనుభవదారునిపేరు	విస్తీర్ణము ఎ. హె.
222/1రా స.పుంజ	1) నెయిగాపులు అప్పలస్వామినాయుడు	0-78-5
	2) మజ్జి విశ్వనాథం	
	మొత్తము :	0-78-5

(సం) ఎస్. చెల్లప్ప,
కలెక్టరు, శ్రీకాకుళం.

తెలుగుసమాచారం: Ro.No.1-125/SKL/Advt.I/C1/87/21-12-87
Ref. Rc No.227/87SW5, dt. 15-12-1987 of the Dy. Director, Social Welfare, Srikakulam.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము సమస్త ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

చిన్న జిల్లాలే ప్రజలకు మేలు

1952 డిశంబర్ 15 న పొట్టి శ్రీరాములుగారు-ఆంధ్రరాష్ట్ర సాధనకోసం ఆత్మార్పణం చేశారు. 1953అక్టోబరు1న కర్నూలు ముఖ్య పట్టణంగా ఆంధ్ర రాష్ట్రమూ, ఆ తరువాత 1956 నవంబరు 1 న తేదీన "ఆంధ్రప్రదేశ్" రాష్ట్రమూ అవతరించాయి. అప్పుడు కేవలం భాషా ప్రాంతాలను అనుసరించి రాష్ట్రాల విభజన జరిగింది అందువలన కొన్ని రాష్ట్రాలు మరీ పెద్దవిగాను మరి కొన్ని రాష్ట్రాలు చిన్నవిగాను ఏర్పడ్డాయి.

లోకోక్తి వైశాల్యం అనాదే సమాన వైశాల్యంగల 50 రాష్ట్రాలుగా ఈ దేశాన్ని రూపొందించుకున్నట్లయితే పరిస్థితి మరోరకంగా ఉండేది పరిపాలన వికేంద్రీకరణ అనే గొప్ప నినాదం ఆ తరువాత బయలుదేరింది. రాష్ట్రంలోని ఆ మూలనున్న వ్యక్తి ఈమూలకు ప్రయాణం చేయటానికి, కనీసం రాజధాని నగరం చేరుకోటానికి రోజులు పడుతున్నది. మారుమూల గ్రామం నుండి కనీసం జిల్లా కేంద్రానికి వెళ్ళి తిరిగి అదేరోజు ఇంటికి చేరుకోలేనంత పెద్ద జిల్లాలూ ఉన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పరిపాలనను ప్రజల ముంగిళ్ళలోకి తీసుకుపోవాలనే ఉద్దేశంతో 324 మండలాలుగా విభజించి, 305 తాలూకాలను రద్దుచేసి 1104 మండలాలను ఏర్పాటు చేసింది. అందువలన కనీసం తాలూకా స్థాయి పరిపాలనా కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ప్రజల చేరువకు వెళ్ళాయి

అయితే జిల్లాల సంఖ్యను పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దగా ఆసక్తి చూపినట్లుకన్పించింది. ప్రకాశం, రంగారెడ్డి, విజయనగరం అనే మూడు కొత్త జిల్లాలను మాత్రమే గత 31 ఏళ్ళలో ఏర్పాటు చేయగలిగాడు. ఇదేకాలంలో 37 జిల్లాలతో ప్రారంభమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఈనాడు 57 జిల్లాలను రూపొందించుకోగలిగింది. ఉత్తరప్రదేశ్‌లో ని జిల్లాల సగటు వైశాల్యం కేవలం 5165 చదరపు కిలోమీటర్లు ఉంటే, మన రాష్ట్రంలో అది 12 వేల చదరపు కిలోమీటర్లు ఉంది. చిన్న జిల్లాలవల్ల ఎక్కువమంది ఐ. ఎ. ఎస్, అధికారులు ప్రజలకు చేరువగా ఉండి ప్రభోపయోగ కార్యక్రమాలు నిర్వహిస్తారు, పరిశ్రమలు రాజధాని నగరంలో కేంద్రీకరించకుండా అన్ని జిల్లాలకు విస్తరించి స్థానిక ప్రజలకు ఉపాధి దొరికినందు వలన వట్టలాలకు వేదన వలస తగ్గుతుంది.

వైశాల్యక్రమాన్ని బట్టి చూస్తే మన రాష్ట్రంలో 15 జిల్లాలు 10 వేల చదరపు కిలో మీటర్ల కంటే పెద్దవిగానే ఉన్నాయి. మన రాష్ట్రంలోని జిల్లాల పరిస్థితి ఈ క్రింది విధంగా ఉంది :-

జిల్లా	వైశాల్యం (చదరపుమీ)
1. హైదరాబాదు	217
2 శ్రీకాకుళం	5837
3 విజయనగరం	6539
4. రంగారెడ్డి	7493
5. పశ్చిమగోదావరి	7780
6. నిజామాబాదు	7969
7. కృష్ణా	8734
8 మెదక్	9865
9. తూర్పుగోదావరి	10940
10. విశాఖపట్టణం	11161
11. గుంటూరు	11371
12. కరీంనగర్	11824
13 వరంగల్	12875
14 నెల్లూరు	13058
15. పర్గాంజ	14242
16. కడప	15356
17. చిత్తూరు	15763
18. ఖమ్మం	15866
19 అదిలాబాదు	16133
20 ప్రకాశం	17620
21 మహబూబ్‌నగర్	18419
22 కర్నూలు	18799
23 అనంతపురం	19125

మనరాష్ట్ర వైశాల్యం2,75,068 చ.కి.మీటర్లు ఉంది. రాష్ట్రాన్ని ఒక సమాన వైశాల్యం గల జిల్లాలుగా విభజించిన ఒక్కొక్క జిల్లా 11960 చ.కి.మీ ఉంటుంది. అలాకాకుండా దేశపు వగటు అయిన 7500 చ.కి.మీ గల జిల్లాలు అయితే మనరాష్ట్రంలో 37 వస్తాయి కనీసం ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా ప్రకటించినా మన రాష్ట్రానికి 42 జిల్లాలు వస్తాయి మనరాష్ట్రం అంటే కేవలం 19343 చ.కి.మీ. (అనంతపురం అంత) ఎక్కువ వైశాల్యంగల ఉత్తరప్రదేశ్‌లో ఈనాడు 57జిల్లాలు 85 లోక్‌సభ నియోజక వర్గాలు ఉన్నాయి.

అయితే పార్లమెంటు నియోజకవర్గాలు జనాభా సంఖ్యను బట్టి కేటాయించబడతాయి గనుక ఈవిషయంలో మన రాష్ట్ర నాయకులు ఏమీ చేయలేరు. కాని జిల్లాల సంఖ్యను పెంచకోటానికి వారికి అధికారం ఉంది. ప్రతి పార్లమెంటు నియోజక వర్గాన్ని ఒక జిల్లాగా చేయలేక పోయినప్పటికీ కనీసం వదిచేల చదరపు కిలోమీటర్ల లోపు వైశాల్యం గల 30 జిల్లాలుగానైనా రాష్ట్రాన్ని వర్గీకరించవచ్చు రాష్ట్ర వ్యాప్తంగా మరో 96 మండలాలను ఏర్పాటుచేసినట్లయితే మొత్తం 1200 మండలాలు అవుతాయి. ఒక్కొక్క జిల్లాకు 40 మండలాలు కేటాయించినట్లయితే సమాన వైశాల్యం గల 30 జిల్లాలు ఏర్పాటవుతాయి.

రాష్ట్రప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం, ప్రజల సౌఖ్యం కోసం మరో ఏడుజిల్లాలు ఏర్పాటుకు పడుతు దిగిందాలి!

— నూర్‌బాష రహంతుల్లా



అవకతవకల ఫలితం

1987 జూలైలో జరిగిన ఆల్ ఇండియా ప్రీ మెడికల్ టెస్ట్‌లో ఆంధ్రప్రదేశ్‌లో పరీక్షకు కూర్చున్న గవర్నమెంటు ఐ.టి.ఐ పరీక్ష ప్రైవేటు ఐ.టి.ఐ విద్యార్థుల అంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క అవకతవకల వలన నూటికి తొంభై మంది ఫెయిల్ అయినారు.

ఇందుకు కారణములు : 1) పరీక్ష పెంటర్లను ముందుగా చెప్పకుండా అకస్మాత్తుగావారియొక్క సొంత ఐ.టి.ఐ. లలో కాకుండా గవర్నమెంటు పాలిటెక్నిక్‌లోను, ప్రభుత్వ కాలేజీలలోను, పరీక్షలు నిర్వహించినారు. కొన్ని చోట్ల పేరే వూళ్లకు కూడా వంపినారు

2) ప్రశ్న పత్రము చదవ ప్రభుత్వం వారు ప్రింటు చేసినది కనుక అందులో ఇంగ్లీషు, హిందీ భాషలు ఉండుండి చాలా సంవత్సరాలుగా ఆ ప్రశ్నల పేపరును పరీక్ష హాలులో అయా ఇన్‌స్ట్రక్టర్లు తెలుగులో అనువాదము చేసి విద్యార్థులకు అర్థమయ్యే పట్లు చెబుతారు కొన్ని సందర్భాలలో ఆ ప్రశ్న పత్రము గ్లాక్ బోర్డు మీద వ్రాస్తూ తెలుగులో వ్రాయడం జరుగుతూ ఉండేది ఈ సంవత్సరము ఆ విధంగా తర్జుమా చేయనందున, కొన్ని పరీక్ష కేంద్రములు అధికారులు తర్జుమా చెప్పనందున, పిల్లలు చాలా మంది సక్రమముగా జవాబులు వ్రాయలేక పోయారు.

3) అన్సర్ పేపరు కరక్షన్‌కొరకు ఐ.టి.ఐ. విద్యార్థులు స్టాండర్డు తెలిసిన ఐ.టి.ఐ ఇన్స్ట్రక్టర్లు గాని, పాలిటెక్నిక్ లెక్చరర్స్‌గాని, లేక పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌కుగాని పంపవలసిన ప్రభుత్వ ఉత్తర్వు. కాని అలా చేయకుండా ఆన్సర్ పేపర్లు ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్స్‌కు, ప్రాంతపరిధుకు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరక్టర్లకు. నూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, గవర్నమెంటు కాలేజీ లెక్చరర్లకు పంపినందున వారికి ఐ.టి.ఐ విద్యార్థుల ఆప్టాండర్డు తెలీక అందరినీ ఫెయిల్ చేసారు

రాష్ట్ర మొత్తము మీద పాస్ అయిన వారి సంఖ్య 20 శాతమునుండి 25శాతంనెల్లూరు జిల్లాలో 10 శాతము మంది 15 శాతము వరకు పాస్ అయినారు రాష్ట్రమంతటా కొన్ని ప్రభుత్వ మరియు ప్రయివేటు ఐ.టి.ఐలలో నూరు మందికి ఒక్కరు కూడ పాస్ కాలేదు ఐ.టి.ఐలో చదువుటకు వచ్చు వారు జాస్తిగా హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులు ఆర్థికంగా దిగువన వర్గాల వారు వీరు రెండు సంవత్సరములు ట్రైనింగ్ పొంది స్టైపెండు తీసుకొని ఏదైనా గవర్నమెంటు లేక ప్రయివేటు సంస్థలో ఉద్యోగము పొంది వారి జీవన ఉపాధిని సొంతగా ఏర్పాటు చేసుకోవలెనన్న కోరికతో చేరినవారు కాని వారిని ప్రభుత్వం వారు నిర్లక్ష్యంగా ఈ విధంగా ఫెయిల్ చేయడం అన్యాయం. ఈ విషయం మంత్రిగారికి డైరెక్టరు గారికి మెమోరాండం ఎంపినాము అందులో ప్రతి విద్యార్థికి అన్ని సబ్జెక్టులలో 20 మార్కులు కలిపి కనీసం నూటికి యాభైమంది అయినా పాస్ అయ్యేటట్లు ఏర్పాటు చేయమని మంత్రి గారిని కోరియున్నాము. వారు పరిశీలిస్తామని హామీ యిచ్చినారు ఇందుకు సంబంధించి ప్రతా ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, ప్రయివేటు ఐ.టి.ఐ మేనేజిమెంటులు రాష్ట్ర వ్యాప్తముగా మంత్రి గారికి, డైరెక్టరుగారికి మెమోరాండములు పంపి 20 మార్కులు గ్రేసు మార్కులు కలుపుటకు కృషి చేయవలసి ఉంది

— నొమ్మిన సుబ్రహ్మణ్యం

డాక్టర్ కబుర్లు

అజీర్తి - 4

జీర్ణ మండలం నిర్మాణ లోపం ఏదీ లేకుండానే అజీర్తి ఏర్పడవచ్చునని, నిర్మాణ లోపం ఉన్నవారికే ఇలా వచ్చే అవకాశం ఉంటుందని గత వారం తెలియజేశాను నిర్మాణ లోపాల వల్ల వచ్చే కొన్ని అజీర్తి కారణాలను గత వారం తెలుసుకొన్నాం! ఈ వారం మిగతా నిర్మాణలోపాలను పరిశీలిద్దాం!

ఎంబైములు లోపంవల్ల చిన్న ప్రేవులలో ఆహారం సరిగా జీర్ణం కాకపోవటం జరుగుచుంది. అలాగే చిన్న ప్రేవుల గోడలలో నిర్మాణ లోపాల వల్ల జీర్ణమయిన ఆహారం లోనికి పీల్చుకోబడదు. చిన్న ప్రేవులలో ఎక్కడైనా అవరోధం కలిగినా, కడుపులో పుడుగులు ఉన్నా అజీర్తి వచ్చే అవకాశం ఎక్కువ వయస్సు మీరిన వారిలో సహజంగా ఏర్పడే రక్త నాళాల అవరోధం వల్ల ప్రేగులకి రక్త సరఫరా తగ్గి అజీర్తి ఏర్పడుతుంది.

పెద్ద ప్రేవులు-అడిక ప్రేగులకి లోనయ్యే పరిస్థితులు-నరాల ప్రేరేపణ ఎక్కువ అయి, కండరాల పటుత్వం తగ్గినప్పుడు అజీర్తి ఏర్పడే అవకాశం ఉంటుంది. ఆహారం తీసుకున్నవెంటనే కడుపుపైభాగంలో అస్వస్థత ఏర్పడుతుంది.

పెద్ద ప్రేవులలో ఏ భాగంలోనైనా స్పేస్టర్ వచ్చినప్పుడు అజీర్తిరావచ్చును.

పిత్తాశయం దీర్ఘకాలంగా వాపు చెందటం, పిత్తనాళంలోగాని-పిత్తాశయములోగాని రాళ్ళు చేరటం, స్పేస్టర్ రావటం మూలాన కూడాఅజీర్తినిస్తుంది. క్రొవ్వు పదార్థాలు జీర్ణం అవటానికి పిత్తరసం చాలా అవసరం. పిత్తాశయం రోగగ్రస్తమవటం వల్ల క్రొవ్వుపదార్థాలు జీర్ణశక్తి తగ్గి అజీర్తి లక్షణాలేర్పడతాయి.

మద్దుగా భోజనం చేసిన వెంటనే, తెరలు తెరలుగా కడుపునెప్పి వస్తూ ఉండి, మద్యపానం అలవాటు ఉన్న వారికి సెంట్రియస్ గ్రంధి వాయటం వల్ల అజీర్తి ఏర్పడే అవకాశం ఉంటుంది.

అన్నం తిన్న గర్వాత కొద్దిపాటి అస్వస్థత కలిగి, కొన్ని ఆహార పదార్థాలపట్ల విముఖత కలుగుతూ ఉంటే ప్రాంక్రియస్‌లో స్పేస్టర్ ఉందేమో తీర్మానించుకోవలసి ఉంటుంది.

గర్భిణీ స్త్రీలలో శిశువు వత్తిడివల్ల లివర్ పాడైన వారిలో కడుపులో చేరిన నీటి వత్తిడి వల్ల, స్త్రీల అండోత్పత్తి గ్రంధిలో (ఓవరీస్) కంతి ఏర్పడటం వల్ల, కడుపు భాగాలు పైకి ఎగబన్న బడి అస్వస్థత, అజీర్తి ఏర్పడే అవకాశం ఉంటుంది.

ఇలాగే అతిస్థౌల్యం ఉన్న వారికి కూడా అజీర్తి ఉంటుంది.

అడ్రినల్ గ్రంధులు, థైరాయిడ్ గ్రంధి సరిగా పనిచెయ్యకపోవటంవల్ల జీర్ణశక్తిక్షీణించే అవకాశం ఉంటుంది.

గర్భిణీస్త్రీలలో మొదటినెలలోఅజీర్తి రావటం, వికారం-వాంతులు సహజం. ఇలా ఎందుకు జరుగుతుందనే దానికి ఇంతవరకు ఆమోదయోగ్యమయిన వ్యాఖ్యానంలేదు

విటమిన్ బి-12 లోపించినప్పుడు ఏర్పడే అనీమియా (రక్తంలో హిమోగ్లోబిన్ ప్రమాణం తగ్గటం)వల్ల దీర్ఘకాలికరోగాలవల్ల అండే ఉదాహరణగా ట్యుబర్క్యులోసిస్ (క్షయ), మూత్రపిండాల వడిలనం లోపించటం (రీనల్ ఫెయిల్యూర్) మొదలయిన కారణంవల్ల అజీర్తి ఏర్పడుతుంది మూత్రపిండాల వడిలనం లోపించటంవల్ల శరీరంలోని సోడియం ప్రమాణం తగ్గటం మూలన అజీర్తి ఏర్పడుతుంది. హృదయం సరిగా పనిచెయ్యకపోయినా, లివర్ (కాలేయం) దెబ్బతిన్నప్పుడు, పాడైపోయినప్పుడు అజీర్తి ఉంటుంది.

— డాక్టర్ కె.వెంకటేశ్వరరావు

ఉత్తరకాండ

యామిజాల పద్మనాభస్వామి

సర్గ - 65

జ్ఞాత్వా పదామిషం విప్రో
మానుషం భావనం గతం
క్రోధేన మహతావిష్టో
వ్యాహర్తు ముపచక్రమే 27

పాత్రముందు కూచున్న వసిష్ఠుడు నిదానించి చూశాడు అది మాంసాహారం అని గ్రహించాడు, తెగిపొంగిన కోపముతో రాజును చూసి అన్నాడు.

యస్మాత్త్వం భోజనం రాజన్!
మమైత ద్దాతు మిచ్ఛసి
తస్మా ద్భోజన మేతత్తే
భవిష్యతి న సంశయః 28

నాకు ఈనాడు నువ్వు పెట్టిన భోజనం లాగే నీకూ భవిష్యత్తులో ఈలాటి భోజనమే అవుతుంది (బొగాక!).

వరకి ప్రక్షిప్తు సౌదాసః
తోయం జగ్రాహ పాణి
వసిష్ఠం శప్తు మారేభే
ధ్యాయైన మవారయత్ 29

ఆ మాటవిని సౌదాసుడు అలిగి వసిష్ఠుణ్ణి శపించడానికి నీరు తియ్యగా ధార్య వారించింది.

(సశేషం)

డైలీ సీరియల్

హిందోళ

కె.కె.రఘునందన

(గత సంచిక తరువాయి)

24 "నేనొప్పిన పని పరిచాను . మీరు నాకొక సహాయం చేయాలి..." చుట్టగ్గా అంది

"ఏమిటో చెప్పండి..." వీలైనంతదాకా సహాయం చెయ్యడానికి తప్పకుండా ప్రయత్నిస్తాను" ఆమె ఏమడుగుతుందోనని కుతూహలంగా చూడసాగాడు చంద్రం.

"ఇంటర్‌లో ఇంగ్లీషు . లెక్కలు ఉండిపోయాయి... అందువల్ల ఎలాగైనా వాట్ని పూర్తిచేసి ఓ క్వాలిఫికేషన్ సంపాదిద్దామనుకుంటున్నాను. మీరైతే ప్రైవేటు బాగా చెపుతారని నా విశ్వాసం . మా నాన్నగారు కూడా మీకు చెబుతానన్నారు " అని చంద్రం జవాబుకోసం చూడసాగింది

"మీ నాన్నగా చెప్పకపోతే నేను మీకు ప్రైవేటు చెప్పనన్నానా! ఈ చిన్న విషయానికి కూడా నిహారెందుకు " అని నవ్వాడు చంద్రం.

శృతి కలిపింది హిందోళ...

ఆమె దరహాసంలో వంటచెన్నెలలు కురిసాయి.

"అయితే ఎప్పటినుండి రమ్మంటారు? మీ యింటికి?" అడిగింది.

"మా యింటికా !"

"ఏం ?" విస్తుపోయింది.

"ఈ బ్రహ్మచారి కొంపకి ఓ ఆడపిల్ల ఒంటరిగా వస్తే కొంపలంటుకు పోయినట్టు కోడై కూస్తుంది సంఘం " తన మనసులో అనుమానాన్ని వ్యక్తపరిచాడు.

"ఇరవలేలో అంటారని జంకితే మనం ఏ అడుగూ ముందుకి వేయలేం! మనం ఎవర్నీ పట్టించుకోకూడదు. చిన్నప్పట్నించీ నాదిదే మన తత్త్వం !" అంది గంభీరంగా.

"అలాగైతే మీ యిష్టం" అని అంగీకారాన్ని తెలియపరిచాడు.

"ఓకే .. థాంక్యూ ! వస్తాను మంచిదినూనుని ప్రైవేటుకివస్తాను..." అని లేచింది హిందోళ.

చంద్రం గుమ్మందాకా వెళ్లారు.

11

ప్రభుత్వం ప్రకటించిన ఏజైఅయిదేళ్ళకే రిటైర్‌మెంట్ ప్రకారం వీర్రాజు ఆ నెలలోనే రిటైర్ కావలసి వచ్చింది అయితే ఈ విషయం తెలిసిన ఎవరూ చింతించలేదు

వీర్రాజు- స్టేజేవటాన్కి- నాగరాజుని హైదరాబాద్ వెళ్ళమని చెప్పినాసరే. అందుకు తాను శ్రమపడదలచుకోలేదని ఉన్న బొలం, పుట్రా చూసుకోవమని ఓ ఉచితసంహా పారేసాడు.

వీర్రాజు దిగిపోవటంతో చంద్రానికి తలమీద పెద్ద భారం తొలగినట్టు హాయిగా అనిపించింది.

ఆరోజునుంచీ చంద్రం తనొక్కడే అన్ని తరగతులకూ పాఠాలు చెప్పసాగాడు. పాఠశాలలు గతపూర్వం కొద్దిగాపున్న వాతావరణ కాలుష్యంకూడా తొలగిపోయి దీప్తివంతమైంది మంచి క్రమశిక్షణకు అలవాటుపడ్డారు పిల్లలు.

చంద్రం మంచి పేరు సంపాదించాడు.

ఆగస్టు పదిహేనులాంటి జాతీయ పర్వదినాల్లో జెండిపిల్లకు అటలపోటీలు పెట్టడం— ఆ దినాన జెండి లోధ్యమానంగా తీర్చిదిద్దటం- సాయంత్రం ఊర్లో పెద్దల సమక్షంలో బహుమతిప్రదానం జరిపించటం చేసేవాడు

ఒకసారి నవంబర్ పద్నాలుగునాడు ఉదయం పిల్లలకు బైరవనాయుడిగారి ద్వారా బహుమతులిప్పించాడు నాగరాజుని- యింకా కొద్దిమంది పెద్దల్ని ఆహ్వానించాడు.

పిల్లల్ని వరుసలో నించెట్టి మిఠాయిలు పంచిపెట్టాడు చంద్రం. హిందోళ కూడా పంపకంలో తోడ్పడింది

చంద్రం ప్రక్కప్రక్కనే హిందోళ మసలటం... చొరవగా అతని చేతిలో దిళ్ళలు తీసుకొని పంచటం . కడుపుగోలుతనంగా ప్రవర్తించటం- చూస్తున్న ప్రతిమకు కారం రాసుకున్నట్టైంది

వచ్చినప్పట్నించీ ప్రతిమను చంద్రం పల్కరించలేదు. ఈ విషయం ఆమెను దారపరచింది. ఎద ఉడికిపోయింది.

"రండి నాన్న వెళ్ళిపోదాం !" అసహనంగా అంది ప్రతిమ.

"ఉండు చంద్రం రానిమ్మా ! మాట్లాడి వెళ్ళిపోదాం !!" అంటున్నాడు నాగరాజు.

"ఆ! ఇంకా వస్తారా ఏంటి? వాళ్లేలోకంలో ఉన్నారో! చూడండి ఎలా తుళ్ళివస్తుందో ఆ కలిణంకూడుడు చూడ్డుడు దగ్గదున్న ఆ ముసలిపిసుగకూడా ఏం చలించడంలేదు!" మెటికలు విరుస్తూ అంది ప్రతిమ.

ఆమె హృదయంలో కాలాగ్ని లా అసూయ నిప్పులా నిరాశ.

కొంతసేపయ్యాక నాగరాజే చంద్రం వద్దకు నడిచాడు.

చంద్రం ఆయనని చూస్తూనే— "అన్నట్టు మరిచేపోయాను ఇదిగో తీసుకోండి" అని రెండు మిఠాయిలు తీసి నాగరాజుకి ప్రతిమకూ యిచ్చాడు

"నేనేం చిన్నపిల్లాడినా ! నా రెండుకోయ్ పిల్లలకి పంచరాదా ! ప్రతిమ యిందాకట్నించీ నీకోసం చూస్తూంది. ఎల్కరిద్దాపవి" అని నవ్వాడు నాగరాజు.

(ఇంకా వుంది)

సినిమా - సినిమా

డ్రాయరు డ్యాన్సులు

నేడు కొన్ని సినిమాలలో రేపిసను నిజ జీవితంలో జరగనంతగా చూపిస్తున్నారు. నేటి ప్రేక్షకుల్లో ఎక్కువగా డ్యాన్సుపుడు కట్ డ్రాయరులో ఉండనిదే ఆ సినిమా చూడరే ఎలామరి. ఇవన్నీ యువతమీద ఎక్కువగా ప్రభావం చూపిస్తున్నాయి. ఇటువంటి సినిమాలను తక్షణం నిర్మాతలు, ప్రభుత్వ సెన్సారు బోర్డువారు సమైక్యతగా కృషిచేసి అపు చేయాలి తప్ప ఒక్క నిర్మాతలది కాదు. ప్రేక్షకులది కూడా మనం అదరిం శతదినోత్సవాలను కారణ మౌతున్నాం కాబట్టి వీరు రిస్తున్నారు. ప్రేక్షకులు త్రిప్పికొడితే చాలా మంది సినిమాలు రావాలి అని కొందరు ఆశలో కోడ కొనుచున్నాను.

చవట శ్రీనివాసరావు



మార్గదర్శకం కావాలి

మానవాళికి విజ్ఞాన వినోదాంశం దేనికి ఎందెన కనువిందు వినిమా. అందుకనే సూక్ష్మంలో మోక్షం లక్ష్యం వ్యయంతో ప్రజలు ఆయా సుందర ప్రకృతి దృశ్యాలను, మనదేశ సంచనను, సంస్కృతిని తిలకించి ఆనంద పరవశులగుచున్నారు కానీ నేటి సినిమాలలో ఎక్కువగా సెక్స్, హింస, సస్పెన్స్, అశ్లీలపు పాటలు, ద్వంద్వార్థ మాటలు, అర్థంలేని కథలూ, ఎక్కువకథని ఆలోచనలు కలిగించే దృశ్యాలు కానవస్తున్నాయి. ఇవి యువతను తప్పదారిపట్టిస్తున్నాయి.

నవనాడు పార్థక్షర ఏర్పడవలసినప్పుడు, వినోదాంశ అంటిస్తూ ప్రజలలో స్వేచ్ఛమైన జీవనం కలిగించడంలో తప్పు వంటి పాత్రతను నిర్వర్తించాలి.

— యస్, సత్యనారాయణ

నిత్య భారతం

నీవేనా ఉపేంద్రవని
నీవేపాటి వాడివి
అని అన్నారట సోనియా
అంటే అంటుకుంది ఫోబియా !

అంతు చూస్తానని
అనలేదని కొందరు
అంటే చూస్తానని
అన్నారని మరికొందరు !

సరదాగా ఉన్నాయి
సమాచారాలు సిద్ధింపులు
సమస్యల్ని సృష్టిస్తున్నాయి
సంకుచిత భావాల ఒడ్డింపులు !

— శ్రీరమేశ

కాబోయే ముఖ్యమంత్రి ఈయనేనా ?

శ్రీ ఎం జి ఆర్. మరణంతో అణ్ణాడి.ఎం కె. వారు కోలుకుంటారా అన్నది సందేహమేనని పెక్కుమంది రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తాత్కాలిక ముఖ్యమంత్రిగా ఉంటున్న శ్రీ నెడుంచెళియన్‌కి ప్రత్యర్థుల బెడద పార్టీలోనే ఎదురు కావచ్చునట. శ్రీ వీరప్పన్, శ్రీమతి జయలలిత ఈ విషయంలో గట్టిపోటీ ఇవ్వవచ్చని ఎంతోమంది అనుకొంటున్నారు.

కీ శే. ఎం.జి.ఆర్. శ్రీమతి జయలలితను కొన్ని నెలల నుంచి దూరంగానే ఉంచినప్పటికీ శ్రీ మూపనార్ సానుభూతి ఆవిడవైపే ఎక్కువగా ఉందని కొందరు అభిప్రాయపడుతుంటే మరికొందరు కేంద్రమంత్రి శ్రీ పి. చిదంబరం ముఖ్యమంత్రి కాగలరని ఆయన పేరుని శ్రీ మూపనారే అన్యాపదేశంగా సూచిస్తున్నారని మరికొందరు అనుకొంటున్నారు.

శ్రీ ఎం జి.ఆర్. మరణవార్త విని హఠాత్తుగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని మొదలైన ప్రముఖులంతా తరలి వెళ్లడం చూస్తుంటే తమిళనాడులో కాంగ్రెస్ (ఐ) బాగా అభిమానాన్ని సంపాదించుకొని తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం కోసం ఎదురు చూస్తున్నట్లు తోస్తుందని కొంతమంది పరిశీలకులు అంటున్నారు.

ఇంతకూ ముఖ్యమంత్రి పదవి ఎవరికి చిక్కుతుందో మరి !

— నేస్తం

లేఖలు

విమర్శలు

అయ్యా, 2-11-1987 ఆంధ్రపత్రికలో ప్రచురింపబడిన కమలహాసన్ మజ్జు (తెనాలి) గారి లేఖ చదివి ఈ లేఖ వ్రాస్తున్నాను. అయనే కాదు . ఎంతోమంది టి. వి. ప్రేక్షకులు ఆంధ్రపత్రికకు గతంలో టి. వి. లో తెలుగు కార్యక్రమాలను విమర్శిస్తూ లేఖలు వ్రాశారు అందరూ తప్పనిసరిగా వ్రాస్తున్న (చేస్తున్న) ప్రధాన విమర్శ టి వి లో వాణిజ్య ప్రకటనల జోరు బాగా ఎక్కువైందని దాన్ని తగ్గించమని ఈ విమర్శచేస్తున్న వారిది అజ్ఞానమో, అవివేకమో అర్థం కావట్లేదు. దూరదర్శన్‌కు వస్తున్న రాబడిలో ఎక్కువభాగం ఈ వాణిజ్య ప్రకటనల నుండే లభిస్తుందని ఒక్కసారి వాణిజ్య ప్రకటనలను విమర్శిస్తున్న ప్రేక్షకులు గమనించవలసిందిగా మనవి. మనం ఈ మాత్రమన్నా దూరదర్శన్ కార్యక్రమాలను చూస్తున్నామంటే, అది ఆ వాణిజ్య ప్రకటనల వలనే. ఇకపోతే మిగిలిన ప్రసారాలపై వచ్చే విమర్శల్లో కొన్ని పద్విమర్శలే అయినా ఎక్కువమంది అర్థరహితమైన విమర్శలు చేస్తున్నారు గతంలో ఇందిరాగాంధీ పీటకొండ వర్యటనకు చ్చినప్పుడు పదినిమిషాలు ప్రసారం చేయవల్సిన తెలుగువార్తలు 18 నిమిషాలు ప్రసారం చేశాడు, అయినా శ్రీ గాంధీ పర్యటన విశేషాలు సరిగాచూపలేదని కాంగ్రెసునాయకులు, అధికంగా చూపారని తెలుగుదేశం నాయకులు కేంద్ర మంత్రి శ్రీ అజిత్ పాంజాకు ఫిర్యాదు చేశారు ఈ విధముగా మన హైదరాబాద్ దూరదర్శన్ ఎన్నోరాజకీయమైన ఒత్తిడులకు లోనవుతుంది. ఈ సమయంలో రెండుపార్టీల తెలుగు వార్తలు ప్రసారం చేయటం ఆశ్చర్యమౌతుంది. ప్రతివాడూ విమర్శించేవారే? దూరదర్శన్ వారి సాధక బాధకాలను అర్థం చేసుకునే వారు లేకుంటే ఎలా? సద్విమర్శలు చేస్తూ, మంచి సూచనలిస్తూ మన దూరదర్శన్‌ను మంచి ప్రసార కేంద్రంగా, నిదానంగా తయారు చేసుకోవాలి, అసహనంగా విమర్శిస్తే ఎలా? ఆలోచించండి.

ఎం రాధాకృష్ణమూర్తి, అరండల్ పేట, నర్సరావుపేట.

మనవి

అయ్యా, మా అభిమాన దినపత్రికలో నందు (తి 11 11 87) గుంటూరు పట్టణం సమస్యల నిలయం అనేవార్త వ్యాఖ్యతో ప్రచురించబడిన ఫోటోలు దాలా వాస్తవం గానమునినిపాలిటీవాడు ఆ సమస్యలన్నీ పరిష్కరిస్తారనిమనవి.

ఎం. శివాజీ, ఎం. వి. ఆర్. దాల విహార్, మోదుమూడి (గుంటూరు).

'దొంగగారూ స్వాగతం' లో కృష్ణ, విజయశాంతి

ఈ నెల 31న దొంగగారూ! స్వాగతం!!

సూపర్‌స్టార్ కృష్ణ సమర్పణలో శుభోదయ అర్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు జి.రామ్మోహనరావు దర్శకత్వంలో వై. సత్యనారాయణ (అబ్బులు) నిర్మించిన దొంగగారూ! స్వాగతం!! ఈనెల 31న విడుదలవుతుంది.

ఛలేదొంగలు, దొంగలకు దొంగ, ఘరానాదొంగ, దొంగలు జాలోయ్ దొంగలు, దొంగోచొచ్చాడు చిత్రాల్లా దొంగగారూ! స్వాగతం! చిత్రంకూడా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందన్న ఆశాభావాన్ని హీరో కృష్ణ వ్యక్తం చేసారు.

నేను కృష్ణగారి అభిమానిని ఆ అభిమానమే ఎప్పటికైనా కృష్ణగారితో ఓ సూపర్‌హిట్ చిత్రం నిర్మించాలన్న కోరిక నాలో కలిగించింది. ఇన్నాళ్ళకు నా కోరిక తీరింది. దొంగగారూ! స్వాగతం!! నిర్మాణ సమయంలో కృష్ణ గారు అందించిన సహకారాన్ని నేను ఎప్పటికీ మరచిపోలేను అన్నారు. నిర్మాత వై. సత్యనారాయణ ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ- సూపర్‌స్టార్ కృష్ణతో బ్రహ్మాండం. శాంతినివాసం వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రముఖదర్శకుడు జి. రామ్మోహనరావు దర్శకత్వంలో వినోదాత్మక కుటుంబ కథా చిత్రంగా రూపొందించిన ఈ చిత్రంలో పాటలన్నీ చిత్రం విడుదల కాకముందే పాపులర్ అవడం ఓ విశేషం.

కృష్ణ, విజయశాంతి జగ్గయ్య, సత్యనారాయణ, గిరిబాబు, నేలు, వై. విజయ, అనూరాధ, శుభలేఖసుధాకర్ అన్నపూర్ణ, కె.కె. శర్మ, మాస్టర్‌మీనాక్షి నటించిన ఈ చిత్రంలో కథ-మాటలు : సాయినాథ్, పాటలు : వేటూరి, సంగీతం : చక్రవర్తి, కెమెరా : పుష్పాంగోపీకృష్ణ, కళ : కోదండం, నృత్యాలు : సలీమ్,వైజ్ : రాజు, కూర్పు : నాగేశ్వరరావు,సత్యం, అసోసియేట్ డైరెక్టర్ : వైడిబాబు, కో-డైరెక్టర్ : సత్తిబాబు, ప్రొడక్షన్ : కామూరి అంజయ్య, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఎ. హెచ్. సత్యనారాయణ నిర్మాత : వై. సత్యనారాయణ(అబ్బులు)దర్శకత్వం: జి. రామ్మోహనరావు.

— బి. ఏ. రాజు

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించండి

భారత గ్రామ ప్రాంతాల్లో వేల సంఖ్యలో సహజక్రీడాకారులున్నారు. క్రీడాకారులప్రతిభను వెలుగులోనికి తెచ్చే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం పాటియాలాలోని నేతాజీ సుభాష్ జాతీయ క్రీడాసంస్థ సహకారంతో 1971 నుంచి జాతీయ గ్రామీణ క్రీడల నిర్వహణ చేపట్టింది. ప్రతి ఏడాదికోసారి జరిగే ఈ క్రీడలలో కేవలం గ్రామ ప్రాంతాలలోని బాలబాలికలకు మాత్రమే క్రీడావకాశం లభిస్తుంది.

జాతీయ స్థాయిలో మొదటిసారి గ్రామీణ క్రీడలు 1971 మార్చిలో పంజాబ్‌లోని పాటియాలాలోజరిగాయి. ఈ మొదటి గ్రామీణ క్రీడలలో మొత్తం 239 మంది బాలురు అథ్లెటిక్స్, కబడ్డి, రెస్లింగ్, వర్.ఆర్.వార్, వాలీ-బాల్ క్రీడలలో పాల్గొన్నారు. రెండవసారి 1972 మార్చిలో జరిగిన గ్రామీణ క్రీడలలో 612 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ క్రీడలు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగాయి. బాలురు అథ్లెటిక్స్, కబడ్డి రెస్లింగ్, ఫుట్‌బాల్ వాలీబాల్ క్రీడలలో పాల్గొనగా, బాలికలు అథ్లెటిక్స్, కబడ్డి బోబోలో పాల్గొన్నారు.

క్రమంగా గ్రామీణ క్రీడలు మంచి ప్రాచుర్యం అందుకున్నాయి. అందులో పాల్గొనే క్రీడాకారుల సంఖ్య వర్ధనియంగా పెరిగింది. భారత గణతంత్ర 25 వ సంవత్సరసందర్భంగా 1973 లో మూడవ జాతీయ గ్రామీణ క్రీడల నిర్వహణ ఢిల్లీలో జరిగింది. ఈ క్రీడల ముఖ్య ఆకర్షణ పల్లెటేరు నుంచి కొండలుమంచి క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనడం మొత్తం 1072 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలోనే బాలికలకు వాలీబాల్ క్రీడను చేర్చారు.

అఖిలభారత నాల్గవ గ్రామీణక్రీడలు తమిళనాడులోని చెన్నైలో 1974 ఫిబ్రవరిలో జరిగాయి. ఈ క్రీడలలో 1290 మంది బాలబాలికలు 20 రాష్ట్రాలు, లాక్షద్వీప్ కేంద్రపాలిత ప్రాంతాలనుంచి పాల్గొన్నారు. ఈ క్రీడల సందర్భంగా పోటీలో పాల్గొనే వయస్సు 16కు తగ్గించారు. క్రమంగా ప్రతిఏడాది జరిపే గ్రామీణ క్రీడలతోపాటు గ్రామీణ క్రీడాకారులకు ప్రత్యేకంగా స్విమ్మింగ్.అర్చరీ హాకీ, అథ్లెటిక్స్ పోటీలను జాతీయంగా నిర్వహించడంజరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన అఖిల భారత గ్రామీణ హాకీ విజేతల్లో రాష్ట్ర జట్టు మొదటి స్థానం పొందింది. ఐదవ జాతీయ గ్రామీణ క్రీడలు కర్ణాటకలోని శివమొగలో 1975 ఫిబ్రవరి జరిగాయి. ఇందులో 1157 మంది 17 రాష్ట్రాల నుంచి పాల్గొన్నారు.

ఆరవ జాతీయ గ్రామీణ క్రీడల నుంచి నిర్వహించే మొత్తం క్రీడలను నాల్గు గ్రూపులుగా విభజించి అధిక సౌకర్యాలతో క్రీడలను నిర్వహించడం ప్రారంభించారు. మొదటి గ్రూపులో అర్చరీ (విలువిద్య) కబడ్డి, ఖోఖో, రెస్లింగ్ (కుస్తీ) క్రీడలను, రెండవ గ్రూపులో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, హాకీ క్రీడలను, మూడవ గ్రూపులో ఫుట్‌బాల్, వాలీబాల్, జిమ్నాస్టిక్స్, క్రీడలను, నాల్గవగ్రూపులోస్విమ్మింగ్ (ఈత) క్రీడలు చేర్చారు. వీరో గ్రామీణ క్రీడలు గ్రూపులవారీ జాతీయంగా చేర్చేడి ప్రాంతాలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. 1983 అక్టోబరులో రాష్ట్రంలోని నెల్లూరు పట్టణంలో 14 వ అఖిల భారత రెండవ గ్రూప్ గ్రామీణపోటీలను నిర్వహించారు.

జాతీయ గ్రామీణ క్రీడలలో అయా రాష్ట్రాలనుంచి పాల్గొన జట్లు రాష్ట్ర స్థాయి గ్రామీణ క్రీడలో పాల్గొని తమ ప్రతిభను కనబర్చి రాష్ట్ర జట్టుకు ఎంపికౌతారు. ఈ ఎంపికైన రాష్ట్ర జట్లకు జాతీయ క్రీడల్లో పాల్గొనే ముందు కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తారు.

ప్రస్తుతం కడప పట్టణంలో ఈనెల 28 నుంచి నాలుగు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి గ్రూప్ 2 గ్రామీణ క్రీడల్లో రాష్ట్రం నల్రామూరు నుంచి 16 సంవత్సరాలు లేదా అంతకన్న తక్కువ వయస్సు గల బాలబాలికలు పాల్గొంటారు.

పల్లెలకు నివాసమైన భారతదేశంలో గ్రామీణ క్రీడలు నిర్వహించి గ్రామ ప్రాంతాలోని ప్రతిభను బాహ్యప్రపంచం వెలుగులోనికి తీసుకొని రావడం కోసం జరిగే ఈ గ్రామీణ క్రీడల ప్రయత్నం మంచిదే. అయితే ఇందులో అనేక లోపాలులేక పోవు. గ్రామ ప్రాంతాల క్రీడాకారులు మాత్రమే పాల్గొనవలసిన గ్రామీణ క్రీడల్లో క్రమంగా పట్టణ వాస క్రీడాకారులు పాల్గొంటున్నారు. దీనికి లోతు పరిశీలన జరగాలి. పాటించడంలేదు. విటన్నింటికితోడు గ్రామప్రాంతాలలో క్రీడా శిక్షణకార్యక్రమాలు జరగడం లేదు. దీనివల్ల గ్రామీణ క్రీడల ఉనికికి ప్రమాదంవాటిల్లేలాఉంది. ఈలోపాల్ని ప్రభుత్వం దృష్టిలోఉంచుకొని గ్రామీణ క్రీడాకారులకు మంచిశిక్షణ అవకాశం క్రమంగా లభించేలా చేస్తే ఎలో ఒకరోజు భారతదేశంలోని గ్రామీణ క్రీడాకారులు అంతర్జాతీయ క్రీడాకారులుకాక మానరు.

గ్రామీణ క్రీడాభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. దీనికిఅందరు సమిష్టిగా కృషిచేయాలి. అప్పుడే శీఘ్రంగా భారత క్రీడాభివృద్ధి జరుగుతుంది.

—"సాక్షి"

రేగోడ్ మండల సమావేశం

జోగిపేట, డిశంబరు 27 : మెదక్ జిల్లా రేగోడ్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజేశ్వర్‌జోష్మి ప్రకటించారు. ఈ మండలం గత 4 సంవత్సరాలుగా అతి వృష్టికి, అనావృష్టికి గురై పైతాంగం జీవనోపాధి గడపలేని స్థితిలో ఉన్నారు. పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉంది. గ్రామాలలో ఇప్పుడే మంచినీటికి కటకట ఏర్పడింది. ఈ సమస్యలను రూపుమాపడానికి మరిన్ని నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మండలంలోని వివిధ పనుల క్రింద 44 మందికి డి.ఆర్.డి.ఎ నుండి పద్నీడీ మరఆగ్రైండని ఇందులో రు.3లక్షల 38 వేలు పొందన లాభార్థులు 9 మంది యస్.సి., 6 గురు యస్.టి, 27 మంది బి.సి. 5 గురు ఓ.సి. లున్నారని అయన తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ డి. రామకృష్ణ, స్థానిక ఎం.ఎల్.ఎ. శ్రీ ఎం. రాజయ్య మండలంలోని సర్పంచ్‌లు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి విచ్చేసినవారికి మండలఅభివృద్ధి అధికారి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా శ్రీ డి. రామకృష్ణ మాట్లాడుతూ ఈ జిల్లాలోని మండలాల పరిస్థితిని పరిశీలించిన మీదటనే ఏ మండలానికి ఎన్ని నిధులు అవసరమో జిల్లా కలెక్టర్ సంబంధిత పై అధికారుల సమక్షంలో నిష్పక్షపాతంగా నిధులు కేటాయిస్తామని తెలుపుతూ, రంగారెడ్డి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి అధిక నిధులకు కృషి చేస్తానని అయన చెప్పారు.

యం. ఎల్. ఎ. శ్రీ రాజయ్య ప్రసంగిస్తూ, హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, వీరు అభివృద్ధి చెందాలంటే పార్టీ విభేదాలు లేకుండా సర్పంచ్ లందరు కృషి చేసిన నాడే అనుకున్నంత అభివృద్ధి సాధించగలమని అయన ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీ వి. శ్రీనివాసరెడ్డి అనేవ్యక్తి 5 ఎకరాల భూమిని ఎం. పి. ఎ. భవన నిర్మాణానికి కరువుగా ప్రాంత పూర్వకంగా ఇవ్వడానికి తెలియజేయగా సర్వులు అమోదంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని మండల అభివృద్ధి అధికారి తెలిపారు.

వి. సి. కార్పొరేషన్ నుండి వివిధ పథకాలకు 20 శాతం మార్జిన్‌మనీ మంజూరుకాగా విడుదలచేసినట్లు మొత్తం డబ్బు బ్యాంకువాడు మంజూరికై అదేశించామని, జిల్లా అభివృద్ధి అధికారి అదేశం మేరకు గుట్టలప్రాంతంలో నీటి సరఫరా, రోడ్డులాంటి అభివృద్ధి పనులు చేపట్టుట, మధ్యాహ్నంలో ప్రజల సౌకర్యార్థం నీటిపల్లినుండి దుద్యాలగ్రామం వరకు రోడ్లు ఏర్పాటు చేయడానికి రూ. లక్ష 25 వేలు అంచనాలతో మెడికుంటరోడ్డు, దోర్‌పెల్లి కొరకు రూ లక్ష 25 వేలు అంచనాలతో పట్టెపాలెం తండా రోడ్డు మరియు నీటి సరఫరా నిమిత్తం రూ 4 లక్షల 25 వేలు అంచనాలతో, దోసపల్లిరోడ్డు, దోడదాని కొరకు రూ. 2 లక్షల 25 వేలు అంచనాలు పంపగా, పెద్దతాండా నుండి రాయిలంకరకు రోడ్డు నిర్మాణానికి రు. 3 లక్షల 50 వేలు అంచనాలతో, రెడ్డిపల్లి నుండి రిమ్మాపూర్ వరకు రోడ్డు కొరకు, బేరర్‌పల్లి నీటి సరఫరా, రోడ్డు, అర్ ఇటిక్యాలనుండి తాండావరకు రోడ్డు నిర్మాణానికి రు. 6 లక్షల 50 వేలు రేగోడ్ నుండి నీటిపల్లి రోడ్డు గురించి రు. 10 లక్షల అంచనాలతో సర్వం అమోదంతో జిల్లా అభివృద్ధి అధికారికి ప్రతిపాదనలు పంపినట్లు శ్రీ రాజేశ్వర్ జోష్మి తెలిపారు.

పోచారం గ్రామంలోని మైనర్ నుంచి కొంత కొత్తగా నిర్మాణం చేయడానికి సర్వే చేయాలని జిల్లా కలెక్టరుకు వినతి పంపినా ఇంతవరకు రిపోర్టు పంపలేదని, వెంటనే సర్వే రిపోర్టు పంపితే సుమారు 500 ఎకరాల భూమి సేద్యం చేయడానికి వీలుకల్గుతుందని, అలాగే రింగంపల్లి మామిళ్ళకుంట నిర్మాణానికి సర్వే రిపోర్టు వెంటనే పంపాలని, శనకుంటక్రింద 300 ఎకరాల భూమి సేద్యం అవకాశం గలదని అధికారులు వివరించగా కొందరు సర్పంచ్‌లు లేవి ఈ విషయంలో ప్రభుత్వం సర్వర్యధా పైకొనాలని డిమాండ్ చేశారు.

యస్. సి. లోలోక్తులకు 75 శాతం సబ్సిడీపై స్ప్రేయింజన్లు రెండు మంజూరు చేసినారని, చిన్నచింతకుంట క్రింద పంచాయతీ రాజ్‌కాలు రు. 2 వేలు 5 వందలు విడుదలచేయగా ఇంకా బిల్లు చేయలేదని, కుంటం వివరాలు తెలిసిన తరువాత ఆ డబ్బు బిల్లు చేయగలమని సంబంధిత అధికారి తెలిపారు.

సామాజిక అడవుల పెంపకానికి తిమ్మాపూర్ గ్రామంలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు, మీర్‌పల్లి గ్రామంలో యస్. టి. సి. ఇళ్ళ నిర్మాణానికి స్థలం ప్రభుత్వ రేటు ప్రకారం ఇవ్వడానికి పట్టాదారు శ్రీనివాస్ రెడ్డి వ్రాత పూర్వకంగా తెలియజేసినాడని పండ్లతోటల పెంపకం క్రింద మండలానికి 763 కొబ్బరి చెట్లు మంజూరు చేశామని, బాదిరాబాద్ గ్రామంలో టి. సి. హాస్టల్ స్థాపించడానికి జిల్లా కలెక్టర్ ద్వారా సాంఘిక సంక్షేమ శాఖాధికారి అమోదం కొరకు పంపామని, రేగోడ్, దెవుసూర్, బాదిరాబాద్ గ్రామంలో శివపుర సంస్థ ఎక్కువగా ఉన్నందున బాల్‌వాడి సెంటర్లు ఏర్పాటుకు శ్రీశిశు సంక్షేమ అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు శ్రీ రాజేశ్వర్‌జోష్మి తెలిపారు. ప్రతిపాదనలోకే పరిమితమైతే అభివృద్ధి పనులు ఎప్పుడు చేపడుతారని పలువురు సర్పంచ్‌లు ప్రశ్నిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికపైన చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. (కం)

స్టేట్ బ్యాంక్ ఖాతాదారుల సమావేశం

సంగ్యారి, డిసెంబరు 27: కర్నూలు జిల్లా సంగ్యారలో "స్టేట్‌బ్యాంకి ఖాతాదారుల" సమావేశం డిసెంబరు 20 వ తేదీ సాయంత్రం కోటాలగడ్డిలో ప్రముఖ వ్యాపారి శ్రీ అప్పాకొండయ్య అధ్యక్షతన జరిగింది. హైదరాబాద్ స్టేట్ బ్యాంకి రీజనల్ ఆఫీసు డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ కె. శేషయ్య, రీజన్-5, రీజనల్ మేనేజరు శ్రీ పి. యల్. యన్. చార్లు, కర్నూలురీజన్ మేనేజరు శ్రీ రామరాజు ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

స్థానిక బ్యాంకి ప్రముఖ ఖాతాదారులు ఇండస్ట్రియలిస్టులు శ్రీ వై. యస్. రెడ్డి మాట్లాడుతూ తమ ఖాతాలందు రెన్యూవల్స్ పై లిపెల్లో అలస్యం జరుగుతున్నదనీ తాము దరఖాస్తులు అన్నివిధాల సక్రమంగా పూరించి పంపించినా జిల్లా, రీజన్ లేవెల్సందు అలస్యమౌతున్నదనీ తమ ఇండస్ట్రీస్‌నకు ఇబ్బంది కల్గుతున్నదనీ, ఈ విషయం అధికార్ల దృష్టికి వ్యయంగా తీసుకుని వచ్చినా లిమిటేషన్స్‌ను పెంచక పోవడం యిబ్బంది కరంగా వున్నదని తెల్పారు. శ్రీ బి. రాజారామ్ మాట్లాడుతూ, ఇండస్ట్రీలోన్స్ రేట్ ఆఫ్ ఇంటర్స్ట్ అధికంగా వుందనీ, డి.డి.ఎస్ కమీషను ఇతర బ్యాంకుల కంటే అధికంగా వసూలు చేస్తున్నారనీ ఇవి అధిక మొత్తాలలో గనుక అయితేకమీషను అధికంగావ్యాపారులు యిచ్చుకొనడంద్వారా వారిని కష్టపెట్టడం జరుగుతున్నదనీ, రెన్యువల్స్ లోన్స్ విషయాలలో చాలా అధ్వాన్నంగా వుందని యిలా వ్యాపారులకు ప్రెయారిటీ లేకుంటే ఇక బ్యాంకు నుంచి పరిష్కారం పెపలిటీలోన్సనందు లేకుంటే కొందరు బ్యాంకి ఖాతాదార్లు యితర బ్యాంకులకు తాడుకునే పరిస్థితిని ఏర్పరచవద్దనీ- వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఖాతాదారులను ఆదుకోవాలని అయన బ్యాంకి అధికార్లను కోరారు.

చిన్న పెట్టుబడుల వ్యాపారి స్థానిక అడ్వకేటు శ్రీబత్తులూరిసత్యనారాయణ పెట్టి మాట్లాడుతూ బ్యాంకి నిబ్బంది పనితీరును నిశితంగా విమర్శించారు. పేమెంట్స్ టైమ్‌లిమిట్ ఆ రోజుననే టైము వున్నా హోవర్ చెయ్యకపోవటం నిబ్బంది సరిగా బ్యాంకి లావాదేవిల్లో పలుకకపోవటం ఆలస్యం అవుతున్నదనీ నిబ్బంది తక్కువగా వున్నందున బ్యాంకికి వెళ్ళినఖాతాదారులతో బ్యాంకి స్ట్రాల్‌ను ఖాతాదారులచే మోయిస్తున్నారనీ, బ్యాంకి ఉద్యోగాల్లో ఎప్పుడూ రిక్రూట్‌మెంట్ జరుగుతున్నా నిబ్బందికొరతనడటం ఏమిటని అయన ప్రశ్నించారు.

డి.డి. కమీషన్ అధికంగా వుందనీ, డి.డి. ఇంటిమేషన్ సెండర్స్‌కు సకాలంలో చేరక పోవటం వల్ల అవతలవైపునున్న తమ వ్యాపారికి తాము పంపినా, తమకుఅందటంలేదనీ ఇంటిమేషన్ లేట్ అవుతున్నదనీ దీన్ని సరి చూడాలని సత్యనారాయణ తెల్పారు. బ్యాంకులో తమ ఖాతా బ్యాలెన్స్ తెలుపమని కోరితే గంటం కార్డి అంస్యం తీరా అడిగితే రేపురండి చెబుతాము అని తీక్షణంగా సమాధానాలు. ఇలా ఖాతాదారుల పట్ల నిబ్బంది వ్యవహరిస్తే ఇక ఖాతాదారులు మనస్సు పారు చేసుకోవడమే అవుతుందనీ క్లియరెన్స్‌లందు జాప్యం లేదా పైమ్ అయిపోయింది తీసుకోవడానికి లేదని చెప్పడం జరుగుతున్నదని సత్యనారాయణ వలలో పిర్యాదు చేశారు. నిబ్బందిని పెంచేందుకుకు వారిని ఖాతాదారులపట్ల సక్రమంగా వ్యవహరించేలా చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం "ఖాతాదారుల సమావేశం" జరుగుతున్నా తనకు అంచేతాను గత 11 సంవత్సరాలుగా బ్యాంకి ఖాతాదారుగా వున్నప్పటికీ నాకు ఈ సమావేశం గురించి ఒక స్నేహితుని ద్వారా తెల్సుకొని ఇందులో ఇప్పుడు పాల్గొనడం జరిగిందనీ, తనకు యింతవరకు ఏ సంవత్సరం ఇన్సిడెంట్ చేరలేదని అయన తెల్పారు.

వ్యాపారి శ్రీ పిన్నయ్య మాట్లాడుతూ సంగ్యారి బ్యాంకి హెడ్డాఫీసు, బ్రాంచు, నూనెపల్లెబ్రాంచి స్టేట్‌బ్యాంకుల తరపున ఖాతాదారుల సమావేశం ఏర్పరచటం ఖాతాదారుల కష్టాలు తీర్చడం ఎంతో బాగుంది. అయితే బజారు బ్రాంచి స్టేట్‌బ్యాంకి పాత కాట్లవద్ద మర్కెట్టు వద్ద చిన్న గొందులో నేస్టీ తక్కువ వాతావరణం కలుషితం గల చోటవున్నదనీ దీన్ని తక్షణమే మంచి చోటికి మార్చాలని కోరారు.

రీజన్-5 రీజనల్ మేనేజరు శ్రీచార్లులు సమాధానమిస్తూ ఖాతాదారుల కష్టాలను దృష్టిలో పరిచూడటమే తమ పర్యటన ధ్యేయమని జరుగు బ్రాంచిని మంచి లొకాలిటీకి బదిలీ చేయడం సత్వరమే జరుగుతుందనీ అయితే తగిన బిల్డింగు కావాలని తెల్పారు. కమీషన్ డి.డి.లపై ఇతర బ్యాంకులైన ఇండియన్ బ్యాంకి అసోసియేషన్‌ల మేరకు అనువర్తింపజేసి వసూలు చేస్తున్నామనీ ఒకవేళ వ్యాపారులు అధికమని తెల్పితే సంస్థలంతటి రెజల్యూషన్స్ రిజర్వ్‌బ్యాంకి ఉన్నతాధికారుల దృష్టికి గాని పోవడం వల్ల తాము కూడా ఈ విషయము చర్చించడం జరుగుతుందని తెల్పారు. డిప్యూటీ జనరల్ మేనేజరు శేషుబాబు మాట్లాడుతూ ఖాతాదారుల పరిస్థితులను తమ అధికార్లతో చర్చించి పరిశీలించగలమనీ, రాయలసీమ, తెలంగాణా 11 జిల్లాలకు ఈ సంవత్సరం 10 కోట్ల రూపాయలు ఖాతాదార్ల అభివృద్ధికి విడుదల చేయనున్నట్లు అయన తెల్పారు. శ్రీ కె. రామకృష్ణ కృతజ్ఞతలు తెల్పారు. బ్యాంకి మేనేజరు యం. రంగనాథం తొలుత స్వాగతం పలికారు. (కం)

సంతాపసభగా మారిన శంకుస్థాపన ఉత్సవం

నూర్నాపేట, డిశంబరు 27 :కోదాడలో రోడ్డు రవాణాసంస్థ వాణిజ్య సముదాయ శంకుస్థాపన కార్యక్రమం తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ మృతికి సంతాపసభగా మారింది.

కోదాడ పట్టణంలో ఆర్టీసీ బస్సు స్టాండులో వాణిజ్య సముదాయ నిర్మాణానికి రోడ్లు భవనాల శాఖామంత్రి శ్రీ మందాడి జానారెడ్డి సరిగా 11గంటలకు శంకుస్థాపన చేశారు. తొలుత ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రామరాజు స్వాగతం పలుకుతూ కోదాడ పట్టణ ప్రాముఖ్యత గుర్తించి ఇక్కడ అయిదు లక్షల వ్యయంతో అయిదు ఎకరాల స్థలంలో బస్సుస్టాండు నిర్మించడం జరిగిందనీ, కానీ అప్పటి పరిస్థితులలో వాణిజ్య సముదాయాన్ని నిర్మించలేక పోయినట్లు, ఇప్పుడు అయిదు లక్షల వ్యయంతో వాణిజ్య సముదాయం నిర్మించడానికి శంకుస్థాపన జరిపినట్లు తెలిపారు.

తర్వాత కోదాడ శాసనసభ్యుడు శ్రీ పనేవర్లి భాస్కర్ రావు మాట్లాడుతూ, కోదాడ పట్టణ ప్రాముఖ్యతను వివరిస్తూ ఇక్కడ బస్సు డిపోను నిర్మించాలని ప్రభుత్వాన్ని అర్థిస్తాడు.

తర్వాత మంత్రి శ్రీ జానారెడ్డి మాట్లాడుతూ, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ మరణించినట్లు తమకు మార్గమధ్యలో తెలిసిందనీ ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించకూడదని అంటూ దీనిని సంతాపసభగా మార్చి దివంగతముఖ్యమంత్రికి నివాళులు అర్పిస్తూ రెండునిమిషాలు మౌనంపాటించి సభను ముగించారు. (నవా)



కడపజిల్లా, సైదుపురం గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరంలో ప్రసంగిస్తున్న ఇండియన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ సంఘం(మచిలీపట్నం) అధ్యక్షులు డా॥ అర్. జనార్దనరావు.

"మహర్షి"లో కృష్ణబాబు, నిశాంత, "పావలా"శ్యామల జగన్నాథరావు

'మహర్షి' ఓ మధురకావ్యం

దర్శకుడుగా వంశీ ఓ విశిష్టతను సంతరించుకున్న నిజం "నీకొరకు" చిత్రంతోనే రుజువైంది.

ప్రసంతి మూవీస్ నిర్మించిన "మహర్షి" చిత్రం — వంశీ గారి మేధస్సును యినుమడించ చేస్తుంది.

తొలిసాటు నుంచి, ముగింపు సాటు వరకు చిత్రం ఆద్యంతం; దర్శకుడే

సినిమా వార్తలు

అగుపిస్తాడు ఈ చిత్రంలో.

ఈ చిత్రంలోని సన్నివేశాలు ఆ పాత్రలకు సన్నాయి. ప్రతి కళాకారుడు ఆ పాత్రకు తనే సరిపోయేలా, ప్రేక్షకుల్ని మెప్పించగలుగుతాడు. ఇదంతా వంశీ కృషి ఫలితమే.

ఈ చిత్రంలో మనుగడగా నటించిన రాఘవకు "మహర్షి" ఓ వరప్రసాదం. ఎంతో అనుభవస్తుడివలె, మహర్షిగా నటించాడు.

కథకు నాయకుడిగా నిశాంత... ఎంతో హుందాగా తన పాత్రను పోషించింది.

తతిమ్మా పాత్రలను వెంకటరమణ, శివాజీరాజా, మురళి, రామకృష్ణప్రసాద్ నూరయ్య, జగన్‌మోహన్, సుబ్బారావు ప్రియాంక, రతిక, అవ్యక్త, కాంచనమాల, కామేశ్వరరావు, జగన్నాథరావు, సత్యానంద, శేషగిరిరావు, పావలా శ్యామల మరియు థమ్ పోషించారు.

సాంకేతిక వర్గం : జ్ఞానంశీ, ఇళయరాజా, హరిఅనుమోలు, అనిల్‌మర్నాథ్, "తమ్ముడు" సత్యం, కర.ప్రొడక్షన్ డిజైనర్ : వేమూరి సత్యనారాయణ. నిర్మాత : కె. శారదాదేవి, సమర్పణ : రవికిషోర్. "మహర్షి" చిత్రాన్ని మదరాసులో కొందరు చూశారు. అందరిదీ ఒకే మాట. సినిమా "సింప్లీ సుపర్బ్" అని. డిసెంబరు ఆరు రోజున "మహర్షి" మీ ముందు వుంటుంది.

—శ్రీనివాస్

శ్రీనివాస రామానుజన్

"జగదాశ్చర్యకరత్వదీయ వటు వీదాయర్య లీలా విలా
సగణేయ క్రియలెన్నియో కలవు; విస్తారించి చెప్పంగ పె
ద్దగ యత్నించె జగమ్ము, సర్వగణిత కాంతారమ్ములందిద్ద మ
త్త గజ వ్రాతములే శ్రమించినవి తత్తాత్పర్యమూహింపగన్"

— డా॥ విశ్వనాథ అరుణాచలం

దినఫలం

గంటల పంచాంగం

శ్రీప్రభవనామ సం. పౌషమాసం శు. నవమి సోమవారం.

1987వ సం. డిసెంబరు 28 సోమవారం శు. నవమి : రా. 2-15 రేవతి : రా. 12.38. వర్జ్యం : సా. 12.42 మొదలు 2.17 వరకు.

1987 వ సం. డిసెంబరు 29 : మంగళవారం శు. దశమి రా.2-02 అశ్విని : రా: 1-00 వర్జ్యం: రా: 8-56 మొదలు 10-34 వరకు.

28-12-1987 సోమవారం శక సం. 1909 పుష్యం - 7

మేషం: జరిగిపోయిన దినాంకన్నా శుభకరమైన దినం. ఆదాయమున్నది. అప్పుల వసూలుతీరు. వ్యాపారాభివృద్ధి గల దినం. గ్రహించండి.

వృషభం: సభా గౌరవమున్నది. పత్రికా రంగాన పనిచేయువారికి సదవకాశాలుంటాయి. ప్రకటనదారులకు మేలైన దినం, గ్రహించండి.

మిధునం: ఉత్తముల స్నేహం లభ్యం కాగల దినం, మీ యింట శుభ కార్యానుకూలతకు ఆస్కారం. రాజకీయాలందు ఏ మాత్రం మేలు లేదు. ఆదీ, దినఫలం.

కర్కాటకం: ఆరోగ్యాన్ని బాగా చూచుకోండి."శని" గ్రహానుకూల్యత గలదు. సభా గౌరవం కొందరకు చెప్పదగిన అంశం. రాజకీయంగా మేలైన దినం.

సింహం: శుభం జరుగనున్నది. ప్రముఖుల స్నేహం లభ్యం కానున్న దినం. మాటకు విలువ పెరుగుతుంది. వ్యాపారమూ హాయిగా ప్రశాంతతో జరుగుతుంది.

కన్య: అనుకూల మిత్రులు చేరుతారు. కొందరు దూర ప్రాంతాలకు ప్రయాణింప యత్నిస్తారు. అతిథి అభ్యాగతులను ఆదరించవలసిన దినం.

తుల: రాజకీయంగా మేలున్నది, యత్నించండి. పత్రికా రంగాన పని చేయువారికి అనుకూలం. అధిక ఆదరణ గల దినం, మరి కాలం ఘంటి దైతే అంతే.

వృశ్చికం: "కాలం కాని నాడు మనవాడు కూడా ఎగరలేడు" అనే విషయానికి దృష్టాంతమైన దినం, అధికంగా అర్జన ఆశింపరాని దినం. గ్రహించండి. ఆదాయమున్నది.

ధనుస్సు: శుభ ప్రస్తావనలుంటాయి. ఆదాయమున్నది. అనుకూల వార్తాశ్రవణం. బంధువులు యింటికి రానున్నారు. నూతన వ్యక్తుల సమాగమమున్నది. అయినా అధిక వ్యయం.

మకరం: రాజకీయంగా మేలుగాడు. ఎవరు అయినవారో, ఎవరు కానివారో తెలిసికోలేక యిబ్బంది పడుతారు. రాజకీయ మిత్రుల వెంట తిరిగి ఏదీసాధించలేకపోతారు, అని మానవలసిన దినం.

కుంభం: ఆదాయమున్నది. అప్తమిత్ర సమాగమం. రాజకీయంగామేలు కొందరకు సభా గౌరవమున్నది. చిత్ర రంగానుభవం గలవారికి అనుకూలం. మాటకు గౌరవధాటిక దినం.

మీనం: శుభ కార్యానుకూలతకు ఆస్కారం. మాటకు విలువ పెరుగుతుంది. ప్రయాణం సాగిస్తారా? మేలే. స్త్రీల వల్ల సంకటం రానున్నది కొందరకు. అది దినగ్రహ విశేషం, గమనిస్తారుగా!

—విద

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

అటవీ మండలాధికారి వారి కార్యాలయము

లాగింగు డివిజను, గిద్దలూరు.

లేఖ సంఖ్య 473/87క2, తేది: 14-12-87.

వంట చెరుకు వేలము ప్రకటన

ఈ కార్యాలయము లేఖసంఖ్య 1687/84 ఇ1 తేది 17-10-84లో జారీచేయబడిన సాధారణ వేలము ప్రకటనలోని షరతుల ననుసరించి గిద్దలూరు లాగింగ్ డివిజనులోగం కూపులో డిపార్టుమెంటువారిచే నరికించి మండెలుగా పెట్టబడు వంట చెరుకును ఈ క్రింద కనబరచిన తేదీలలో గిద్దలూరు లాగింగ్ అటవీ మండలాధికారిచేగాని లేక వారి ప్రతినిధిచేగాని లాగింగ్ మండలాధికారి, గిద్దలూరు వారి కార్యాలయ ఆవరణములో బహిరంగముగా వేలం వేయబడునని యిందుమూలంగా తెలియచేయడమైనది.

జనవరి 1988	ఫిబ్రవరి 1988	మార్చి 1988	ఏప్రిల్ 1988	మే 1988	జూన్ 1988	జులై 1988	ఆగస్టు 1988	సెప్టెంబరు 1988
7	7	7	7	7	7	7	7	7

వ. రా :- వేలమునకు సంబంధించిన పూర్తి వివరములను గిద్దలూరు లాగింగ్ అటవీ మండలాధికారి కార్యాలయము నుండి గాని లేక సంబంధిత అటవీక్షేత్రాధికారుల కార్యాలయముల నుండి గాని పొందవచ్చును. మరియు వేలము సాటదారులందరు వంట చెరుకు మండెలను వేలమునకు ముందుగా చూచుకొనవలయును.

(సం.) సి. ఇ. వి. ప్రసాదరెడ్డి,

డివిజనల్ అటవీశాఖాధికారి,

లాగింగ్ డివిజను, గిద్దలూరు.

తె. న. 3986/వ్ర. వి/సి2/87/తేది: 23-12-87.

భూ సేకరణ ప్రకటన

జిల్లా కలెక్టరు వారి కార్యాలయం, శ్రీకాకుళం

లేఖా. సంఖ్య 897/ సా.సం.SW7/ తేది: 13-12-1987

1923 సంవత్సరపు38వ చట్టము మరియు 1984 సంవత్సరపు 68వ చట్టమువలన సవరింపబడిన 1894 వ సం.పు భూసేకరణ చట్టము సెక్షను 4 క్రింద, 1976వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 22వ చట్టము ననుసరించి ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన శ్రీకాకుళంజిల్లా, మిలియాపుట్టి మండలం, దీనబందుపురము గ్రామములో వున్న భూమి ప్రజాహిత కార్యములకు అంటే బలహీనవర్గములవారికి యిండ్లస్థలములు కల్పించునిమిత్తం అవసరం అయినట్లు శ్రీకాకుళం జిల్లాకలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ) చట్టము 1923వ సంవత్సరపు 38వ చట్టము ద్వారా సవరించిన విధంగా ఉండే 1894వ సంవత్సరపు భూసేకరణ చట్టము 4వ విభాగము (1)ఉపవిభాగంలోని నిబంధనలమేరకు అవిషయం గురించి అందుకు సంబంధించిన వారందరికి ఎరుకనిమిత్తం యిందు మూలముగా నోటీసు యివ్వడమయినది. శ్రీకాకుళం జిల్లాకలెక్టరువారు చట్టములోని 4వవిభాగపు (2)వ ఉపవిభాగముద్వారా లభ్యమైనఅధికారాలను వినియోగించేందుకు మిలియాపుట్టి మండల రెవిన్యూఅధికారివారికి, ఆయన సిబ్బందికి, పనివారికి యిందుమూలముగా అధికారము యిస్తున్నారు.

ఆ చట్టములోని 3వ విభాగపు(సి) ఉపవిభాగంక్రింద శ్రీకాకుళంజిల్లా కలెక్టరువారు మిలియాపుట్టి మండల రెవిన్యూ అధికారివారిని ఆ చట్టంలోని 5(ఎ) విభాగం క్రింద కలక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు అందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా. శ్రీకాకుళం మండలం: మిలియాపుట్టి గ్రామము: దీనబందుపురం

సర్వే నెం మరియు సబ్‌డివిజను నెంబరు	భూమియొక్క వర్గీకరణము	అనుభవదారుని పేరు	విస్తీర్ణము హెక్టాలు	భూమిపైగల చెట్లు కట్టడముల వివరములు
20/16	మెట్టు	అసరి అప్పినాయణ తండ్రి పెడమాళ్ళు	0-12	
20/17	"	అసరి అప్పలస్వామి తండ్రి లేటు వెంకన్న	0-01	
20/18	"	అసరి నీలకంఠము తండ్రి లేటు వెంకన్న	0-01	
20/19	"	అసరి నీలకంఠము తండ్రి లేటు వెంకన్న	0-01	లేతకొబ్బరి చెట్టు-1 మునగచెట్టు-1
20/20	"	అసరి పల్లేరు తండ్రి లేటు ఎండన్న	0-01	లేతకొబ్బరి చెట్టు-1 మునగచెట్టు-1
20/21	"	సీతాపురం కర్రెమ్మ తండ్రి లేటు పోతె	0.10	
21/1	"	బంకి గణపతి తండ్రి లేటు పోతన్న	0.12	
21/5ఆ	మానవారి	జన్నె పోలమ్మ భర్త లేటు ఎర్రయ్య	0-23	
21/6	"	1) జన్నె పరీక్ష 2) కలంద దుర్గయ్య 3) జన్నె మహాలక్ష్మి	0-54	
21/7	"	మజ్జి పైరాగి తండ్రి లేటు వెంకన్న	0-26	
21/10	"	పడాల రామారావు తండ్రి లేటు పోతన్న	0-17	
21/12	"	పడాల పైరాగి తండ్రి లేటు లక్ష్మయ్య	0-28	
21/9ఆ	మెట్టు	పడాల పైరాగి తండ్రి లేటు లక్ష్మయ్య	0-10	
		మొత్తము :	1-96	

(సం) ఎన్. చెల్లప్ప,

కలెక్టరు. శ్రీకాకుళం.

తెలుగుసమాచారం : Ro. No. 1-125/ SKL/ Advt-I/C1/87 dt. 21-12-1987.Ref : RC No.227/87,SW5, Dt.15-12-87 of the Dy. Director, Social welfare, Srikakulam.

శీనయ్య సరికొత్త ఆరోపణలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 27: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుపైనా, తమకు సన్నిహిత సంబంధాలైన మరికొన్ని ఆరోపణలు చేస్తూ వాటిపై 1952 దర్యాప్తు కమిషన్ చట్టంక్రింద ఇంత విమర్శం జాగు లేకుండా దర్యాప్తు జరపడానికి ఉత్తర్వు చేయవలసిందిగా భారత రాష్ట్రపతికి ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేయవలసిందిగా రాష్ట్రమాజీ రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి రాష్ట్రగవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషికి శనివారంనాడు ఒక లేఖద్వారా అభ్యర్థన చేశారు. గవర్నరుకు శ్రీ శ్రీనివాసులురెడ్డి యింకా యీ క్రింది విధంగా లేఖలో వివరించారు:

నెల్లూరుజిల్లాలోని తుఫానుకు గురి అయిన ప్రాంతాలలో రు 1.5 కోట్ల వ్యయంతో "కేంద్రప్రోద్దునిధి" క్రింద గానీ భారతప్రభుత్వపు పరేయితర వద్దు (హెడ్ ఆఫ్ అకౌంట్) క్రిందగానీ, యీ క్రిందపనులు నిర్వహించటం అవశ్యకం అని మీ దృష్టికి తీసుకొనిరావలసిందిగా అని ఆయన వివరించారు.

1) దారిరెడ్డిపాలెం, బిడిదర్భవాసు మధ్య స్వర్ణముఖిపై హైలెవెలు వంతెన నిర్మాణం.

2) తిన్నెంపూడి, కాశీపురం మధ్య స్వర్ణముఖిపై హైలెవెలు వంతెననిర్మాణం

3) ముత్తుకూరు, తమ్మినపట్నం మధ్య కండలేరుపై హైలెవెలు వంతెన నిర్మాణం.

4) నెల్లూరుజిల్లాలోని వెంకటగిరి నుంచి, కడపజిల్లాలోని కోడూరు వరకు మెటల్‌రోడ్డు(క్రాస్‌డ్రెయినేజిపర్క్సుతో పాటు) నిర్మించటం ప్రధానమంత్రి డిసెంబరు 22న నెల్లూరు జిల్లాలోని తుఫానుబాధిత ప్రాంతాలలో పర్యటించారనీ, వరదలు, తుఫానుల వలన నెల్లూరు జిల్లాలో పలు గ్రామాలు ప్రతి ఏటా జలమయం అవుతున్నవనీ, అనేకపాట్లు ఆహారం పొట్లాలను, విమానాల నుంచి జారవిడువవలసిన పరిస్థితి ఎర్పడిందనీ వరదలలో వందలాది మృతులు సంభవిస్తున్నవనీ, శ్రీ రెడ్డి తమలేఖలో వివరించారు.

"పైన ఉదహరించిన పనులన్నీ కేంద్ర ఉపరితల రవాణాశాఖకు నివేదించి, అవి వెంటనే చేపట్టబడి, మూడు సంవత్సరాలలోగా పూర్తిఅయేట్లు చూడవలసిందిగా అభ్యర్థిస్తున్నానని,గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్‌కు, శ్రీ రెడ్డి తమ లేఖలో విన్నవించారు.తద్వారా వరద తుఫాను బాధితులు ప్రకృతి అటంకాలను అధిగమించి,ప్రమాదసమయాలలో ప్రాణనష్టం లేకుండా సురక్షిత ప్రాంతాలకు చేరగలిగేటట్లు తోడ్పడాలని శ్రీ రెడ్డి అభ్యర్థించారు.

ఈ లేఖ చేరినట్లు తెలియచేయవలసిందనికూడా ఆయన గవర్నరును అభ్యర్థించారు.

అం.ప్ర. ప్రభుత్వం రోడ్లు, భవనాల శాఖ నెల్లూరుజిల్లా తుఫానుకు లోనయిన ప్రాంతాలలో ప్రత్యేక కేసుగా యీ క్రింది పనులను చేపట్టవలసిన అవశ్యకతను మీ దృష్టికి తేవలసినదని అని శ్రీ రెడ్డి యీ క్రింది పనులను ఉదహరించారు.

(1) మద్రాసు-కలకత్తా రోడ్డునుంచి అన్నమేడుమీదుగా గునుపాడు పాలెం వెళ్ళేందుకు వీలుగా వంతెన నిర్మాణం

2. కరకభాస్తు నుంచి మెట్టుకురోడ్డుకో, ఈశ్వరవాక, కొండాపురం మధ్య వంతెన నిర్మాణం.

3. గూడూరు-1 నుంచి దుగరాజపట్నం రోడ్డు నుంచి, నాయుడు పేట-దుగరాజపట్నం రోడ్డుకు.

వెళ్ళకూడు, అద్దేపూడి మధ్య వంతెన నిర్మాణం వరదలు, తుఫానుల సమయంలో గ్రామాలు జలపరివేష్టితం అవుతున్నాయి. పైన పేర్కొన్న పనులను ప్రజా ప్రయోజనం దృష్ట్యా ప్రత్యేక కేసుగా అం. ప్ర. రోడ్లు భవనాల శాఖ జాగు లేకుండా చేపట్టవలసిన అవశ్యకత వుంది. ఈ విషయం అతి ముఖ్యంగా అవశ్యకంగా పరిగణించాలి. ఈ లేఖ అందినట్లు తెలియచేయాలని ప్రార్థన అని శ్రీ రెడ్డి, గవర్నరుకు లేఖలో పేర్కొన్నారు.

గవర్నరుకు వ్రాసిన లేఖ ప్రతిని, అం.ప్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి 2) ప్రభుత్వ రవాణారోడ్లు భవనాల శాఖ (హైదరాబాద్) ప్రిన్సిపాల్ కార్యదర్శికి 3, రోడ్లు, భవనాల ఇంటిన్-ఇన్-చీఫ్ ఎర్రంసంజీవ్,హైదరాబాద్‌కు పంపించారు.

ఆరుద్రకు సాహిత్య అకాడమీ పురస్కారం

మద్రాసు, డిసెంబరు 27 : ఏటా ఇచ్చే కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును 1987 సంవత్సరానికి ప్రముఖ కవి, రచయిత శ్రీ ఆరుద్రకు ఇవ్వనున్నారు. గురజాడ గుడిపీఠం వ్యాస సంకలనాల్ని రచించినందుకు ఆయన ఈ అవార్డు అందుకోగలుగుతున్నారు.

ఒక రాగి పలకాన్ని, రు. 10 వేలు నగదును శ్రీ ఆరుద్రకు బహూకరిస్తారు. ముగ్గురు సభ్యులు గల కమిటీ ప్రతిభలోను గత మూడు సంవత్సరాలలో ప్రచురితమైన గ్రంథాలలో ఉత్తమమైన వాటిని ఎన్నికచేసి ఈ అవార్డు ప్రకటిస్తారు.

ఛదాను పంపాలన్న కోర్కెకు తిరస్కృతి

న్యూయార్క్, డిశంబర్ 27 : దర్యాప్తుకోసం భారతదేశంలో అవసరమైన బోఫోర్స్ మాజీవిజంట్‌పిన్ ఛదాను భారతదేశానికి పంపవలసిందిగా భారత ప్రభుత్వం కోర్కెను అమెరికా అధికారులు తిరస్కరించారు.

ఇమిగ్రంట్ హోదాను ఉల్లంఘిస్తే ఎవరినైనా పంపిస్తాముకాని, ఇతరత్రా ఎవరినీ పంపించేదిలేదని అమెరికా ఇమిగ్రేషన్ అధికారి ఒకరు చెప్పారు. అదీకాక శ్రీ ఛదా చట్టబద్ధంగానే ఈదేశంలో ఉన్నారన్నారు.

విన్ ఛదాను ఆయన కుమారుడు శ్రీ హర్షఛదాను భారతదేశంకు పంపించవలసిందిగా వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం అమెరికా అధికారులకు గతవారం వర్తమానంపంపించింది. ఆ ఇద్దరి పాస్‌పోర్టులను భారత ప్రభుత్వం రద్దు చేసిందని రాయబార కార్యాలయం కారణంగా చూపింది.



హైదరాబాద్

ఉదయం :

7-30 ఉదయం ప్రసారాలు
9-40 టెలిస్కూల్
9-50 భారత వెస్టిండీస్ క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం

మధ్యాహ్నం :

3-30 త్రివేణీసంగంలో జాతీయ క్రీడల ముగింపు సమావేశ ప్రత్యక్ష ప్రసారం

సాయంత్రం :

6-25 వ్యవసాయదారుల కార్యక్రమం
6.40 జానపద సంగీతం
6.50 ఆరోగ్య పాఠ్యకార్యక్రమం
7.05 పద్మహేమాలాపిల్ కూచిపూడి నృత్యం
7-30 వార్తలు
8-05 అంజలిపవన్
8-40 సమాచార్
9-00 జిందగీ
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 చిత్రమాల
10-20 అప్‌టూడేట్ అవార్డ్స్
10-45 ఇమ్పోర్టల్ ఇండియా

భూ సేకరణ ప్రకటన

జిల్లా కలెక్టరు వారి కార్యాలయం, శ్రీకాకుళం.

రేఖ. నెం.846/SW 2/సాం.సం.శాఖ తేది : 13-12-87

1923వ సంవత్సరపు 38వ చట్టం మరియు 1984వ సంవత్సరపు 68వ చట్టం వలన సవరింపబడిన 1894వ సంవత్సరపు భూసేకరణ చట్టం సెక్షను 4 క్రింద, 1976వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 22వ చట్టం ననుసరించి ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన శ్రీకాకుళం జిల్లా, గంగువారిశిగడం మండలం, దేవరవలస గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యమునకు అంటే బలహీనవర్గముల వారికి యిండ్లస్థలములు కల్పించు నిమిత్తం అవసరమైనట్లు శ్రీకాకుళం జిల్లా కలెక్టరువారు భావించినందున 1923, భూసేకరణ (సవరణ) చట్టం 1923వ సంవత్సరపు 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా వుండే 1894వ సంవత్సరపు భూసేకరణ చట్టం 4వ విభాగము (1) ఉపవిభాగంలోని నిబంధనలమేరకు ఆ విషయముగురించి అందుకు సంబంధించిన వారందరికి ఎరుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయినది. శ్రీకాకుళం జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగము (2)వ ఉపవిభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు గంగువారిశిగడం మండల రెవిన్యూ అధికారివారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారము ఇస్తున్నారు.

ఆ చట్టములోని 3వ విభాగపు (సి) ఉపవిభాగం క్రింద శ్రీకాకుళం జిల్లా కలక్టరువారు గంగువారిశిగడం మండల రెవిన్యూ అధికారి వారిని ఆ చట్టంలోని5(ఎ)విభాగంక్రింద కలెక్టరుకర్తవ్యములను నిర్వర్తించేందుకు యిందుమూలముగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: శ్రీకాకుళం మండలం :గంగువారిశిగడం గ్రామము: దేవరవలస

సర్వే నెం. మరియు సబ్‌డివిజన్ నెం.	భూమి యొక్క వర్గీకరణము	భూస్వామి (లేక) అనుభవదారుని పేరు	విస్తీర్ణము ఎ. నెం.	భూమిపైగం చెట్లు కట్టడముల వివరములు
144/1	మెట్టు	లంకలపల్లె సూర్యనారాయణ తండ్రి సత్యం	0-51	
144/2	"	లంకంపల్లి బుచ్చిదాసు తండ్రి అప్పలస్వామి	0.16	
144/2	"	లంకలపల్లె రమణ తండ్రి వెంకటప్పరు	0-15	
144/3	"	కనుతూరి నీలారామయ్య తండ్రి ఆదియ్య	0.13	
144/3	"	లంకలపల్లె అప్పారావు తండ్రి నారాయణస్వామి	0-29	
144/3	"	లంకంపల్లె అప్పలదాసు తండ్రి సూర్యనారాయణ	0-21	
144/6	"	కనుతూరి నీలారామయ్య తండ్రి ఆదియ్య	0.05	
144/6	"	కనుతూరి సత్యన్నారాయణ తండ్రి వెంకటస్వామి	0.06	
144/6	"	సూరెడ్డి పన్నే తండ్రి రామన్న	0-11	
144/6	"	కనుతూరి సత్యన్నారాయణ తండ్రి అప్పారావు	0-06	
144/6	"	తరిని నారాయణమ్మ భర్త కృష్ణమూర్తి	0.06	
		మొత్తం :	1-79	

(సం.) ఎన్. చెల్లప్ప,

కలెక్టరు, శ్రీకాకుళం.

తెలుగు సమాచారం : RO No. 1-125/SKL/Advt.I/C1/87 / dt-21.12.87 Ref : Rc. No. 227/87 SW5, dt.15-12-87 of the Dy. Director, Social Welfare, Srikakulam.

భూ సేకరణ ప్రకటన

జిల్లా కలెక్టరువారి కార్యాలయం, శ్రీకాకుళం

లేఖా. సంఖ్య 1040/87, సా.సం.SW1/ తేది: 13-12-1987

1923 సంవత్సరపు38వ చట్టము మరియు 1984 సంవత్సరపు 68వ చట్టమువలన సవరింపబడిన 1894 వ సం.పు భూసేకరణ చట్టము సెక్షను 4 క్రింద, 1976వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 22వ చట్టము ననుసరించి ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన శ్రీకాకుళంజిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, గోవిందపురం గ్రామములో వున్నభూమి ప్రజాహిత కార్యములకు అంటే బలహీనవర్గములవారికి యిండ్లస్థలములు కల్పించునిమిత్తంఅవసరం అయినట్లు శ్రీకాకుళం జిల్లాకలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ) చట్టము 1923వ సంవత్సరపు 38వ చట్టము ద్వారా సవరించిన విధంగా ఉండే 1894వ సంవత్సరపు భూసేకరణ చట్టము 4వ విభాగము (1)ఉపవిభాగంలోని నిబంధనలమేరకు అవిషయం గురించి అందుకు సంబంధించిన వారందరికి ఎరుకనిమిత్తం యిందు మూలముగా నోటీసు యివ్వడమయినది. శ్రీకాకుళం జిల్లాకలెక్టరువారు చట్టములోని 4వవిభాగపు (2)వ ఉపవిభాగముద్వారా లభ్యమైనఅధికారాలను వినియోగించేందుకు వజ్రపుకొత్తూరు మండల రెవిన్యూఅధికారివారికి,ఆయన సిబ్బందికి, పనివారికి యిందుమూలముగా అధికారము యిస్తున్నారు.

ఈ భూములు అత్యవసరముగా ప్రజా ప్రయోజనమునకై కావలసి యున్నందున పై 17 (4) ననుసరించి సెక్షను 5 (ఎ) నిబంధనలు సడలి భూములు అధిగ్రహణకు వర్తించవని శ్రీకాకుళంజిల్లా కలెక్టరువారు ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: శ్రీకాకుళం మండలం: వజ్రపుకొత్తూరు గ్రామము: గోవిందపురం

సర్వే నెం. మరియు సబ్‌డివిజను నెంబరు	భూమియొక్క వర్గీకరణము	అనుభవదారుని పేరు	విస్తీర్ణము హెక్టాలు	భూమిపైగం చెట్లు కట్టడములు
47/21	పుంజ	మెట్ట వెంకన్న తండ్రి కృష్ణమ	0-03-5	
47/22	"	హనుమంతు కన్నయ్య తండ్రి కృష్ణమ్మ	0-01-5	
47/23	"	హనుమంతు అప్పన్న తండ్రి కృష్ణమ్మ	0-01-5	
47/25	"	మెట్ట రాజన్న తండ్రి కామయ్య	0-10-0	
		మొత్తము :	0-16-5	

(సం) ఎన్. చెల్లప్ప,

కలెక్టరు, శ్రీకాకుళం.

తెలుగుసమాచారం: Ro.No.1-125/SKL/Advt.I/C1/87/21-12-87 Ref. Rc No.227/87SW5, dt. 15-12-1987 of the Dy. Director, Social Welfare, Srikakulam.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003. Vijayawada Acting Editor : S. Venkateswara Rao, Chief Editor : S. Radhakrishna. Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667

భూ సేకరణ ప్రకటన

కలెక్టరు వారి కార్యాలయము, శ్రీకాకుళం

లేఖా సంఖ్య. 402/87/సాం.సం.(1) తేది: 13-12-87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

1923వ సంవత్సరము 38వ చట్టమువలన సవరించబడిన 1894వ సంవత్సరపు భూసేకరణ చట్టము 6వ సెక్షను రూఢి ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 0-92-5 హెక్టార్ల/విస్తీర్ణంగల మెట్ట/వల్లం భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీన వర్గముల వారికి యిండ్లస్థలములు కల్పించు నిమిత్తము అవసరమైనందున భూసేకరణ, చట్టంలోని 3.7 విభాగంక్రింద కలెక్టరువారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు నందిగాం మండల రెవిన్యూ అధికారివారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరువును జారీచేయవలసినదిగా ఆదేశింపడమయినది. శ్రీకాకుళం జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 6వ విభాగంక్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు (1)/(2)వ ఉపవిభాగం క్రింద శ్రీకాకుళం జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉపవిభాగములో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీనుండి 15రోజులు మూసినమీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనంచేసుకోవలసిందనికూడాఆదేశిస్తున్నారు. అదిభూమిప్లానును నందిగాం మండల రెవిన్యూ అధికారివారి కార్యాలయములో ఉంచదమయినది దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం మండలం : నందిగాం గ్రామం శింగువురం

సర్వేనెం	విస్తీర్ణం హెక్టాలు	భూమి యొక్క వర్గీకరణం	భూస్వామి లేక అనుభవదారుని పేరు
8/3	0-01-0	మెట్టు	పట్ట పాపయ్య తండ్రి శిరమయ్య
8/4ఎ	0-12-0	"	పట్ట మాధవరావు తండ్రి కారియ్య పట్టు పాపయ్య తండ్రి శిరమయ్య నాకు శిరపయ్య తండ్రి రామయ్య బంగారి రామయ్య తండ్రి గురయ్య తుంగాన సుందరమ్మ భర్త లచ్చయ్య పట్ట గడ్డెన్న తండ్రి రంగారి నాకు దేశరావు తండ్రి పరదయ్య
8/4బి	0-04-0	"	నాకు లచ్చయ్య తండ్రి నారాయణ
14/7	0-01-5	"	పజ్జం పుడుపోత్తం తండ్రి చల్లయ్య
14/8	0-03-0	"	పజ్జం చిరంజీవులు తండ్రి చల్లయ్య
15/3	0-01-0	"	పోలాకి రామలక్ష్మి తండ్రి కడువువాటు
15/4	0-02-5	"	తాడి సత్యంనాయుడు తండ్రి జగన్నాయకులు
15/5ఎ	0-04-0	"	-దిటో-
15/5బి	0-01-5	"	పోలాకి అప్పలమ్మ భర్త అప్పంపాయి
15/5సి	0-01-5	"	పోలాకి నరసయ్య తండ్రి కర్రెన్న
15/6	0-04-5	"	పోలాకి సవరయ్య తండ్రి శిమ్మయ్య
15/7	0-07-5	"	పోలాకి రామలక్ష్మి భర్త కడువువాడు
15/8	0-15-0	"	తాడి సత్యంనాయుడు తండ్రి జగన్నాయకులు
15/21ఎ	0-02-0	"	పోలాకి నర్సయ్య తండ్రి కర్రెన్న
15/21బి 15/21సి	0-01-0 0-01-0	"	పోలాకి అప్పలమ్మ భర్త అప్పంపాయి
15/21డి	0-01-0	"	పోలాకి నర్సయ్య తండ్రి కర్రెన్న
15/20	0-03-0	"	పోలాకి ఎవరయ్య తండ్రి శిమ్మన్న
15/22	0-02-0	"	పోలాకి రామలక్ష్మి భర్త కడువువాడు
15/23	0-02-5	"	తాడి సత్యంనాయుడు తండ్రి జగన్నాయకులు
16/1	0-12-0	"	తాడి కలమమ్మ భర్త అప్పంపాయి
16/2	0-01-5	"	కుప్పిరి ఈశ్వరరావు తండ్రి రామమూర్తి
16/3	0-01-5	"	కుప్పిరి అప్పారావు తండ్రి నారాయణ
16/4	0-03-0	"	కుప్పిరి మల్లేశ్వరరావు, మోహనరావు తండ్రి వసుదేవు
16/5	0-03-0	"	పోలాకి లీలయ్య తండ్రి రామయ్య

(సం) ఎన్. చెల్లప్ప,

కలెక్టరు, శ్రీకాకుళం.

తెలుగు సమాచారం :

Ro No : 1-125/SKL/Advt I/C1/87/dt 21-12-87. Ref: Rc. No. 227/87/SW5/dt 15 12 87 of the Dy. Director, Social Welfare, Srikakulam

నెల్లూరు,ప్రకాశం వార్తా వాహిని

నెల్లూరుజిల్లాకు తుఫాను సహాయం 6 కోట్లు

వెంకటగిరి, డిశంబరు 27 :

నెల్లూరు జిల్లాలో తుఫాను నివారణ సహాయ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు కోట్ల అయిదు లక్షల ఎనభయి వేల రూపాయలు మంజూరు చేసిందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రులు నెల్లూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ బి. వి. మోహనరెడ్డి తెలియచేశారు.

ఇందులో విద్యుత్ శాఖకు కోటి డెబ్బై ఎనిమిది లక్షలు, నీటి పారుదల శాఖకు కోటి అరవయి లక్షలు, పామాహిక వ్యవసాయ దావులకు రు. 25 లక్షలు, వ్యవసాయంకు రు. 13,25,000లు, జాతీయ రహదారులకు రు. 40 వేలు, చేనేత పరిశ్రమకు రు. 4,11,000లు, పరిశ్రమలకు లక్ష అరవయి అయిదు వేలు, వైద్య ఆరోగ్య శాఖకు రు. 80 వేలు, నెల్లూరు మునిసిపాలిటీకి పది లక్షలు, గూడూరు, కావలి మునిసిపాలిటీలకు రు. 5 లక్షల వంతున కేటాయింపబడింది. తుఫాను కారణంగా నష్టపోయినవారికి రెండు కోట్ల ఆరు లక్షల తొంభయి నాలుగువేల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందచేసినట్లు మంత్రి తెలియచేశారు. (వి)

అతిసారవ్యాధికి మళ్ళీ ముగ్గురి బలి

వెంకటగిరి, డిశంబరు 27 :

జరంకి మండలం బ్రాహ్మణకాకు చెందిన ఒక స్త్రీ, ఒక పురుషుడు, కమ్మపాలెంకు చెందిన మరో వ్యక్తి అతిసారవ్యాధి సోకి చనిపోయారు. పరిసర గ్రామాలలో యిటీవల 12 మంది చనిపోయారు. ఆరోగ్యశాఖవారు సత్వరమే వ్యాధినిరోధక చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు. (నవా)

నెల్లూరుజిల్లాలో కాంగ్రెస్ పునరుద్ధీప్తికినాంది

వెంకటగిరి, డిశంబరు 27 : ఈనెల 22న ప్రధాని రాజీవ్‌గాంధీ నెల్లూరువచ్చిన సందర్భంగా నెల్లూరువారు ఈ జిల్లాలో కాంగ్రెస్ పునరుద్ధీప్తికి పూర్వపు జోస్సువ్యాన్ని పొందుటకునాంది అయిందని ప్రజలు భావిస్తున్నారు.

శ్రీ రాజీవ్‌ను చూచేందుకు జిల్లా నలుమూలల నుండి లక్షలాదిమంది వచ్చారు. ప్రధాని సభకు వచ్చినంతమంది యిదివరలో మహాత్మాగాంధి, నెహ్రూశ్రీమతి, ఇందిరాగాంధి సభలకు కూడా రాలేదని జనప్రతి. (నవా)

ఐ.టి.ఐ. విద్యార్థుల ఇబ్బందులు

శ్రీధరవలం, డిశంబరు 27 : కనీస సౌకర్యాలు లేక యిక్కడి ఆశ్రమ పారిశ్రామిక శిక్షణ కేంద్ర విద్యార్థులు అనేక యిబ్బందులకు గురవుతున్నారు.

ఈ ఐ.టి.ఐలో లైబ్రరీ, ఆటస్థలం, వైద్యసదుపాయాలు లేవని విద్యార్థులు చెబుతున్నారు. (నవా)

రోడ్డు దుస్థితి

ఇంకొల్లు, డిశంబరు 27 : ఇంకొల్లు-గంగవరం రోడ్డు అధ్వాన్నంగా వుంది. కాలేజి విద్యార్థినీ విద్యార్థులు అవస్థపడుతున్నారని ఎస్.ఎస్.యు.ఐ. నాయకుడు శ్రీ ప్రతిపాటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ రోడ్డు విషయమై మంత్రులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా వుందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశాడు. (నవా)

ప్రగతిపథంలో ఇంకొల్లు

ఇంకొల్లు, డిశంబరు 27 : ప్రకాశంజిల్లా మండలకేంద్రమయిన ఇంకొల్లు రమారమి 12వేలమంది ప్రజానీకంతో, విద్య, వైద్య, వైజ్ఞానికరంగాలలో పురోగమనంతో వయనిస్తోంది.

ఇప్పుడు జీవనాధారమైన వరిపండ వాణిజ్యపరమైన ప్రత్తిపంటకు ప్రధాన కేంద్రంగా నుండుటతో ప్రత్తికొనుగోలు యీడ్డునిల్చింది. ఇప్పుడిదు ఎన్నింగు మిల్లులు పనిచేస్తున్నాయి. ఇప్పుడు వంతిక పంటను ఇప్పుడనే దారం తీయాలనే సంకల్పంలోకు. 11కోట్లూపెట్టుతో కో-ఆపరేటివ్ స్పిన్నింగు మిల్లుకు శ్రీకారం ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ మిల్లు చైర్మన్ శ్రీ రావి మూర్తయ్య చౌదరి నేతృత్వంలో మిల్లు కట్టడపు పనులు చురుకుగా సాగుతున్నాయి.

ప్రజాపరిషద్ కార్యాలయం, మండల రెవిన్యూ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణపుపనులు 88శాతం పూర్తి అవుతాయని పంచాయితీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఆర్. సాంబశివరావు తెలియజేశారు.

విద్యారంగంలో నీలమోహన్ జూనియర్ కాలేజి, డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ హైస్కూలు, ప్రాథమిక పాఠశాలలతో విరాజిల్లుతోంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వుంది.

ఇప్పుడు వాగుంచెరువు నుండి రక్షిత నీటి పథకం ద్వారా గ్రామంలోకి నీటి సరఫరా జరుగుతోంది. ఇప్పుడు బస్సు స్టాండునుండి ఎన్నో బస్సులు వచ్చి పోతుంటాయి. ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉంటోంది. త్వరలో బస్సుస్టేషను నిర్మాణానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. వ్యాపార రంగంలో ప్రముఖ స్థానం వహించిన ఇంకొల్లుకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ భవనం అంకిరెడ్డి నాయకత్వంలో మరింత పురోగమించగలదు. (నవా)

నెల్లూరుజిల్లాలో వె.బ.త. వారికి ప్రాతినిధ్యానికై వినతి

వెంకటగిరి, డిశంబరు 27 : ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఈ నెల 22న నెల్లూరు సందర్శించినసందర్భంగా వి.సి.సమాజ్య గౌరవాధ్యక్షులు శ్రీ పి.వీరయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణగౌడ్ ఒక వినతిపత్రాన్ని అందజేశారు.

నెల్లూరుజిల్లాలోని మొత్తం జనాభాలో 52శాతం వెనుకబడిన కులాలకు చెందినవారు వున్నారని, కాని-వారికి రాజకీయ రంగంలో ప్రాతినిధ్యము లేదని వారు పేర్కొన్నారు.

వారికి తగిన ప్రాతినిధ్యం, సౌకర్యాలు మనుగడేలా చూడాలని ఆ పత్రంలో వారు కోరారు. (వి)

ఇల్లెందులో శీనయ్యసేన

ఇల్లెందు, డిశంబరు 27 : ఇల్లందులో కొంతమంది యువకులు కలసి శీనయ్యసేనను స్థాపించదమన్నట్లు అర్గనైజర్ శ్రీ బి. వి. రత్నాలరావు తెలిపాడు.

ముఖ్యమంత్రి కుటుంబ పరిపాలన గట్టుమీద మాజీమంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి బహిర్గతం చేస్తున్నా ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వడం లేదని, అందువల్ల నిస్వార్థపరుడైన శీనయ్యకు తోడుగా నిలిచెందుకై మేము "శీనయ్యసేన"ను ఏర్పాటు చేస్తున్నామని శ్రీ రత్నాలరావు పేర్కొన్నాడు. (నవా)

హరిజనునిపై దాడి

కృష్ణదేవరాయం, డిశంబరు 27 : నందిగామ హరిజన కొమరయ్యపై పొరుగూంటాడు దాడిచేసి అయన్ను తీవ్రంగా గాయపరచారని కాంగ్రెసు ఎమ్మెల్యే శ్రీ కుందా లింగయ్య ఆరోపించాడు. (నవా)

నరసాపురం కళాశాల సాంస్కృతికోత్సవాలు

నరసాపురం, డిశంబరు 27 : స్థానిక వై. ఎన్. కళాశాల విద్యార్థి సంఘ సాంస్కృతికోత్సవాలు రెండు రోజులు వైభవోపేతంగా జరిగాయి.

మొదటిరోజు జరిగిన సభకు కళాశాల ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్.ఎస్.ఎన్. పంతులు అధ్యక్షత వహించగా, రాష్ట్రమైనారిటీస్ మైనార్టీకార్పొరేషను వైస్‌చైర్మన్ అహ్మద్ షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

కళాశాల పూర్వవిద్యార్థి శ్రీ షరీఫ్‌ను కళాశాల అధ్యాపకుడు శ్రీ కటికిరెడ్డి సత్యనారాయణ పరిచయంచేస్తూ స్థానిక కళాశాలలో ఏ.జి కోర్సు ప్రవేశపెట్టడానికి శ్రీ షరీఫ్ కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెల్పారు.

తమ కళాశాలలోనే విద్యాభ్యాసంచేసి ఉన్నతపదవి అలంకరించిన శ్రీ షరీఫ్‌ను కళాశాల కార్యదర్శి డా. చిమిర్లి సత్యనారాయణ సభికులకుపరిచయంచేశారు.

విద్య, వైజ్ఞానికరంగాలలో పురోగతిలో ఉన్న స్థానికుల వై. ఎస్. కళాశాలలో త్వరలో ఏ. జి. కోర్సులు ప్రారంభించడానికి కృషి సల్పుతానని శ్రీ షరీఫ్ హామీ యిచ్చాడు.

ప్రముఖ సాహితీవేత్త, సాహిత్య అకాడమీ సభ్యులు, తెలుగు ప్రధాన అధ్యాపకుడు శ్రీ మిరియాల రామకృష్ణను శ్రీ కె. వెంకటాచారి పరిచయం చేశారు.

ఎందరో మహానుభావులను ప్రసాదించిన శ్రీ వై. ఎస్. కళాశాలను శ్రీ రామకృష్ణ ప్రశంసిస్తూ, రాజకీయ నాయకులనే గాక ప్రముఖ సినీనటులు చిరంజీవి, కృష్ణంరాజు, దర్శకుడు శ్రీ దాసరి ఈ కళాశాలలోనే విద్యాభ్యాసం చేసి దేశంలో ఉన్నతస్థాయిలో ఉన్నారని, శ్రీ చింతా దీక్షితులు, శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి ఈ కళాశాల విద్యార్థులుగా దేశంలో అందరి కీర్తిని అర్జించారని ఆయన అన్నారు.

విద్యార్థి సంఘ అధ్యక్షుడు విద్యార్థిసంఘ నివేదిక చదివాడు.

కళాశాల అధ్యక్షుడు శ్రీ డాక్టర్, కార్యదర్శి శ్రీ మంగయ్యనాయుడు శ్రీ రామకృష్ణను ఘనంగా సన్మానించారు.

విద్యార్థులుసాంస్కృతికార్యక్రమాలు జరిపారు.

శ్రీ షరీఫ్ బహుమతిప్రదానంచేశారు.

రెండవరోజు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. చిమిర్లి సత్యనారాయణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్‌కలెక్టరు శ్రీ సమీర్‌శర్మను సన్మానిస్తూ సభకు పరిచయం చేశారు.

విద్యార్థులు కళాశాలకు వేడుకట్టేటట్లు సంపాదించాలని శ్రీ శర్మ కోరారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త డా. ఇంగ్ఖాల మహతి శంకర్ మాట్లాడుతూ, నరసాపురానికు పుట్టినిల్లయిన శతావధాని శ్రీ కడిమెళ్ళ వరప్రసాద్, హరికథాపితామహులు శ్రీ పెద్దింటి దీక్షితదాసు నరసాపురానికి పేరుప్రఖ్యాతులు రావడానికి ముఖ్య కారకులని అన్నారు.

తెలుగుభాష పొందుతున్న గౌరవం గురించి శ్రోతలు అనందించే విధంగా ఉపన్యసించారు.

జాతీయ స్థాయిలో ఎన్. సి. సి. శిక్షణలో ద్వితీయ స్థానం పొంది కళాశాలకు ప్రతిష్ట తెచ్చిన ఛీఫ్ కెడెట్ కమాండర్ శ్రీ ఎస్. ఎస్. వి. రామశాస్త్రి, సబ్ లెఫ్టినెంట్ శ్రీ కటికిరెడ్డి సత్యనారాయణలను విద్యార్థి సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఘనంగా సత్కరించి సన్మానించారు.

శ్రీసమరకళర్మ అనాటి కార్యక్రమాల విశేషాలను బహుమతి ప్రదానం చేశారు.

లెక్చరర్ ప్రిన్సిపాల్ స్వాగతం పల్కగా అందున కుమారి ఇ. వి. ఎస్. భాగ్యలక్ష్మి వందన సమర్పణ చేసాడు. (నవా)

స్పీడు బ్రేకర్లకై ప్రజలు విజ్ఞప్తి

శ్రీకాళహస్తి, డిసెంబరు 27 : గాజుల మండల పంచాయితీలో మెయిన్ రోడ్ ప్రక్కన గల అప్పర్ ప్రైమరీ పాఠశాల సమీపంలో స్పీడు బ్రేకర్లు ఏర్పరచవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు. 300 మంది విద్యార్థులు చదువుకొంటున్న ఈ పాఠశాల ఎదుట రోడ్డుపై వాహనాల రాకపోకలు ఎక్కువగా వుండుట చేత ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు అంటున్నారు.

ఈ విషయమై అధికారులకు పలుసార్లు విజ్ఞప్తి చేసినప్పటికి ప్రయోజనం లేకపోయిందని వలువురు అంటున్నారు.

రాజీవ్‌గాంధీకి కాళికాదేవి విగ్రహం బహూకృతి

వెంకటగిరి, డిశంబరు 27 : ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి నెల్లూరు వచ్చినప్పుడు వారికి కాళికాదేవి కాంస్యవిగ్రహాన్ని శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి బహూకరించారు. (నవా)

అనంతాళ్ళూరు మృతి

శ్రీకాళహస్తి, డిశంబరు 27 : జి.వి. మిడిల్ స్కూల్ హెడ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. ఎ. అనంతాళ్ళూరు (90) చనిపోయాడు. వీరికి కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. (నవా)

సర్వాపురంలో టెన్నిస్ పోటీలు

సర్వాపురం, డిశంబరు 27 : 20వ ఆంధ్రకేసరి ఓపెన్ టెన్నిస్ టాంపిలింగ్ షిప్ పోటీలను సర్వాపురంలో ఈ నెల 21న పిఠాపురం సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ శ్రీ సురేష్ బహుగుణ ప్రారంభించారు. శ్రీ సమీర్‌శర్మ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎస్. వి. రావు స్వాగతం పలికారు.

21వ తేదీ జరుగుచు జరిగిన పురుషుల సింగిల్స్ పోటీలలో గుంటూరుకు చెందిన వి. వెంకటాచలం, 16.6 స్కోరుతో సర్వాపురంకు చెందిన పోలిశెట్టిని, గుంటూరుకు చెందిన అనిల్‌కుమార్ 10-3 స్కోరుతో దావల్లకు చెందిన ఎమ్. నాగేంద్రను, ఒంగోలుకు చెందిన వి. వి. పాండురంగారావు 10-3 స్కోరుతో సర్వాపురంకు చెందిన జె. సత్యనారాయణను, హైదరాబాద్‌కు చెందిన రవిశంకర్ 10.0 స్కోరుతో బెంగుళూరుకు చెందిన డే విడ్‌ను, వైజాగ్‌కు చెందిన గణేష్ 10.6 స్కోరుతో ఆర్.వి. రామరాజును ఓడించారు.

ఉదయశంకర్ (హైదరాబాద్) 10-7 స్కోరుతో శంకరరావు(సర్వాపురం)ను, వానుదేవరెడ్డి (హైదరాబాద్) 10-8 స్కోరుతో బుజ్జి (వైజాగ్)ను, వి. సుందరి (రాజమండ్రి) 10-2 స్కోరుతో మణి (తిరువరి)ని, ఎస్. కృష్ణ (తిరువరి) 10-4 స్కోరుతో ఎ. రాధాకృష్ణ (గుంటూరు)ను ఓడించారు. జూనియర్స్ పోటీలో ఎస్. జగన్ (ఏలూరు) 9-7 స్కోరుతో వి. వల్లంరాజు (ధీమవరం)ను, వి. యస్. శంకర్ (తాడేపల్లిగూడెం), 9-3స్కోరుతో జగన్మోహనరావు (రాజమండ్రి)ను, రజనీ శ్రీనివాస్ (వైజాగ్)9-4 స్కోరుతో వి. మోహనరంగ (రాజమండ్రి) ను ఓడించారు.

అదేరోజుసాయంత్రంజరిగినపురుషుల సింగిల్స్ పోటీలో నిహాద్. జనార్దనరావు (గుంటూరు) 10-2 స్కోరుతో ఆర్. రాంకుమార్ (వైజాగ్) ను, పి.ఎ. రాజు (తిరువరి)10-2 స్కోరుతో పి.మోహన్ (నరసాపురం) ను, కె. కృష్ణంరాజు (హైదరాబాద్) 10-2 స్కోరుతో ఎం. శ్రీనివాస్ (రాజమండ్రి) ను ఓడించారు.

పురుషుల డబుల్స్ పోటీలో టి. ఎ. రాజు, వి. మధుకుమార్ 10.2 స్కోరుతో ఎం.వి. శంకరరావు, ఎ.సూర్యనారాయణ రాజులను, దేవిడ్, ఎమ్.వి. రెడ్డి 10-5 స్కోరుతో వై. కె. రాజు, ఆర్. రమేష్‌లను ఓడించారు.

22, 23 తేదీలలో జరిగిన పురుషుల సింగిల్స్‌పోటీలో ఎమ్. సత్యనారాయణ (వైజాగ్) 10-2 స్కోరుతో ఎమ్.వి. రెడ్డి (విజయవాడ)ను, ఆర్.ఆర్.రమేష్ (వైజాగ్) 10.5 స్కోరుతో ఎమ్. శివప్రసాద్ (ఒట్టివంస)ను, రామరాజు (హైదరాబాద్)10-8స్కోరుతో శంకర్ (వైజాగ్)ను, ఎస్.టి.ఆర్. కుమార్ (రాజంపేట) 10-1 స్కోరుతో మోహనరంగా (రాజమండ్రి)ను,కృష్ణంరాజు (హైదరాబాద్) 10-8 స్కోరుతో గనేష్ (వైజాగ్)ను, ఎమ్. సత్యనారాయణ (వైజాగ్) 10-2 స్కోరుతో ఎమ్. వి. రెడ్డి(విజయవాడ)ను, ఆర్. రమేష్ 10-5 స్కోరుతో ఎమ్. శివప్రసాద్‌ను, సి. శ్రీనివాస్(నర్సాపురం) 10-3 స్కోరుతో కృష్ణ(తిరువరి)ను, కె. రామరాజు (హైదరాబాద్) 10-6 స్కోరుతో సి.హెచ్. జనార్ధనరావు(విజయవాడ)ను. కె. ఆర్. అరుణ్‌కుమార్ 10-2 స్కోరుతో సి. వెంకటాచలం (గుంటూరు)ను ఓడించారు.

సబ్‌జూనియర్స్ పోటీలో కృష్ణంరాజు (హైదరాబాద్) 8-0స్కోరుతో ప్రశాంత్ (విజయవాడ)ను, కె. జగన్మోహనరావు (రాజమండ్రి) 8-2 స్కోరుతో ఎమ్. నాగేంద్ర(దావల్లు)ను, ప్రశాంత్(విజయవాడ), 8-0 స్కోరుతో సి. శివప్రసాద్ (ఒట్టివంస)ను,కృష్ణంరాజు(హైదరాబాద్) 8-0స్కోరుతో సుబ్బారాజు(ధీమవరం)ను ఓడించారు.

జూనియర్స్ పోటీలో ఎమ్. వాసుదేవ రెడ్డి (హైదరాబాద్) 10-1 స్కోరుతో అరవింద్ (రాజమండ్రి)ను, శ్రీ సుందర్ (రాజమండ్రి) 9-0స్కోరుతో సిహెచ్. రాజేంద్రప్రసాద్ (ఏలూరు)ను పి.జి. రాజు (తిరువరి) 9-0 స్కోరుతో ఏడుకొండలు (ఏలూరు)ను, రామరాజు (హైదరాబాద్) 9-2 స్కోరుతో ఎ. పార్థసారథి (గుంటూరు)ను. ఎస్.టి.ఆర్ కుమార్ (రాజంపేట) 9-3 స్కోరుతో దాలాజీ (సుత్రాను)ను ఓడించారు.

శ్రీ కాళహస్తి, వాయిల్పాడులో 29 నామినేషన్లు

తిరుపతి, డిసెంబరు 27 : శ్రీకాళహస్తి-వాయిల్పాడు నియోజక వర్గం నుండి రాష్ట్రశాసన సభకు జరుగుచున్న ఉపఎన్నికలలో మొత్తం 29నామినేషన్లు దాఖలయ్యాయి. శ్రీకాళహస్తి స్థానానికి 17 మంది వాయిల్పాడు స్థానానికి 12 మంది అభ్యర్థులతమ నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేయడానికి శనివారం ఆఖరిరోజు. నామినేషన్లు పరిశీలన డిసెంబరు 28న జరుగుతుంది. నామినేషన్లు ఉపసంహరించుకొనేందుకు యదిగడువు డిశంబరు 30.ఎన్నిక జనవరి 20న జరుగుతుంది.

శ్రీకాళహస్తి తెలుగుదేశం హర్షిత శాసనసభ్యుని ఎన్నిక చెల్లదని కోర్టు ప్రకటించడంతో శ్రీకాళహస్తి ఉప ఎన్నిక, వాయిల్పాడు, శాసనసభ్యుడు శ్రీ ఎస్. ఆదూర్‌బాషారెడ్డి(కాంగ్రెస్-ఐ) మరణించడంతో వాయిల్పాడు ఉప ఎన్నిక అవసరమైంది.

చంద్రబాబు చలవవల్లే తె. దే. పతనం

తిరుపతి, డిసెంబరు 27 : రాష్ట్ర ప్రభుత్వం అవకతవకలు పాలనసాగిస్తూ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనే స్థితిలోఉన్నా, రాజ్యాంగప్రకారంతోక్కం చేసుకునేఅధికారం ఉన్నప్పటికీ కేంద్రం కలుగచేసుకోదని కేంద్ర పరిశ్రమల మంత్రిశ్రీ జంగం వెంగళరావు అన్నారు.

ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం కలుగచేసుకోవలసిన పనిలేదని, తెలుగుదేశంపార్టీ దానంతట అదే పతనం అవుతుందని అన్నాడు. తె.దే. పాలనపట్ల ప్రజలు తీవ్రంగా అసంతృప్తి చెందివున్నారని ఆయన అంటూ, ప్రజలలో వచ్చిన ఈ వైఖరితోయే సాధారణ ఎన్నికలలో కాంగ్రెసుకు అనుకూలం అవుతుందన్నాడు.

రు. 200 కోట్ల మేరకు 10 వేల బిల్లులు చెల్లించకుండా రాజధానిలోని నాలుగు విభాగాలలో ఉన్నాయని జిల్లా స్థాయిలో ఎంతమేరకు బిల్లులు చెల్లించకుండా నిలవఉన్నాయో ఆలోచించుకోవాలని శ్రీ జంగం అన్నాడు. ఈ బిల్లులు చెల్లించుకు రామారావు రాష్ట్రాన్ని, పనివాళ్ళయాన్ని కూడా విక్రయించగలరని వ్యంగ్యంగా అన్నాడు.

రామారావు చేస్తున్న వృధా ఖర్చులకు టి.టి.డి నిధులు, విద్యుత్ బోర్డు నిధులను వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ 35 సంవత్సరాల పాలనలో వచ్చిన ఆరోపణలం కంటే కొన్ని రెట్లుకు పైగా అవినీతిఆరోపణలు తెలుగుదేశం 4 సంవత్సరాల పాలనలోనేవచ్చాయని శ్రీ జంగం అన్నారు.

కేవలం ప్రజలను మభ్యపెట్టడానికే రామారావు దర్యాప్తు కమిటీని నియమించుకున్నారని, ఆ యన చెప్పినవిధంగా దర్యాప్తు జరిగితే కనీసం 20 ఏళ్లు పడుతుందని, అసలు యానికి రామారావుగానీ, వెంగళరావుగానీ ఉండరని అన్నాడు. వాస్తవంగా విధాన పరపాలనకుంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని నియమించమని కేంద్రాన్ని ఎందుకు అడగలేదు అని ప్రశ్నించాడు.

తెలుగుదేశంపార్టీ పతనానికి రామారావు వివాదాస్పద అల్లుడైన చంద్రబాబునాయుడే కారణంఅవుతాడని అంటూ శ్రీకాళహస్తి, వాయల్పాడు ఉపఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు పర్యటనవల్ల కాంగ్రెస్‌పార్టీకి ఎక్కువ ఓట్లు లభిస్తాయని అన్నాడు.

తెలుగుదేశం మాజీ శాసనసభ్యుడు శ్రీ దళవాయి రామిరెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో అనేకమంది తెలుగుదేశం కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని చెప్పారు.

కేంద్రమంత్రిగా వుండి రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ఏమీ కృషి చేయలేదన్న తెలుగుదేశంపార్టీ విమర్శను ప్రస్తావిస్తూ ఈ ప్రశ్న పార్లమెంటులో అడిగితేసరయిన సమాధానంచెప్పగలనని శ్రీ జంగం అన్నాడు. రాష్ట్రిమూలోఏదయిన అభివృద్ధిజరిగితే నా పాలనలోనే జరిగింది కాని మరే వ్యక్తివల్ల సాధ్యం కాలేదన్నాడు.

పరిశ్రమలకు కావలసిన ప్రోత్సాహకాలన్నీ రాష్ట్రప్రభుత్వం చేకూర్చలేనప్పుడు పరిశ్రమలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించాడు.

పల్లెసీమలో వెలుగుతీగలు

కందుకూరు, డిశంబరు 27: కందుకూరు డివిజన్‌కు సంబంధించిన తొమ్మిది మండలాలలో, ఈ సంవత్సరం అక్టోబరు నెలాఖరు వరకూ 157 ముఖ్య గ్రామాలకు 101 కుగ్రామాలకు విద్యుదీకరణ చేయటం జరిగిందని,డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ టి. రామకృష్ణయ్య తెలియజేసాడు.

ఫాస్మా పథకం కింద రైతులకు సహాయం

కందుకూరు డివిజన్‌కు 1987-88 సంవత్సరం రబీ సీజన్‌లో ఫాస్మా పథకం క్రింద 3,142 మినికిట్లు, చిన్నకారు, సన్నకారు రైతులకు పంపిణీ చేస్తామని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ కె. సాంబశివరావు నేడొక ప్రకటనలో తెలిపాడు. ఈ మినికిట్లను మండలాల వారీగా మండల రెవెన్యూ కమిటీల ద్వారా రైతులకు పంచుతారు. షె.కు. రైతులకు 50 శాతం, షె.కు.ఆ రైతులకు 10 శాతం, అర్హికంగా షె.బ. వారికి 5 శాతం, పెట్టె వ్యవసాయ అభివృద్ధి కొరకు ఎన్నుకోబడ్డ రెండు గ్రామాలకు 25 శాతం పంపిణీ చేయబడుతుందని అయన చెప్పాడు. పథకం క్రింద జొన్న, వేడుశనగ, కుసుమ పంచుతారని ఆయన తెలిపాడు. (నవా)

బస్సుస్టాప్ ఏర్పాటుకు వినతి

సీలేరు, డిశంబరు 27 : అరకులోయ నుండి కాకినాడ, రాజమండ్రి వెళ్లు ఆర్.టి.సి. బస్సులను మండల కేంద్రమైన దుంబ్రిగుడలో ఆపాలని మండల ప్రజలు కోరుతున్నారు. కాకినాడ, రాజమండ్రి వెళ్ళుటకు అరకులోయ వెళ్ళవలసివస్తుందని, ఆర్.టి.సి అధికారులు దీనిని గుర్తించి దుంబ్రిగుడలో ఎక్స్‌ప్రెస్ స్టాపు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు. (నవా)

ఇండిపెండెంట్ నామినేషన్

శ్రీకాళహస్తి, డిశంబరు 27 : శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజక వర్గానికి శ్రీ గూడూరు సర్వేశ్వరరావు ఇండిపెండెంటుగా నామినేషన్ దాఖలుచేశారు. తీనితో రెండు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ ఆఫీసరు తెలిపాడు.

శ్రీ సర్వేశ్వరరావు వాయిల్పాడు నియోజక వర్గంలో కూడా నామినేషన్ దాఖలు చేస్తున్నాడు. (నవా)

శ్రీ కాళహస్తిలో నాదస్వర కచ్చేరి

శ్రీకాళహస్తి, డిసెంబరు27: శ్రీకాళహస్తి సంగీత పాడ్యకళాకారుల కమిటీ ఆధ్వర్యాన శ్రీ పద్మరు సంగీతత్రిమూర్తుల సప్తమ వార్షికోత్సవం వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా రేడియోఆర్టిస్టు శ్రీ కె. సుందరగోపాల్, శ్రీ కె. వెంకట సుబ్బయ్య, శ్రీ ఎస్. ఆర్. చిన్నరాజా, శ్రీ టి.జి. దుత్తుకూరుస్వామి నాదస్వర కచ్చేరి జరిగింది. (నవా)

పొదిలి, డిసెంబరు 27 : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆంధ్ర ప్రాంత సంఘచాలక్ శ్రీ విష్ణుపంతేని లింగయ్య చౌదరి ఆకస్మిక మృతి పట్ల ప్రకాశం జిల్లా వ్యవస్థాపకులు పెన్నేటి యోగయ్య ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేశారు. (నవా)

బూతు సాహిత్య చిత్రాలను నిషేధించాలి

కందుకూరు, డిశంబరు 27 : పి.డి.ఎస్. యు. రాష్ట్ర కమిటి పిలుపుమేరకు గా నిర్వహించిన అర్ధర్యంలో అశ్లీల బూతు సాహిత్యాలను వ్యతిరేకిస్తూ, బూతుచిత్రాలను నిషేధించాలని, స్త్రీలను కించపరచే సాహిత్యాలను రద్దు చేయాలని కోరుతూ దాదాపు200మంది విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనతోపాటు ఎం.ఆర్.ఓ. ఆఫీసు ముందు, పట్టణ ముఖ్యమైన సెంటర్లలో అశ్లీల బూతుసాహిత్యాన్ని, బూతు పత్రికలను రద్దు చేశారు.

పట్టణ అధ్యక్షుడు శ్రీ పల్లాటి శ్రీరాములు, సహాయ కార్యదర్శి శ్రీ వి. గోవిందయ్య ప్రసంగిస్తూ, ఈనాటి అశ్లీల బూతు సాహిత్యం యువతరాన్ని నిర్వీర్యంగా చేస్తోందని, స్త్రీలను గౌరవించకుండా ఆడిపోసుకోవటం సరుకుగా, విలాసవస్తువుగా ఉపయోగించుకుంటున్నారని, సాహిత్యరంగాలలో సైతం స్త్రీలను కించపరచేవిధంగా వర్ణించటం సిగ్గుచేటని ఇలాంటి విషసంస్కృతిని విడనాడి ప్రజలు నూతన ప్రజాస్వామిక సంస్కృతిని అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అసభ్యకర ప్రవర్తన

కందుకూరులో పద్మ, అదిలక్ష్మి అనువారలు అసభ్యకరంగా ప్రవర్తించారన్న నేరారోపణపై అరెస్టుచేసి కందుకూరు పోలీసులు కోర్టుకు హాజరుపరచగా పై యిద్దరువురిని 10రోజులు రిమాండుకు పంపుచూ అడిషనల్ మున్సిఫ్‌మేజిస్ట్రేట్ శ్రీ ఆవధాని, సురేంద్రరావుకు 6నెలలు శిక్షనకారాగారశిక్ష విధించారు. (నవా)

కొనతనేరు సొసైటి ఎన్నికలలో "గాలి" విజయం

శ్రీకాళహస్తి, డిశంబరు 27:కొట్టం చేరు మండలం కొనతనేరి సింగిల్‌విండో సొసైటి ఎన్నికలలో అధ్యక్షుడుగా శ్రీ గాలి శ్రీనివాసులునాయుడు, ఉపాధ్యక్షుడుగా శ్రీ పోనినేని చిరంజీవులు నాయుడు గెలుపొందారు.

డైరెక్టర్లుగా శ్రీ దావులూరి చిన్నస్వామి నాయుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ టి. వెంకయ్య, శ్రీ కె. వెంకటయ్య, శ్రీ జి. రామకృష్ణమ నాయుడు, శ్రీ కె. శ్రీనివాసులు, శ్రీ పి. నరసింహులు నాయుడు, శ్రీ వి. రామచంద్రారెడ్డి, శ్రీ ఎం, వాసునాయుడు, శ్రీ కె. శివరాజు గెలుపొందారు. (నవా)

టి.టి.డి. ఉద్యోగిచౌర్యం

తిరుపతి, డిశంబరు 27: తిరుమలతిరుపతి దేవస్థానం ఉద్యోగి ఒకరుకొన్ని వెండి నాణాలు దాచుకుంటూవున్న సమయంలో సెక్యూరిటీగార్డు పట్టుకున్నట్లు అలయ జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ రమేష్‌బాబూర్ తెలిపాడు. ఉద్యోగిని సస్పెండు చేయడం జరిగిందని ఆయన చెప్పాడు.

కలువబాల

డిసెంబర్ 16-31 సంచిక

ప్రత్యేక

క్రీడారంగం:

మహిళల టేబుల్ టెన్నిస్ విజేత అస్సాం

ప్రదేశ్‌పడు, డిసెంబరు 27 : ఇక్కడ జరుగుతున్న ద్వితీయ జాతీయ పోటీలో అస్సాంజట్టు 3-1 స్కోరుతో పశ్చిమబెంగాల్‌ను ఓడించి మహిళల టేబుల్‌టెన్నిస్ టీమ్ ఫైనల్‌కు చేరుకున్నారు.

గుజరాత్ 3-0 స్కోరుతో తమిళనాడును ఓడించి కాంస్యపతకాన్నిగెల్చుకుంది.

అస్సాంకు చెందిన మొనాలిసాదాసువా సింగిల్స్ పోటీలో 21.11, 21-16 స్కోరుతో దివ్యానెబగాచిని ఓడించి అస్సాంకు మంచి స్థిరిని కల్పించింది. రెండవపోటీలో పశ్చిమబెంగాల్‌కుచెందిన పైతాలీదాస్ 18-21.21-16.21-11 స్కోరుతో అస్సాంకుచెందిన మదాలిసా దాసువాను ఓడించింది.

డబుల్స్‌పోటీలో అస్సాంకు చెందిన మొనాలిసాదాసువా, మదాలిసా దాసువాలు విజయంపొంది ఆరో 21-17, 21-15 స్కోరుతో పశ్చిమబెంగాల్‌కు చెందిన దివ్యాని బగాచీ, పైతాలీదాస్‌లను ఓడించారు.

రివర్స్ సింగిల్స్ పోటీలో మొనాలిసాదాసువా 20-2, 21-17, 21-13 స్కోరుతో పైతాలీదాస్‌ను ఓడించింది.

పురుషుల టేబుల్‌టెన్నిస్ పోటీలో అస్సాం 5-3 స్కోరుతో తమిళనాడును ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించింది. కర్నాటక 5-3స్కోరుతో కేరళను ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించింది.

కారికట్‌లో జరిగిన మహిళల వారీదాల్ నేషనల్‌ఫైనల్స్ పోటీలో కేరళజట్టు ఢిల్లీని ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించింది.

సూరత నేషనల్ పోటీలో తమిళనాడు జట్టు 15-5, 15-3, 15-10 స్కోరుతో ఆంధ్రప్రదేశ్‌ను ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించింది.

పురుషుల వారీదాల్ పోటీలో కేరళ 14-16, 15-7, 16-14, 15-9 స్కోరుతో ఢిల్లీని ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించింది.

కొచ్చిన్‌లో జరిగిన పురుషుల హాకీ పోటీలో పంజాబ్ 6-0 స్కోరుతో తమిళనాడును ఓడించింది.

తిరుచూర్‌లో జరిగిన పురుషుల డాన్సెట్ బాల్ నేషనల్ ఫైనల్స్ పోటీలో బీహార్ జట్టు 63-49 స్కోరుతో పంజాబ్‌ను ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించింది. బీహార్‌జట్టు ఫైనల్స్‌లో తమిళనాడుతో ఆడుతుంది.

మహిళల డాన్సెట్ బాల్ ఫైనల్స్ పోటీలో మహారాష్ట్ర జట్టు పంజాబ్‌తో ఆడుతుంది.

తిరుచూర్‌లో జరిగిన పురుషుల 200 మీటర్ల బ్రెస్ట్రోక్ పోటీలో కేరళకు చెందిన ఎస్. రాధాకృష్ణన్‌కు బంగారు పతకం, మహారాష్ట్రకు చెందిన మిలింద్ సోమన్‌కు వెండి పతకం, తమిళనాడుకు చెందిన టి.ఎమ్. అడీకు కాంస్య పతకం లభించాయి.

మహిళల 100 మీటర్ల బ్రెస్ట్రోక్ పోటీలో మహారాష్ట్రకు చెందిన సోనాలి రేడ్ కొత్తరికార్డు స్థాపించి బంగారు పతకాన్ని గెల్చుకొంది.

4 × 100 మీటర్ల ఫ్రీస్టైల్ రిలే పోటీలో కేరళ బంగారుపతకాన్ని, తమిళనాడు వెండి పతకాన్ని, బెంగాల్ కాంస్య పతకాన్ని గెల్చుకున్నాయి.

పురుషుల స్ప్రింగ్ బోర్డు డైవింగ్ పోటీలో మహారాష్ట్రకు చెందిన నరేష్ హంబోల్కర్ కొత్త రికార్డు స్థాపించి బంగారు పతకాన్ని గెల్చుకున్నాడు. బెంగాల్‌కు చెందిన అరిదమన్‌ఘోష్‌కు వెండి పతకం, ఢిల్లీకి చెందిన సమీర్ బాదరికి కాంస్య పతకం లభించాయి.

కొచ్చిన్‌లో జరిగిన పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీ 82.5 కిలోల విభాగంలో పంజాబ్‌కు చెందిన హర్. ఎస్. బీమాకు బంగారు పతకం, మహారాష్ట్రకు చెందిన పరంపర్ సింగ్‌కు వెండి పతకం, ఢిల్లీకి చెందిన జస్‌బీర్ సింగ్‌కు కాంస్య పతకం లభించాయి.

మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలో 67.5 కిలోల విభాగంలో పంజాబ్‌కు చెందిన ధారతీసింగ్‌కు బంగారు పతకం, కర్నాటకకుచెందిన సరస్వతి ప్రభుత్‌కు వెండిపతకం, కర్నాటకకుచెందిన సరళ రెడ్డికి కాంస్యపతకం లభించాయి.

పురుషుల 90 కిలోల విభాగంలో పి. జగన్నాథన్ (మహారాష్ట్ర), బంగారు పతకం, గురుదీప్‌సింగ్ (జమ్ముకాశ్మీర్) వెండిపతకం, సైలేందర్‌సింగ్(పంజాబ్) కాంస్యపతకం గెల్చుకున్నారు.

అక్రమ సంబంధం హత్యకు దారితీసిందా ?

అశ్వారావుపేట, డిసెంబరు 27 : వైద్యుడు నూరిహత్యకు పాల్పడ్డారని అన్న ఆరోపణపై నిర్బంధించిన రంజాన్‌బీని పాల్వంచ పోలీసులు కోర్టుకు హాజరు పరిచినట్లు తెలియవచ్చింది.

వైద్యుని మృతిపై ఎస్.బి.ఆర్.కూడా యివ్వని పోలీసులు రంజాన్‌బీని నిర్బంధించిన విషయం "ఆంధ్రపత్రిక" ప్రచురించినసంగతి పాఠకులకు తెలిసినదే.

పత్రికలో ఈ విషయం ప్రచురించటంతో ప్రాథమిక రిపోర్టు తయారుచేసి రంజాన్‌బీని కోర్టుకు పంపారు.

డాక్టర్ హత్యపై అనుమానంలో నిర్బంధించిన కొంటిని కూడా పోలీసులు విడిచిపెట్టినట్లు తెలిసింది.

అయితే వైద్యుని మృతి హత్యా? ఆత్మహత్యా? సహజమరణమా? యింకా మిస్టరీగానే మిగిలిపోయింది.

వైద్యునికి, తనకు అక్రమసంబంధం వున్నవిషయం వాస్తవమేనని, అయితే వైద్యుని మరణంతో తనకు ఎటువంటి సంబంధంలేదని రంజాన్‌బీ తనమొదటి రిపోర్టులో తెలిపినట్లు ఆమె బంధువర్గాలు తెలిపాయి.

రంజాన్‌బీతో వైద్యుడు శారీరకంగా ఒకచోటలో కలసివున్నాడని, తర్వాత అయనకు నాడీస్పందన పెరిగి తట్టుకోలేక మృతిచెంది వుంటాడని పోస్టుమార్టం నిర్వహించిన వైద్యులు తెలిపినట్లు తెలుస్తోంది.

వైద్యునికి, రంజాన్‌బీకి గత అరేడు మాసాలనుంచి అక్రమసంబంధం కొనసాగుతున్నదని, పోలీసుల కథనం, హఠాత్తుగా మరణించిన వైద్యుడిని రంజాన్‌బీ తొన్న చేనులో వదిలి పారిపోయి వుంటుందని పోలీసులు భావిస్తున్నారు.

చేనులో వున్న శవాన్ని ఎవరికి వారే భయపడి పోలీసులకు తెలియకపోయేసరికి చేను యజమానే రిపోర్టు యివ్వటంతో అసలు కథ బయటపడింది.

చేనులో తనను కలిసాక డాక్టరుమంచి నీళ్ళు అడిగాడని నీళ్ళుతెచ్చి యిచ్చేప్పటికి అయన మరణించాడని, రంజాన్‌బీ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది.

అయితే డాక్టరు మరణం హత్యవల్లనే సంభవించిందన్న ప్రచారం జరగటంతో పోలీసులు రంజాన్‌బీని నిర్బంధించి హత్యాయత్నం అంటగట్టే ప్రయత్నంలో వుండేసరికి పోలీసులు చివరకు రంజాన్‌బీ నిర్బంధం విషయం పత్రికలు బయటపెట్టేసరికి రంజాన్‌బీని నిర్బంధం నుంచి విముక్తిచేసి కోర్టుకు హాజరు పరిచారు. (నా.వా)

RK 151
రామకృష్ణా
సబ్‌మెర్జిబుల్ పంపులు
పంపు సెట్స్ నోవాడండి.
పంచాయితీరాజ్ (part of A.P)
Agl. బ్యాంకులు
A.P.I.D.C. వారితో
కాంట్రాక్టు కలదు.
అమ్మకము తదుపరి
ఉచిత సర్వీసు.
జిల్లాలో 20 సంవత్సరాల
అనుభవము గల
ఏకైక సంస్థ !!
శ్రీ రామ కృష్ణ ఇంజనీరింగ్ కంపెనీ
నిడదవోలు
నిడదవోలు ఫోన్ 71
రాజమండ్రి ఫోన్ 5117

ఎర్రగులాబి

"ఎదురింటి అమ్మాయి"

ఆడవాళ్లం మనసులో స్థానం ఏర్పరచు కోవడానికి మగవాళ్ళు ఎన్నిఎత్తులు వేస్తారో,ఎంత నటన నటిస్తారో ప్రసాద్ ఫియేట్స్ ద్వారా విడుదలైన "ఎదురింటి అమ్మాయి" చిత్రంలోచూడవచ్చు. భాగ్యరాజ్ దర్శకత్వంవహించిన ఈచిత్రంలో మాధవరావు (భాగ్యరాజ్), వెంకట్, రాఘవ అనే ముగ్గురు మిత్రులు మాధవరావు ఎదురింటిలో అద్దెకు చేరిన హిందీ పండితుని కూతురుకోసం పోటీపడతారు.

రోజుకోరకం బట్టలు, స్కూటరుదేను కొద్దున్న వెంకట్‌నిగాని, ఉద్యోగం చేస్తున్న రాఘవని గాని ఆ అమ్మాయి ప్రేమించవచ్చునని ఏమీలేని తనను ప్రేమించరపోవచ్చని మాధవరావు భయపడతాడు. ఈ భయంతో మిత్రులను దూరంచేసుకుంటాడు.

వెంకట్ కాలేజివిద్యార్థి కావడంవల్ల ఆ అమ్మాయి తండ్రిదగ్గర ట్యూషన్ చెప్పించుకొని సంచివిద్యార్థిగా పేరు తెచ్చుకుని తద్వారా ఆ అమ్మాయికి దగ్గర కావాలనుకుంటాడు. ఆఅమ్మాయి తాతదగ్గర కష్టే నేర్చుకుని మంచి శిష్యుడనిపించుకొని ఆ అమ్మాయిని పొందాలను కుంటాడు రాఘవ.

సహాయంచేసి మెప్పు పొందేందుకు ఎదుటివాళ్ళ కష్టంకోసం ఎదుట చూచే గుణం మాధవరావుది. వాళ్ళకు సహాయం చేసి మెప్పుపొందాలను కుంటాడు. అందుకు పడరానిపాట్లన్నీ పడతాడు.

ఎట్టకేలకు ఆ అమ్మాయికి ముగ్గురూ తమ ప్రేమను తెలియజేస్తారు. ముగ్గురులో ఏ ఒక్కరినీ ఇష్టపడని అమె అలాగని నేరుగా చెప్పలేక గతంలో తనని ఎవరో మానభంగం చేశారని అబద్ధం చెప్పి తప్పుకోవాలని చూస్తుంది.

ఆమాటతో వెంకట్-రాఘవ్‌లు తమ ప్రయత్నాలను విరమించు కుంటారు. మాధవరావు మాత్రం ఎప్పటి విధంగానే వుంటాడు. అదిచూసి మాధవరావుతో సహజీవనం చేయడానికి నిర్ణయించుకోవడంతో కథముగుస్తుంది.

ఇరవఐదు నుండి తెలుగులో డబ్బింగ్ చేసిన ఈ చిత్రాన్ని శ్రీ చిన్నరాజా నిర్మించాడు. ఎదురింటి అమ్మాయిగా రాధిక, హీరోగా భాగ్యరాజ్ తమ పాత్రలను బాగా పోషించారు. విదేశీయమైన ఉద్దేకాల(సెన్షన్)ను రంగరించే చిత్రాలవరే కాక ఈ చిత్రం మాధవరావుకి ఆకర్షణీయంగాను సరదాగాను వుంటుంది.

అనుమానాస్పద స్థితిలో ఇల్లాలి మృతి

ముదినేపల్లి, డిసెంబరు 27 : ముదినేపల్లి మండలం కోడూరుగ్రామంలో గత శుక్రవారం సాయంత్రం ఆత్తింటి ఆరళ్ళకు గురై, అనుమానాస్పద పరిస్థితిలో మరణించిన శ్రీమతి అడ్డుమిల్లి రజని(27) విషాదాంతం తెలియవచ్చింది.

కోడూరు గ్రామనివాసి శ్రీ అడుసుమిల్లి వెంకటేశ్వరరావుకు ఏలూరు సమీపంలోని పోతునూరు గ్రామానికి చెంది; లంకలకోడేరు జిల్లా పరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఒకవ్యక్తి కుమార్తెను 4సం॥ల క్రితం 3యకరాల భూమి, 15 నవరత్నం బంగారం, 15 వేలు నగదు కానుకలుగా యిచ్చి ఘనంగా వివాహం జరిపి అత్తవారింటికి పంపారు. 2 సంవత్సరాల అన్యోన్య దాంపత్య అనంతరం "నవీన" అనేఅమ్మాయికి జన్మనిచ్చింది.

ఆ పిమ్మట వెంకటేశ్వరరావు తమ్ముడు శేషగిరిరావుకు వివాహం జరిగి ఆయన భార్య ఒకటిన్నర లక్షల రూ॥లు పైగా కట్నం తక్కువ రావడంతో రజనికి కష్టాలు ప్రారంభమయ్యాయి. అత్త మామలు ఆరళ్ళు, సూటిపోటు మాటల వల్ల అవమానం పొందిన రజని భర్తను వేరే కాపురం పెట్టమన్నది. ఊరిపెద్దల సౌజన్యంతో వేరే కాపురం పెట్టిన రజని భర్త వల్ల కూడా ఆదరణకు గురికాలేదు, ఒకనాడు అత్తచే కూడా దెబ్బలు తిన్న సంఘటన జరిగింది. అందుకు అవమానం పొందిన "రజని" యీ విషయంపైన, తనకు పరుసగా జరుగుచున్న అవమాన పరంపరల నేపథ్యం చెబుతూ తన తండ్రికి అనేక ఉత్తరాలు కూడా వ్రాసింది.

ఇదిలా వుండగా రజని చెల్లెలుఒకామె ఎమ్. ఎస్. సి. చదువుతోందని అందుకు డి. 50 వేలు ఇచ్చుఅవుతాయని, డిగ్రీకి తగిన సంబంధం తెస్తే డి. 2 సిన్నటూగా తేవాల్సి వుంటుందని వేధింపులు కట్నం తక్కువ లేకుండా రజని మూలంగా ఆత్మహత్య చేసుకుంటే యివ్వవలసి వుంటుందనీ, అంతేమొత్తం (మిగతా 4 వ కాలంలో)

హీరోమెజెస్టిక్ మోపెడ్స్



ఉచిత సర్వీస్ శిబిరం
4-1-88 నుండి 5-1-88 వరకు మెజెస్టిక్ ఆటో లిమిటెడ్ వారి ప్రత్యేక సర్వీసు ఇంజనీర్లచే మీ హీరో మెజెస్టిక్ మోపెడ్స్‌కు పూర్తి చెక్ అప్ సౌకర్యం

★ స్పేర్ పార్టులపై ఆకర్షణీయమైన డిస్కౌంటు
★ లేబర్ ఛార్జీలు లేవు

తక్షణమే మీ ఆథరైజ్డ్ డీలరును సంప్రదించండి
ఆఖరి క్షణం రద్దీ నివారించండి !

మెకానిక్స్ ట్రయినింగ్ ప్రోగ్రామ్ 6-1-1988
మోపెడ్స్ సెలవరి వాయిదాల పద్ధతిపై ఫైనాన్స్ ఇవ్వబడును.

ఆథరైజ్డ్ డీలర్స్
అన్నపూర్ణా రామా ఆటోమొబైల్స్
తణుకు ఫోన్: 2374
హీరోమహల్, ఆంజనేయస్వామి గుడిపద్ద

ఆకాశవాణి విజయవాడ

డిశంబరు 28వతేదీ కార్యక్రమాలు

ఉదయం :
6-10 భక్తిరంజని
7-00 సూక్తిసుధ
7-15 తెలుగులో చర్చ
8-30 కుమారి కె.ఎల్.వి.డి., లక్ష్మీదేవి : వీణ

మధ్యాహ్నం :
12-05 శ్రీ కొదారి వెంకటేశ్వరరావు గాత్ర కచేరి
12-40 శ్రీ అల్లాఉద్దీన్ ఖాన్ : సరోద్

సాయంత్రం :
5-30 యువవాణి
6-26 పల్లెసీమలు
7-15 పంటసీమలు
8-15 హిందీప్రోగ్రాం
9-15 సంస్కార పరివయం
9-30 లలిత సంగీతం : ఎస్. ధనలక్ష్మి
9-45 వెలుగుబాట

(8 వ కాలం తరువాయి)

కొన్నదని చెప్పబడుతోంది.

ఆత్మహత్యకుముందు ఆమె ఇలాంటి అత్తంకు ఏ కోడలూ రాకూడదని, కాపురం చేయలేదని వ్రాసినట్లు తెలుస్తోంది. ఈ ఉత్తరంపోలీసులు చేజిక్కించుకొని ఆమె తండ్రిదగ్గర ఉత్తరాలతో చేతివ్రాత నిపుణుంతో పరీక్షించి ఆమె వ్రాతేకాదో తెలుసుకొంటామని చెప్తున్నారు.

మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి శవపరీక్షనంతరం బంధువులు కప్పగించారు.

ఈ కేసును గుడివాడ డి.వై.ఎస్.పి శ్రీ శేషగిరిరావు ఆధ్వర్యములో సి.ఐ. శ్రీ యం. రామారావు దర్యాప్తు చేస్తున్నారు.

"రజనిని హత్యచేసి, ఉరి తీసు కొన్నదని చిత్రీకరిస్తున్నట్లు గ్రామస్థులు కథనానికి అనుగుణంగా మృతురాలి "పిళ్ళ"వద్ద పెద్ద గాయం కనబడుతోంది అందువల్ల ఇది హత్యగా పరిగణింపబడుతోంది.

కాగా గుడివాడ ప్రభుత్వ ఆస్పత్రి అధికార్లు "రజనిని హత్యచేసిన తర్వాత ఉరి తీశారన్న అభిప్రాయాన్ని పోస్టుమార్టం రిపోర్టు వెల్లడించినట్లు తెలిసింది. (సి.వా)

"ఏమండీ. ఆ భరించలేని నొప్పి ఏమైంది?"



మృదువైనది కోమలమైనది

మేలుపరచబడిన అమృతాంజన్ వాడడంతో,
కోమలమైన అమృతాంజన్‌ను చాలా సులభంగా రాసుకోవచ్చు.
మృదువైన అమృతాంజన్‌తో చాలా సులభంగా 'మర్దనా' చేయవచ్చు.
తలనొప్పులను, వొళ్ళు నొప్పులను, కీళ్ళ నొప్పులను, కండరాల నొప్పులను మరియు చెణుకులను మేలుపరచబడిన అమృతాంజన్ మునపటికంటే అతి త్వరితంగా వుపశమింపజేయగలదు !

మేలుపరచబడిన
అమృతాంజన్
మీ మోముపై చిరునగవులను శీఘ్రంగా- తిరిగి వికసింపజేయగలదు!

Amrutanjan Limited
OBM 149 TG R

అతి తక్కువ కాలంలో
మీ డబ్బును రెట్టింపు చేసుకోండి.



కేవలం
5½ సంవత్సరాలలో
రూ. 250 లకు రూ. 500/-
రూ. 500 లకు రూ. 1000/
రూ. 2500 లకు రూ. 5000/-

ప్రత్యేక ఆకర్షణలు
* దరఖాస్తు ఫారాన్ని నింప అవసరం లేదు.
* కొనడానికి పై పరిమితి అంటూ ఏమీ లేదు.
* బదిలీ చేయడం తేలిక.
* చిరిగిపోవటం లేదా అక్షరాలు చెరిగిపోవటం జరిగినప్పుడు డూప్లికేటు సర్టిఫికేటు పొందవచ్చును.

ఏ పోస్టాఫీసులోనైనా కొనండి

గ్రామీణ ప్రజానీకానికి, ఆదాయం పన్ను చెల్లించని వారికి అతి సౌకర్యమైన ప్రభుత్వ పొదుపు పథకం

జాతీయ పొదుపు సంస్థ
భారత ప్రభుత్వం.
నాగపూర్

davp 87/352-Tel